
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

2-1-81

ఒక రూపాయి




దిట్టమైన జత
అన్ని కాలాలకు పాదరక్ష
TROT®
ట్రాటక్-ప్లాట్‌ఫామ్
మగవారివి 7 – 10 రూ. 16.50
ఆడవారివి 2 – 6 రూ. 15.25
పిల్లలవి 9 – 1 రూ 10.75
స్థానిక పన్నులు అదనము
TROT®
ట్రాటక్-కుషన్
జయింట్స్ 11 & 12 రూ. 14.50
మగవారివి 7 – 10 రూ. 12.99
ఆడవారివి 2 – 6 రూ. 11.99
పిల్లలవి 9 – 1 రూ. 9.95
శిశువులవి 6 – 8 రూ. 8.30
స్థానిక పన్నులు అదనము
అదనపు
మెత్తదనము
మరియు
సౌకర్యము
Grant. DRP. 10Tel
గతిశీలురైన "డైనమిక్" వారివద్ద ఎన్నెన్నో క్రొత్త క్రొత్తవి ఉన్నాయి మీకు
ట్రాట్ ట్రేడ్‌మార్క్ స్వంతదారు:
ట్రాట్ షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
19/4ఎ. మున్షిగంజ్ రోడ్, కిద్దర్‌పూర్, కలకత్తా-700 023
తయారీ లైసెన్సు పొందినవారు:
DRP
డైనమిక్ రబ్బర్ అండ్ ప్లాస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్
వైట్‌ఫీల్డ్ రోడ్, మహాదేవపుర పోస్ట్, బెంగళూరు-560 048


"ఓహ్, అద్భుతం!"
అందర్నీ మీరు అలా ఆకర్షించేందుకు
మధురా బట్టలు
పాలియెస్టర్ మిశ్రిత మధురా బట్టల విస్తృత శ్రేణిలోని
ప్రతి అంశం అద్భుతమైనదే. ఆ రంగులు,
ఆ ప్రింట్లు, ఆ డిజైన్లు, ఆ నాణ్యత, ఆ ధర...ఓహ్!
మధురా బట్టలు
మధురా కోట్స్ ఉత్పాదన

MCL-425 TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్,
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 2–1–'81
రవుద్రినామ సం. మార్గశిర బ. ఏకాదశి
సంపుటము 74 సంచిక 16
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30
విడి ప్రతి వెల ఒక రూపాయి
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


విషయానుక్రమణిక

అట్టపిహాద బొమ్మ :
'అగ్నిరవ్వ'లో
ఎన్. టి. రామారావు


కథలు :
ఇదీ జీవితం ... 8
జ్యోతి ... 24

సీరియల్ కథలు :
రాగలహరి ... 15
స్పందన ... 35

వ్యాసాలు, శీర్షికలు :
లోకంపోకడ, ఉత్తరాలు - 6, సామాన్యుని సణుగుడు — 7, ధర్మపథం — 8, క్రిస్మ క్రిస్మస్—20, బొమ్మల మహా భారతం — 22, సినిమా — 27, వారఫలం — 43, ప్రశ్నావళి — 47, ఫాలాక్షునిడైరీ — 48, హైదరాబాద్ నోట్‌బుక్-54, అవీ—ఇవీ—అన్నీ—56, డాక్టర్ సలహాలు—58.


ఎక్కువ పొదుపు మరియు తెలుపు కావాలంటే
సబ్బుల మాట మరవండి, తెండి
సూపర్ 777 డిటర్జెంట్ బార్
* సబ్బుకంటే 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది, ఎక్కువ పొదుపునిచ్చునది!
* ఆప్టికల్ వైటనర్ తో కూడినది!!
ప్రపంచపు నం.1 డిటర్జెంట్ ఉతికే బార్ సూపర్ 777
మురికికి ముప్పు, మెరుపుల తెలుపు
SWASTIK SUPER 777
detergent washing bar
Shilpi DM 13A/80 Tel

లోకంపోకడ * ఊమెన్



ఉత్తరాలు

కార్టూన్స్

కన్నులకింపైన ముఖచిత్రముతో కమనీయమైన సినిమా వార్తలతో వెలువడిన 12.12.80వ తేది సంచిక మా ఇంటిల్లిపాదిని ఆకర్షించింది. రాగలహరి సరికొత్త సీరియల్ మొదట్లోనే ఊహించనంత బాగుంది. ప్రేమిస్తే ఏమవుతుంది? కథ ఆసక్తికరంగా ముందుకు సాగుతూంది. ఒకే గూటిలోని పక్షులు కథ చాలా బాగుంది. ఈ వారం ప్రచురించిన కవితలు విజ్ఞానదాయకంగా ఉన్నవి. కార్టూన్స్ అన్నీ కడుపుబ్బ నవ్వించాయి. ప్రతి వారం అందమైన ముఖచిత్రాలు ప్రచురిస్తున్నందుకు మా కృతజ్ఞతలు.

పి. భాగ్యలక్ష్మి [మహబూబ్ నగర్]

* * *

నటి స్వప్న ముఖచిత్రంగా విడుదలైన 5 12.80 తేదినాటి పత్రిక చూడ ముచ్చటగా ఉంది. సింప్లీ సూపర్బ్ అనిపించింది. ప్రేమతీర్థం సీరియల్ సంతృప్తికరంగా ముగిసింది. కథలన్నీ బాగున్నాయి. పెద్ద కథ ఇంటరెస్టింగ్‌గా సాగుతోంది. సామాన్యుని సణుగుడులో వీరాజీగారి విరచితమైన ప్రకటన్ల ప్రహసనం చిరు చిరునవ్వులు తెప్పించి, సరదాగా ఉంది.

పెన్మెత్స సూరిబాబు, రాజాజీ, శ్రీను, కృష్ణ, మణి [హైదరాబాద్]

సీరియల్స్

ప్రేమిస్తే ఏమవుతుంది? పెద్ద కథలోని హీరోయిన్ స్వాతి, రవితో విన్ను చూడకుండా ఒక్క క్షణంకూడా ఉండలేను అనే పదం పదేపదే వాడడం చిరాకుగా ఉంది. క్రొత్త సీరియల్ రాగలహరి మొదటి వారం ఫరవాలేదు. ఈ సీరియల్‌లో హీరో హీరోయిన్‌ల పేర్లు బాగానే ఉన్నా, హీరో మరీ పల్లా అని పల్లవి పేరుని, షార్ట్ కట్ చేసిన తీరు నాకు నచ్చలేదు.

వృష్ణి ఉమ [విజయవాడ]

> మా పాఠకులకు, రచయితలకు,
> ఏజెంట్ లకు, ప్రకటనకర్తలకు,
> అందరికీ మా
> నూతన సంవత్సర
> శుభాకాంక్షలు!
> సం॥

సామాన్యుని సణుగుడు

1981— రా!
రాక చస్తావా?

రావోయ్! రా!
రాక చస్తావా? 1981రా!
క్రిస్మస్ కేకు
చప్పగా వుంది
క్రిస్మస్ చెట్టు
చాలా డల్‌గా ఉంది!
వో గ్రీటింగు ముక్క
రాసి పారేద్దామా
అంటే తపాలా రేట్లు
తపాలా నడకలు
అందుబాటులో లేవు
అస్తవ్యస్తంగా వున్నాయి!
తోరణాలు కట్టాలి
అంటే గుమ్మాల లోపల
గుండె కాయలలోపల
అంతా చీకటిమయం
అధిక ధరల భయం
క్రిస్మస్ తాతగారు
కూడా జోలెనిండా
సమస్యల వికృతమైన
బొమ్మల కష్టాల
నష్టాల పొట్లాలు
నింపుకుని నిస్త్రాణగా
మా వేపు చూడకుండా
మొహం చాటు చేస్తున్నాడు
సంబరాలు చేద్దామా
అంటే—
అయ్యవార్ల అధిక
భత్యాల కోసం
కుర్రవారు ధరలు
ఆదుపు చెయ్యడం
కోసం 'బళ్ళ'కు
గుడ్‌బై చెప్పి
'రోడ్డున' పడ్డారు!
ఔను 'పడ్డారు!'
దీపాలేవైనా
దొరుకుతాయేమో
నీ వారి కడ్డంగా వున్న
కొంచెం యిబ్బందులు
సర్దుబాటు చేద్దాం
అనుకుంటే ...
దీపాలుండగానే
ఇలు చక్కబెట్టు
కుందామని ప్రజా
స్వామ్యానికి పుస్తెకట్టి
దాన్ని ఏలుకుంటున్న
పాలకులు అన్ని
దీపాలూ గుత్తకు
తీసుకుని సొంత
ఇళ్ళు చక్కబెట్టు
కుంటున్నారు—

'మంచి' వాడున్నాడు
దేశంలో ప్రపంచంలో
ఈ లోకంలో ఇంకా
కొనవూపిరితో
మంచివాడున్నాడు కాని
వాడి మొహం ఎవడు
చూస్తాడు?
నువ్వుకూడా చూడవు!
'చెడ్డ'వాడు
ఖుషీ ఖుషీగా
మజా మజాగా
చేతి నిండా
'తడి' పెట్టుకుని
తనకి తానే
గుడి కట్టుకుని
తాను చేసిన
'హత్యల' మీద
రంగు రంగుల
తాజ్‌మహల్‌లు
నిర్మించుకుని వాటిని
జనాలకి చూపించి
కులుకుతున్నాడు!
ఎందరో వాడి
మోచేతి క్రింది
నీళ్ళ కోసం "ఆత్మ"కి
దిక్కుమాలిన 'ఖనన'
సంస్కారం చేసుకుని
ఏగపడుతున్నారు!

రావోయ్! రా!
1981 'రా'!
నువ్వు కూడా
రోడ్డువారగా వెర్రి
మొహం వేలాడేసుకుని
చిన్న చింకి చిరు
నవ్వు ఒకటి పెదాలమీద
మెరుగు రాసుకుని
'ఆశ'గా 'జాలి'గా
'జాలి'గా 'ఆశ'గా
నీ కోసం ఎదురు
చూసే 'మంచి' వాడి
మొహం చూడకుండా
'రంజు'గా 'రంయ్'న
పోయి 'చెడ్డ'వాడి
హవేలీలో మకాం
పెట్టుకున్నావో
అస్సాంలో 'అశాంతి'—
ఆంధ్రాలో దుశ్శాంతి—
ఆసేతు హిమవన్నగ
దౌర్భాగ్య దుస్థితి
లాంటి పదార్థాలేవీ
నీకు తగలవు!
నిన్ను అంటవు
నువ్విలా వస్తూంటే
కొత్త రుచుల కొత్త
ఆశల కొత్త మోజుల
'మోసులు' మోసుకు వచ్చి
అలా అవినీతి ధ్వజం క్రిందికి
పోతోవుంటే—
టిక్కెట్ లేని పిరికి
సన్యాసులం సామాన్యులం
ఈ 'ప్లాట్‌ఫామ్'
మీంచి నిన్ను చూస్తాం
పెదాల తడి పెదాలకే
అదు కుంటాం!

1981— [illegible]! నువ్విలా
వొచ్చి అలా పో!
పోయేటప్పుడు
నీ చెల్లెలు 1980
మా గుండెల్లో
'చురకత్తి'లా
మెదులుతూ పోయింది
దానలాగే నీకు
నీ అవసాన దశలో
తల దాచుకోడానికి
ఈ సామన్యుడి
గుండెల్లోపల
ఇంత చోటు చేసి
ఉంచుతాం—
అందాకా! పోవోయ్!
మా జోలికి రాకుండా
1981 వచ్చిపోవోయ్!

— వీ రా జీ

మా అభిమాన నటుడు కృష్ణంరాజు ముఖచిత్రంలో వెలువడిన ఆంధ్రపత్రిక ఆకర్షణీయముగా ఉంది. ప్రచురించిన నాలుగు కథలు బాగున్నాయి. ప్రేమిస్తే ఏమవుతుంది? పెద్ద కథ, స్పందన సీరియల్ రెండూ ఆసక్తిదాయకంగా ముందుకు సాగుతూనే ఉన్నాయి. ఈ వారం మీరు ప్రచురించిన కార్టూన్స్ కడుపుబ్బ నవ్వించాయి. కొత్త సీరియల్ రాగలహరి మమ్ములను మొదట్లోనే ఆకట్టుకుని, వచ్చే వారం కోసం ఎదురు చూసేటట్లు చేసింది. మంచి మంచి ముఖచిత్రాలను అందిస్తున్న సంపాదకవర్గానికి మా ధన్యవాదాలు.

రాకుర్తి సత్యనారాయణ, శ్రీనివాస్ [కాకినాడ]

ముఖచిత్రం

కృష్ణంరాజు ముఖచిత్రంలో వెలువడిన ఆంధ్రపత్రిక అన్ని పత్రికలకన్న చుక్కల్లో చంద్రునిలా గోచరించింది. నటుల ముఖచిత్రాలు వేసి మమ్ములను ఆనందపరచగలరు అప్పుడప్పుడూ.

యేలె బాలరాజు [జనగాం]

ధర్మపథం

అందరిలోనూ దేవుడుంటే-

భగవంతుడు సర్వవ్యాపి అనీ, అందరిలోనూ అంతర్గతుడై ఉంటాడనీ అందరికీ తెలుసును. అతనికి దుష్టస్వభావులు, మంచివారు అనే భేదం లేదు దుష్టుల భారాన్ని తగ్గించవలెననీ, తాను వారిని మొయ్యలేకుండా ఉన్నాననీ భూదేవి శ్రీమన్నారాయణునికి మనవిచేస్తూ, స్తుతించి నప్పుడు—

"పితరోయే చ లోకానాం
 ప్రస్రష్టారో త్రిపురోగమాః,
ఏతే తస్యా ప్రమేయస్య
 విష్ణో రూపం మహాత్మనః.
యక్ష రాక్షస దైతేయ
 పిశాచోరగదానవాః,
గంధర్వాప్సరసశ్చైవ
 రూపం విష్ణోర్మహాత్మనః."

అని చెప్పినది. ఇది విష్ణుపురాణంలో ఉన్నది ఈ విధంగా అందరిలోనూ భగవంతుడు ఉంటే కొందరిని రక్షించడం, కొందరిని శిక్షించడం ఎలా కుదురుతుంది ?

"వీరు రాక్షసులు, వీరు దేవతలు." అనే వ్యత్యాసం భగవంతునికి లేదు. దుష్టులు, సాధువులు అన్న భేదం మాత్రమే ఆయన పాటించేది ఆయన అంశ అందరిలోనూ ఉన్నా అందులో ఎక్కువ, తక్కువ భేదం ఉంటుంది.

మన చేతి వేళ్ళు ఒక్క ప్రమాణంలో ఉండలేదు. హెచ్చు తగ్గులున్నాయి. వాటి శక్తిలోనూ చాలా తేడా ఉన్నది. బొట్టన వ్రేలికి ఉన్న ప్రాధాన్యం మరొక వ్రేలికి లేదు కదా ! అలాగే ఒక దంపతులకు కలిగిన సంతానంలో వ్యత్యాసం ఉండడం సర్వసాధారణం. అమాయకులు, దుష్టులు, శాంతం కలవారు, జగడాల కోరులు ఉంటారు. అమాయకులను దుష్టులు బాధ పెడుతూ వుంటే వారు తలిదండ్రులతో చెప్పుకోవడం, వారు దుష్ట స్వభావం ఉన్నవారిని శిక్షించడం ఉన్నది. అందరూ తమ బిడ్డలే! "ఆత్మా వై పుత్ర నామాసి" అని అందరూ తన రక్తం పంచుకున్నవారే! అలా అని చెడ్డ స్వభావం గలవారిని దండించకుండా ఉంటున్నారా ?

భగవంతునికి ఈ జగత్తు అంతా కుటుంబమే! మంచి స్వభావం గలవారిని రక్షించడం, చెడ్డస్వభావం గలవారిని శిక్షించడం ఆయన విధిగా భావిస్తూ ఉంటాడు అయితే— ఆ స్వభావంలో వ్యత్యాసం ఎలా వచ్చిందీ అనేది వేరే ప్రశ్న. అది వారి వారి కర్మల ననుసరించి ఏర్పడినదే కాని వేరుకాదు.

ఈ విషయాన్ని బాగా ఆలోచిస్తే ఏ సందేహం తప్పక తీరిపోతుంది.

— బులుసు వేంకటరమణయ్య

చెరిగిన జుత్తు నుదురుపైకి వాలుతుంటే వెనక్కి తోసుకుంటూ.... పరధ్యానంగా కాఫీ చప్పరిస్తూన్న శ్రీకృష్ణవేపు తదేకంగా చూస్తూన్న శబరి హృదయంలో ఎక్కడో.... ఏదో కదిలినట్లయింది.


కాలేజీరోజుల్లో ఎంత వుత్సాహంగా వుండేవాడు ! ఎలాంటివాడెలా మారిపోయాడు ! ఏడాది నిరుద్యోగ కాలమే మనిషినింతగా క్రుంగదీస్తుందా? మాసిన గడ్డంలో ఆ ముఖం మరింత దీనంగా కనిపించింది.

"ఈ మాత్రం దానికే ఇంతగా దిగాలు పడితే ఎలా కృష్ణా! ఈ నిరుద్యోగ సమస్య నీ ఒక్కడిది కనకనా! దేశంలో కోటాను కోట్ల మంది వున్నారు. అందరూ యిలాగే నీరసపడిపోతున్నారా?" అలసిపోయిన కళతో చూస్తున్న అతడిని ఆ సమయంలో దగ్గరకు తీసుకుని, లాలించాలని వుబికి వచ్చిన కోరికను బలవంతంగా నొక్కిపట్టి, అరిందాలా ధైర్యం చెప్పింది.

క్రింది పెదవిని వెనక్కు విరిచి అదోలా నవ్వాడా మాటలకు శ్రీకృష్ణ

"అవును శబరీ! ఈ సువిశాల దేశంలో నేనొక్కడినే నిరుద్యోగిని కాను ఈ సమస్య నా ఒక్కడిదే కూడా కాదు అంత మాత్రాన మా కుటుంబ స్థితిగతులెలా మారుతాయి? నీకు తెలియదు శబరీ! నాన్న పోయినప్పటి నుండీ అమ్మ ఎన్ని కష్టాలు పడిందో, మమ్మల్ని పెంచేందుకు మరెంత కన్నీటిని వెచ్చించిందో నీకు తెలియదు. ఇప్పుడు ఈ రోజు ఆమె జ్వరంతో మంచాన వుంటే, డాక్టరుకు చూపించే స్తోమత కూడా లేని అసమర్థుడి నయాను. మరోవైపు వయసు పైబడుతూన్న చెల్లి. ఓహ్! ఆలోచిస్తుంటే పిచ్చెక్కుతుందేమోనన్న భయమేస్తూంది!" కణతలు రుద్దుకుంటూ ఆవేదనగా అన్నాడు.

చూస్తున్న శబరి కళ్ళలోనూ కన్నీటి పొర కదిలింది తన వూపిరిలో వూపిరిగా— ప్రాణంలో ప్రాణంగా ప్రేమించుకుంటున్న ఆ తప్త హృదయంలోని వేదనను ఏ విధంగానూ పంచుకోలేక పోతున్నాననే బాధ అణువణువులోనూ మెలికలు తిరిగి పోయింది



ఇదే జీవితం

కొమ్మిడి మత్స్యేంద్రరెడ్డి

బేరరు తెచ్చిన చిల్లర లెక్కపెట్టుకుంటున్న నెపంతో తల దించుకుంది, మనసు బారిన చూపులను అతడు గమనించకూడదన్నట్లుగా.

మరునాడు ఫిలాసఫీ క్లాసులోంచి బయటకు వస్తున్న శబరి ఆశ్చర్యపోయింది, చెట్టు కింద నిల్చున్న శ్రీకృష్ణను చూస్తూనే. ఏడాది క్రితం బి. ఏ. అయిపోయినాక, మళ్ళీ అతడు కాలేజీలో అడుగు పెట్టడం అదే మొదటిసారి.

"ఏం కృష్ణా! ఇలా వచ్చావు!" గబగబా దగ్గరకు వస్తూ అడిగింది.

అతడిలో ఏదో వింత కాంతి మెరుస్తూంది.

"గుడ్ న్యూస్ శబరీ! సెక్రటరియేట్ విద్యుకేషను డిపార్టుమెంటులో ఇంటర్వ్యూ కాల్ వచ్చింది. రేపే ఇంటర్వ్యూ." ఆత్రంగా చెప్పాడు.

ఆ వార్త వింటూనే శబరిలో మా పుత్సాహం పెల్లుబికింది. అదేమంత పెద్ద ఉద్యోగం కాకపోయినా, తాత్కాలికంగానైనా అతడిని అశాంతి నుండి దూరం చేస్తుందేమో నన్న ఆశాభావంతో మనసు పురకలు వేసింది. అబ్బ! ఏన్నాళ్ళకు మళ్ళీ అతడిలో వెలుగు కనిపించింది. నిజంగానే అతడి కళ్ళు నవ్వుతున్నాయి.

"కంగ్రాట్స్ కృష్ణా! అయామ్ వెరీ హాపీ యూ నో విష్ యు ఆల్ ద సక్సెస్" హృదయపూర్వకంగా చెప్పింది.

"అప్పుడేకాదు. ఏలాగైనా మీ నాన్నకు నా పేరు రికమెండ్ చేయాలి. రేపు ఆయనే ఇంటర్వ్యూ తీసుకునేది. ఆ తరువాత కంగ్రాట్స్ చెప్పు..."

అతడింకా ఏదో చెప్తున్నాడు కానీ శబరికి మాత్రం అవేవీ వినబడటంలేదు. నిజమే... నాన్న...నాన్న... రాజశేఖరం ఐ. ఏ. యస్. సెక్రటరీ టు గవర్నమెంటాఫ్ ఆంధ్రప్రదేశ్. డిపార్టుమెంటాఫ్ ఎద్యుకేషను ఇంటిముందు గాని, ఆఫీసు గదికి గాని ఆ బోర్డు చదువుకున్న వారెవరూ రికమండేషన్లు తీసుకొని లోనికి వెళ్ళడానికి సాహసించరు. పోన్నిమినిస్టరంతటి పెద్దమనిషే గతంలో ఒకటి రెండు మార్లు ప్రయత్నాలు చేసి లాభం లేదని విరమించుకున్నాడు. స్టేట్ బ్యూరోక్రటిక్ సర్కిల్‌లో ఆయనంటే చాలామందికి సింహస్వప్నం. అందరికీ అదోవిధమైన గౌరవం. అలాంటి నాన్నతో ఏమని చెప్పను? ఎలా చెప్పేది. చెబితే మాత్రం వింటాడా!?

"ఏమిటా పరధ్యానం? నీవు తల్చుకుంటే నాకీ పుద్యోగం తప్పకుండా వస్తుంది. అవును శబరీ! తినడానికి రెండుపూటలు భోజనం లేని నన్ను ప్రేమించావు. నా కుటుంబ స్థితిగతులు తెలిసి వుండీ, ఆ యింటికి కోడలుగా రావాలని కోరుకున్నావు. నా కోసం యీ మాత్రం చేయలేవా? నీవొక్క మాట చెప్తావంటే, ఆయన కాదనలేడు. అవసరమైతే మన నిర్ణయాన్ని కూడా తెలియచేయి." ఆమె మౌనాన్ని చూస్తున్న కొద్దీ పెరిగిపోతున్న ఆందోళనతో గబగబా అన్నాడు.

అదేపనిగా అతడు అనే మాటలు చెప్తూంటే శబరికి ఒకవిధమైన విసుగొచ్చింది.

"అది కాదు కృష్ణా! మన పెళ్ళి విషయం వేరు నాన్నగారి సిద్ధాంతాలు వేరు. ఆయన గురించి నీక్కూడా తెలుసు. వె నిప్పులాంటి కాయిలాంటి విషయాలలో తల దూర్చరు. ఏమో! అడగాలంటే భయమేస్తూంది"

"పోనీ శబరీ, నీ కంత అయిష్టంగా వుంటే వద్దులే. నా అదృష్టమెలా వుంటే అలా జరుగుతుంది." విన్నబుచ్చుకున్న అతడి కంఠంలో యీమారు నిష్ఠురత కొట్టవచ్చినట్లుగా ధ్వనించింది.

అది గమనించిన శబరి చివ్వున తలెత్తి సూటిగా చూసింది. "నీకు పుద్యోగం దొరకడం నాకు అయిష్టమని ఎలా అనగలిగావు కృష్ణా? నాన్నగారి మనస్తత్వం గురించి చెప్పాను. అంతే! అయినా ఐవిల్ ట్రై మై లెవల్ బెస్ట్. ఐ ప్రామిస్ దట్!" అంటూ చక చకా వెళ్ళిపోయింది.

* * *

"నిజమేనమ్మా! ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి వాళ్ళు పంపిన లిస్ట్ చూశాను. వున్నది ఒకే పోస్టు. పది మంది వస్తున్నారు. అందులో ఆరుగురు పోస్టు గ్రాడ్యుయేట్స్ వున్నారు. అఫ్‌కోర్స్. అయినంత మాత్రాన

నీ ఫ్రెండ్ వాళ్లతో సరితూగలేడని కాదు నా అభిప్రాయం. ఐ మీన్ కాంపిటీషన్ ఈజ్ వెరీ స్టిఫ్." ఆ రాత్రి భోజనాలయ్యాక, కూతురు చెప్పిన విషయం విని తాపీగా పైపు వెలిగిస్తూ చెప్పాడు రాజశేఖరం.

"ఆయన చాలా కష్టాల్లో వున్నారు డాడీ! కుటుంబ పరిస్థితులు కూడా బాగులేవు వాళ్లమ్మగారు..."

"ఐనో...ఐనో... ఆ సమస్యలు ప్రతి ఇంట్లోనూ వున్నాయి. లేకుంటే ఫస్ట్ క్లాస్ పోస్టుగ్రాడ్యుయేట్స్, ఆఫ్టరాల్ అయి దొండలు కూడా పూర్తిగా అందివ్వనిగుమాస్తా వుద్యోగాలకెందుకు వస్తారు ? ఐ నో బేబీ, ఐ నో ద ప్రెజెంట్ సిచుయేషన్ వెరీవెల్. కాని నేనేం చేయనమ్మా! ఇంటర్వ్యూ బాగా చేస్తే, తప్పకుండా వుద్యోగం దొరుకుతుందని చెప్పు" పేపరు పేజీలు తిప్పుతూ అన్నాడు.

"అదికాదు డాడీ! హైయ్యర్ క్వాలిఫైడ్ క్యాండిడేట్స్‌తో సమానంగా ఇంటర్వ్యూ చేశాడో లేదో..."

కూతురు మాటలను మధ్యలోనే తుంచేశా

ఇదీ జీవితం

డాయన ఈమారు – "అయినా అతడికి ఉద్యోగం ఇవ్వమంటావు. అదేనా బేబీ నీవు చెప్పేది. అఫ్‌కోర్స్ అవసరంలో వున్నవారికి సహాయం చేయమంటే, నేనూ నాలుగడుగులు ముందుకు వేస్తాను. ఆ మనసూ నాకుంది. కాని బేబీ, ఆ సహాయం ఇంకొకరి సమర్థతను అణచివేయ కూడదు ఒక సమర్థుని అవకాశాన్ని వరికివేయ కూడదు. అయ్ కాంట్ డూ దట్ ఎట్ ఎనీ కాస్ట్. యూ నో దట్ ప్రెట్టీ వెల్. అందుకే బేబీ ఇంటర్వ్యూ బాగా చేయమను. అందరికన్నా బాగా చేస్తే అతడికే దొరుకుతుంది." తన నిర్ణయం అదే నన్నట్లుగా పేపరు మడిచిపెడ్తూ బెడ్‌రూం వేపు వెళ్తున్న తండ్రివేపు అసహాయంగా చూస్తూ కూర్చుండిపోయింది శబరి.

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్నప్పుడు మాత్రం కూతురుని పరీక్షగా చూశాడు రాజశేఖరం. "ఆ కళ్లేమిటి బేబీ, అంతగా ఎరుపెక్కినయి. సరిగ్గా నిద్ర పోలేదా!"

తల వంచుకుని ప్లేట్లో వేళ్లు కదిలిస్తున్న శబరి నెమ్మదిగా తలెత్తింది "డాడీ! ఎన్నో రోజులుగా మీతో ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. కాని ఎలా చెప్పాలో తోచడం లేదు" ఆ మాటలంటుంటే అప్రయత్నంగా ఆమె విశాల నయనాలు సజల పూరితాలయినయి.

నాప్‌కిన్‌తో పెదాలు తుడుచుకుంటున్న రాజశేఖరం కూతురునా స్థితిలో చూసి నివ్వెరపోయాడు. క్షణకాలం అతడి భృకుటి ముడిబడి అంతలోనే విచ్చుతుంది

"ఓకె బేబీ! లెటజ్ టాకిట్ ఓవర్ పద. అక్కడ కూర్చు నిమాటా డుకుందాం." ఆప్యాయంగా భుజాలు పట్టుకుని కుర్చీలోంచి లేవదీస్తూ అన్నాడు.

డ్రాయింగ్ రూంలో కూర్చున్న తర్వాత కంఠంలో తడి తొంగి చూస్తుంటే, మంద స్వరంతో చెప్పింది శబరి

పైపు పీలుస్తూ నిశ్శబ్దంగా వింటూ వుండిపోయాడాయన అంతా విన్నాక, "చూడు బేబీ! మీ అమ్మవుంటే నీవు చెప్పక ముందే

అమెరికన్ కాంగ్రెసులో ఈసారి ఎక్కువగా ఎన్నికైన స్త్రీలు !

'81 జనవరిలో సమావేశమయ్యే 97వ అమెరికన్ కాంగ్రెసు (పార్లమెంటు)లో 21 మంది మహిళలు వుంటారు వీరిలో 19 మంది ప్రతినిధుల సభ (దిగువసభ) సభ్యులుకాగా, ఇద్దరు సెనేటు (ఎగువసభ) సభ్యులు.
435 మంది సభ్యులు గల ప్రతినిధుల సభకు, 100 మంది సభ్యులు గల సెనేటుకి 21 మంది మహిళలు ఎన్నిక కావటం ఇదే మొదటిసారి.

ప్రస్తుతకాంగ్రెసులోఉన్న16మంది మహిళలలో 15 మంది నవంబరు 4న జరిగిన ఎన్నికలలో తిరిగి పోటీ చేసి గెలుపొందారు ఇంతకు ముందు సెనేటులో స్త్రీ సభ్యురాలు ఒక్కరే ఆమె పేరు నాన్సీ కెసెబామ్. కాగా, ఈ ఎన్నికలలో మరొక మహిళ— పౌలా హాకిన్స్— సెనేటుకి ఎన్నికైనారు. ఈమె ఫ్లోరిడా రాష్ట్రంనుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా సెనేటుకి ఎన్నికైనారు గత 80 సంవత్సరాలలో ఈ రాష్ట్రం నుంచి సెనేటుకి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి గెలవటం ఇదే మొదటసారి.

యిలాంటి విషయాలు తెలుసుకునేదేమో! ఆమె పోయినప్పటి నుండీ, నీకు అమ్మా, నాన్నా నేనే అయి పెంచానని అనుకుంటూ వచ్చాను. కాని... కాని ఈనాడు తెలిసింది బేబీ, ఆ లోటు నేను భర్తీ చేయలేనని. అయినా నీ విప్పుడు పెద్దదానివి. చదువుకున్నావు. అన్నిటికన్నా ఎక్కువగా నా క్రమశిక్షణలో పెరిగిన నీవు త్వరపడి ఎలాంటి పొరబాటు నిర్ణయాలు తీసుకోవనే నమ్మకం నాకుంది. అందుకే బేబీ ! నీ జీవితం కోసం నీవేం చేసినా తండ్రిగా నా సహకారం, ఆశీర్వాదం ఎప్పుడూ వుంటాయి. అయినా అబ్బాయి విషయంలో మాత్రం మరొక్కమారు ఆలోచించుకోవాలమ్మా." ఆ మాట అంటుంటే మాత్రం ఆయన కంఠంలో ఏదో జీర తొంగి చూసింది.

ఆయనలో అలాటి మార్పు ఎన్నడూ చూడని శబరి కూడా పూర్తిగా కదిలి పోయిందా క్షణం. "థ్యాంక్యూ డాడీ... థ్యాంక్యూ వెరీమచ్. అందుకే డాడీ అతడికీ వుద్యోగం." ఆమె మాటలు పూర్తి కాకుండానే అందుకున్నాడు రాజశేఖరం.

"నేనూ అందుకోసమే చెప్తున్నానమ్మా! అతడిని జీవిత భాగస్వామిగా నిర్ణయించుకునే ముందు మరోసారి ఆలోచించుకోమని. అవును తల్లీ! అనాలోచితంగా చేసుకునే నిర్ణయాల వల్ల జీవితాలు కూలిపోయే ప్రమాదముంది. ఉద్యోగం కోసం తనను ప్రేమించిన అమ్మాయిపై ఆధారపడుతున్న ఆ వ్యక్తి వ్యక్తిత్వంలో ఏదో అపశృతి వుందేమోనని పిస్తూంది. మరేదో లోపముందనిపిస్తూంది"

"నాన్నా..." ఏదో కొత్త విషయం వింటున్నట్లుగా, విభ్రాంతితో అప్రయత్నంగా అంది శబరి

"అతడి అర్హతలు చూడకుండా— కేవలం నా కూతురును పెళ్లి చేసుకోబోయే వ్యక్తని మాత్రం వుద్యోగం యివ్వలేను. యివ్వను కూడా. అవును బేబీ, ప్రతి జీవితానికీ కొన్ని విలువలుంటాయి. వాటిని కాపాడుకోవడం మన ధర్మం. అలా అని నీ పెళ్లికి అభ్యంతరం చెప్పేంత కుసంస్కారిని కూడా కాను. కానీ, ఏలాంటి ఆత్మవంచనకు తావీయకుండా మరోసారి ప్రశాంతమైన మనస్సుతో ఆలోచించి ఒక నిర్ణయానికి రా! కన్నతండ్రిగా, జీవితంలో నీకన్న ఎక్కువగా అనుభవమున్న ఒక స్నేహితుడిగా నేనిచ్చే సలహా మాత్రం అదే! ఆ తర్వాత కూడా నీవు అతడినే భర్తగా కోరుకుంటే మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తాను. ఓకె డెన్. బేబీ టైమయింది. ఇంకా డ్రెస్ చేసుకోవాలి." ఆ విషయం అప్పుడే గుర్తుకు వచ్చినట్లు, సంభాషణను అక్కడికే ఆపి లేచి పోయాడు.

తర్వాత చాలాసేపటిదాకా ఆలోచిస్తూండి పోయింది శబరి. ఆలోచిస్తూన్న కొద్దీ తండ్రిపై గౌరవం అపరిమితంగా పెరిగి పోయింది. అయినా, శ్రీకృష్ణపై పెంచుకున్న అనిర్వచనీయమైన ప్రేమానురాగాలు కూడా ఏమాత్రం తగ్గలేదు కాలేజీకి కూడా వెళ్లాలనిపించక, గదిలోకి వెళ్లి మంచంపై వాలిపోయింది.

ముందుగా అనుకున్న ప్రకారం ఆ సాయంత్రం హోటల్ సరోవర్‌లో కూర్చున్నాక "నీవు తప్పకుండా రికమండ్ చేస్తావనుకున్నాను. కష్టాలన్నీ గట్టెక్కుతాయని, గంపెడాశతో ఇంటర్వ్యూకు వెళ్లాను." నిష్ఠూరంగా అన్నాడు.

శబరి కూడా అతడివేపు సూటిగా చూడలేకపోయింది. "నాన్నగారి గురించి నీకు పూర్తిగా తెలియదు కృష్ణా! నమ్ముకున్న వాటికోసం వుద్యోగమే కాదు, ప్రాణాలని కూడా లెఖ్కచేయరాయన. ఎంతో చెప్పి చూశాను. కాని, లాభం లేకపోయింది. అయామ్ సారీ." దోషిలా సంజాయిషీ చెప్పుకుంది.

"అందులో ప్రిన్సిపుల్ ఏముంది? కన్నకూతురు మాట కూడా ఖాతరు చేయనప్పుడు, అదేం ప్రిన్సిపుల్.. ఎవరికోసం, ఎందుకోసమని...?" ఇంకా ఏదో అనబోయాడు. కాని అప్పటికే భరించలేని శబరి అడ్డుకుంది—

"పోనీ కృష్ణా ... జరిగిపోయిన దాని గురించి ఎందుకు! అయినా అదేమంత పెద్దదని ఆఫ్టరాల్ గుమాస్తా వుద్యోగం ఒకపని చేయకూడదూ!"

ఏమిటన్నట్లుగా చూశాడతడు కుతూహలంగా.


"నా ఫ్రెండొకావిడ 'కువైట్' లో వుంటోంది. ఆమె భర్త ఒక అమెరికన్ ఫరమ్‌కు జనరల్ మేనేజరుగా వున్నాడు. నేనొక్కమాట చెప్పానంటే వాళ్ళు కావలసినంత సహాయం చేస్తారు ఈ మధ్య చూస్తున్నావుగా ఎంతో మంది గల్ఫ్ దేశాలకు వెళ్ళి డబ్బు సంపాదించుకుంటున్నారు. నీవూ ప్రయత్నిస్తే..." ఆ సలహాను అతడెలా తీసుకుంటాడోనన్న సందేహంతోనే చెప్పింది

పుట్టుమచ్చ

పులిస్టాపు అంటే
ఓ చిన్న పుట్టుమచ్చ
పుట్టుమచ్చ
జీవితంతో పుడుతుంది
పులిస్టాపు వాక్యంతో
ఆఖరవుతుంది !

- కొలూరి

ఇదీ జీవితం



"ఏమో! నా కక్కడ వుద్యోగం దొరుకుతుందంటావా? దొరికినా వెళ్ళడానికి కనీసం పదివేలన్నా కావాలేమో!"

అతడి మాటలు విన్నాక శబరిలో నూతనోత్సాహం పొంగుకొచ్చింది. "నీవు వెళ్తానంటే చాలు కృష్ణా— వుద్యోగం, డబ్బూ ఆ విషయాలన్నీ నేను చూసుకుంటాను. రెండేళ్ళు చాలు— నీవు జీవితంతో స్థిరపడిపోయేందుకు కావలసినంత సంపాదించుకుని రావచ్చు. రేపే పాస్‌పోర్టుకు అప్లయి చేయాలి మరి!" ఉద్వేగంతో చెప్పింది.

వూహించని ఆ అవకాశంతో శ్రీకృష్ణలోనూ కొత్త ఆశలు చిగురించినయి. "థ్యాంక్యూ శబరీ! నా జీవితం కోసం యింతగా శ్రమపడుతున్నావు నీకెలా కృతజ్ఞతలు తెలుపుకోవాలో తెలియడం లేదు. థ్యాంక్యూ వెరీమచ్!" అతడూ వణకే కరంతో అన్నాడు.

ఆ మాటలకు బుగ్గలపై గుంటలు పడుతుంటే, అందంగా నవ్వింది శబరి. "ఏమిటో అంత బరువైన మాటలు వాడుతున్నారు. నీదీ నాదీ అంటూ వేరు వేరు జీవితాలా. మన జీవితమనండి. నీవురాగానే శాశ్వతంగా ఒకటయిపోదాం. ఒక విషయం చెప్పనా కృష్ణా! డాడీ కూడా మన పెళ్ళికి సంతోషంగా అంగీకరించారు. హి యీజ్ సచ్ ఎ వండర్‌ఫుల్ మాన్ యూ నో!"

"అవును శబరీ! మీనాన్న చాలా మంచివాడు. నాకు వుద్యోగం ఇవ్వకున్నా మన పెళ్ళికి ఒప్పుకున్నాడంటే అర్థం చేసుకోగలను. అయినా రెండేళ్ళు ఎంతలో గడిచిపోతాయని."

అవును! రెండేళ్ళు ఎంతలో గడిచిపోతాయని. రెండేళ్ళే కాదు. ఒకదాని వెనక ఒకటి వరసగా నాలుగేళ్ళు గడిచి పోయినయి. ఆ కాలంలో ఎన్నో మార్పులూ వచ్చినయి. తన బి. ఏ. అయిపోయింది. ఎమ్మే ఫైనలియర్లో వున్నప్పుడు నాన్నగారు చీఫ్ సెక్రటరీగా రిటయరయిపోయారు. ఎమ్మే పూర్తయినాక తను గవర్నమెంటు వుమెన్స్ కాలేజీలో ఫిలాసఫీ లెక్చరర్‌గా చేరింది. అది జరిగీ దాదాపు సంవత్సరం కావస్తూంది.

వెళ్ళిన రెండేళ్ళ తర్వాత ఒకమారు మాత్రం వచ్చాడు శ్రీకృష్ణ అక్కడికి వెళ్ళగానే శబరి స్నేహితుల సహాయంతో ఒక ఆయిల్ కంపెనీలో మేనేజరు వుద్యోగం సంపాదించిన అతడు, ఆ స్వల్ప వ్యవధిలోనే పూర్తి గల్ఫ దేశాలలో వున్న ఆ సంస్థ బ్రాంచీలకు ఇన్‌ఛార్జ్ అయ్యాడు. ఇక్కడ కేవలం అయిదు వందల ఉద్యోగం సంపాదించలేని శ్రీకృష్ణ నెలకు పాతికవేలకు పైగా సంపాదించడం ప్రారంభించాడు.

ఆనాడూ ఇలాగే ఎదురు వెళ్ళింది తను. ఖరీదయిన సూటులో, ఐశ్వర్యం ఆపాదించిన రీవితో హుందాగా వున్న శ్రీకృష్ణను ఎయిర్‌పోర్టులోనే తనివితీరా చూసింది.

"చాలా మారిపోయావు కృష్ణా!" అప్రయత్నంగానే అంది ఆనాడు.

"అవును శబరీ! ఒకప్పుడు గుమాస్తా ఉద్యోగం కోసం మీ నాన్నను దేవిరించాను. ఇప్పుడా అవసరం లేదు. డబ్బు సంపాదించడం, ఆ సంపాదనను అనుభవించడం స్తుకున్నాను నేర్చుకోవడమే కాదు శబరీ, అలవాటు అయిపోయింది." ఒక విధమైన ఆత్మ విశ్వాసంతో మందహాసం చేస్తూ అన్నాడు

ఆ సంభాషణలో అసందర్భంగా డాడీ విషయం రావడంతో చివుక్కుమంది శబరి మనస్సు. అయినా బయటకు కనిపించనియకుండా "అలా అనకు మరి! ఆనాడే నాన్నగారే కనక ఆ వుద్యోగం యిచ్చివుంటే యిప్పటి అవకాశం వుండేది కాదు ఏది జరిగినా మన మంచికే అనుకోవాలి!" తేలిగ్గా అంది.

* * *

"రెండేళ్ళ తర్వాత పూర్తిగా వచ్చేస్తానన్నావే కాని, మళ్ళీ వెళ్ళొద్దనుకోలేదు కృష్ణా' నెలరోజుల తర్వాత వెళ్తున్నానని చెప్పడానికొచ్చిన శ్రీకృష్ణతో ఆర్తిగా అంది శబరి.

"అప్పుడలాగే అనుకున్నాను కాని, ఇక్కడే ముందని శబరీ! ఇంకో రెండేళ్ళుంటే మరో నాలుగు లక్షలు సంపాదించవచ్చు. అప్పుడే దయినా బిజినెస్ చేసుకునే అవకాశం వుంటుంది" ఎటో చూస్తున్న చూపుల్లో బంగారు స్వప్నం ప్రయాణాలు లాగుతుంటే కలలోలాగ చెప్పాడు

"నీ యిష్టం రెండేళ్ళే కాదు నీ కోసం ఈ జన్మంతా ఎదురు చూస్తుంటాను. క్షేమంగా వెళ్ళిరా" సజల నేత్రాలతో సాగనంపింది

ఆ తర్వాత రెండేళ్ళలో ఎన్నో వుత్తరాలు వ్రాసింది. అతడు మాత్రం నాలుగయిదుకు మించి వ్రాయలేదు తనిప్పుడు మరీ పెద్ద పదవిని వేబట్టాడని, నెలకు మూడు వారాలకు పైగా విదేశాల్లోనే గడపవలసి వస్తూందని, అందుకే తరచుగా వ్రాయడానికి కుదరడం లేదని అన్నిటికీ కాబోలనుకుని సరిపెట్టుకుంది

ఇప్పుడు ఈరోజు పూర్తిగా మళ్ళీ వెళ్ళేందుకు కాకుండా, తనతోనే శాశ్వతంగా వుండిపోవడానికి వచ్చేస్తున్నాడు. యిన్నేళ్ళ నిరీక్షణకొక నిర్వచనం దొరకబోతూంది

బొంబాయి నుండి వచ్చే 'ఎయిర్ బస్' మరో కొన్ని క్షణాల్లో 'రన్‌వే' పైకి వస్తుందని అనౌన్సరు చెప్పేదాకా గతస్మృతుల ఒరవడిలో కొట్టుకుపోతున్న శబరి వాస్తవంలోకి అడుగిడలేక పోయింది.


తమ పిల్లల పౌష్టిక
ఆహారం గురించి తల్లులు బాధపడుతుంటారు
అయితే సుచిత్రకు ఆ చింత లేదు...
"ఎందుకంటే, నేను మాపిల్లలకు రోజూ హార్లిక్స్ ఇస్తాను. హార్లిక్స్ ఇమ్మని డాక్టరు చెప్పినప్పటినుంచి, ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగటం మా పిల్లలకు అలవాటు చేసాను. హార్లిక్స్ రోజంతా వారిని ఆరోగ్యంగా, చలాకీగా ఉంచుతుందని నాకు తెలుసు.
మీ పిల్లలకు మీరు కూడా
హార్లిక్స్ ఇస్తారు. అవును కదూ?"
మంచి
పుష్టికరమైనది
Horlicks
THE IDEAL FOOD DRINK
"హార్లిక్స్ ప్రధాన పుష్టిదాయక సాధనం. పుష్టిదాయకమైన ఆహార పదార్థాలతో అద్భుతంగా దాన్ని రూపొందించారు. హార్లిక్స్ ఏళ్ళ తరబడి నిరంతరంగా సత్ఫలితాలను చూపిస్తోంది. మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యం కాపాడేందుకూ, వారు ఏరోజుకారోజు చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను మీకు శిఫార్సు చేస్తున్నాను."
హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్.

లాంజ్ లోకి ప్రవేశిస్తూనే పూలదండలతో, పుష్పగుచ్ఛాలతో శ్రీకృష్ణను చుట్టుముట్టిన గుంపును చూస్తూనే ఆశ్చర్యపోయింది శబరి, ఇంతమంది ఆప్తులెవరబ్బా... అనుకుంటూ. అందరి కన్న ముందుగా మొట్టమొదట తనే ఎదురువెళ్ళి స్వాగతం చెప్పాలని ఎంతోకాలంగా ఈ రోజు కోసం ఎదురుచూసింది. చివరకు యిలా అయిందేమిటి ? అభిమానంగా తెచ్చిన గులాబీల గుత్తిని ఒడిసి పట్టుకుంటూ ఓ వారగా నిలబడిపోయింది.

దాదాపు అరగంట పరామర్శల తర్వాత తనను గమనించకుండానే వెళ్ళబోతూన్న శ్రీకృష్ణను చూస్తుంటే మాత్రం గుండెలు విపరీతంగా పొగిపోయినయి. "కృష్ణా !" ప్రేవులన్నీ మెలికలు తిరిగిపోతుంటే ఇక వుండబట్టలేక వణకే కంఠంతో పిలిచింది.

వెనక్కు తిరిగి చూశాడతను ఆ పిలుపు వింటూనే ! చూస్తూనే అపరాధిలా కొయ్యబారి పోయాడు.

"కృష్ణా !" అంటూ పరుగెత్తుకెళ్ళింది శబరి. "కృష్ణా...కృష్ణా.. కృష్ణా"అంటూ హృదయం అదేపనిగా గొణుక్కుంటూంటే భుజంపై తల వాల్చి కన్నీరు కార్చింది

ఇదీ జీవితం

"ఛ! ఛ! ఇదేమిటి, అందరూ చూస్తున్నారు వూరుకో!" యిబ్బందిగా విడదీసుకుంటూ అన్నాడు.

నూనె మంటలు

ఇరాన్ నూనె సరఫరాలు నిలిచి పోవడం వల్ల రోజుకు 21 మిలియన్ల డాలర్లు, ఇరాక్ నూనె సరఫరాలు నిలిచి పోవడం వల్ల రోజుకు 84 మిలియన్ డాలర్లు నష్టం వస్తూ వుందని పశ్చిమ రాజ్యాలు అంచనా వేశాయి. తొలి మాసం యుద్ధంలో ఇరాన్ నూనె కర్మాగారాలకు 8000 మిలియన్ డాలర్లు, ఇరాక్ నూనె కర్మాగారాలకు 9000 మిలయన్ డాలర్ల మేరకు నష్టం వాటిల్లిందని "పెట్రోల్ ఎట్ గ్యాస్ అరబ్" అనే పత్రిక అంచనా వేసింది. యుద్ధ రంగంలో ఉభయ పక్షాలకూ గణనీయమైన సైనిక నష్టం జరిగింది.

"కృష్ణా, నన్ను మరచిపోయావా ?" గాద్గదికమైన కంఠంతో అడిగింది

"నిన్ను మరచిపోవడమేమిటి నాన్సెన్స్! కాలేజీమెట్లము కదా, వచ్చావోలేదో అనుకున్నాను అంతేకాని మరేంలేదు పద" అంటూనే బయటకు నడిచాడు

కారెక్కేటప్పుడు మాత్రం, "సాయంత్రం పార్టీ వుంది శబరీ! నా కొత్త భవనం తెలుసుగా...తప్పకుండా రావాలి !" ఎవరినో విష్ చేస్తూనే చెప్పాడు.

మాటలు రానిదానిలా, చేష్టలుడిగిన దానిలా నిల్చుండిపోయిన శబరి ... కారు కనుమరుగై పోతున్నప్పుడు తలాడించింది సరేనన్నట్లుగా

* * *

విశాలమయిన ఆ భవంతి కన్నులపిందుగా అలంకరించ బడింది. ముందున్న గార్డెన్ లోని కొమ్మ కొమ్మకూ, రెమ్మ రెమ్మకూ, ఆ అవరణంతా అంగుళ మంగుళమూ అమర్చిన విద్యుద్దీపాలు ప్రశాంతంగా వెలిగిపోతుంటే, ఆకాశంలోని చుక్కలన్నీ ఇ

(49 వ పేజీ చూడండి)

సీ రి య ల్

రాగలహరి

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

చరణ్ ఇంకా ఇంటికి రాలేదు. శృతి మేకప్‌తోనే, ఆ డ్రస్‌తోనే వుంది. తల్లి అట్లా వుండడం చూసి "ఏమయిందమ్మా? ఏందుకట్లా ఉన్నావు? జొరం వచ్చిందా?" అనడుగుతోంది.

అంత అలసటలోనూ పిల్ల తననట్లా అడగడం చూసి కళ్లు చెమర్చాయి పల్లవికి.

"ఏం లేదమ్మా! పద, నీకు అన్నం పెడతాను" మాట కూడా నీరసంగా పలికింది.

లేచిందేకానీ కాళ్లు తడబడుతున్నాయి. వంటావిడ వచ్చి "అమ్మగారూ! మీరు పడుకోండి. పాప సంగతి నేను చూస్తాగా. మీకు వంట్లో బాగున్నట్టు లేదు" అంది.

'ఫరవాలేదండీ' అంటూనే పాపకి బట్టలు మార్చింది. మేకప్ కడిగింది. దిష్టి తీసింది. అన్నం పెట్టింది. నిద్రపుచ్చింది. వంటావిడేం మాట్లాడలేక చూస్తూ వుండిపోయింది. అట్లాగే.

అసలే నీరసంగా వుండడంవల్ల ఈ పన్లన్నీ చేసేటప్పటికే ఇంకా నిస్సత్తువ ఆవరించింది ఆమెని. కాళ్ళు తేలిపోతున్నాయి. గొంతుక తడారిపోయింది. అతి ప్రయత్నం మీద మంచం మీద పడుకుంది. కళ్లు మూతలు పడ్డాయి. వంటిమీద స్పృహ లేదు.

అట్లా ఎంతసేపు పడుకుందో నుదుటి మీద ఎవరిదో చెయ్యి తాకడంతో, కళ్లు తెరిచింది భారంగా! కళ్ళు ఎర్రఁగా వున్నాయి! ఇవ్వాళ ఏమైనా చరణ్‌తో గట్టిగా పోట్లాడాలనీ, తన కోపమంతా వెళ్ళగక్కెయ్యాలనీ, ఏమిటేమిటో నిర్ణయాలు తీసుకుంది అక్కణ్ణించి వచ్చేటప్పుడే. కానీ తీరా చరణ్ వచ్చేటప్పటికి కళ్ళు తెరిచి చూడను కూడా చూడలేకపోతూంది.

"పల్లూ" మెల్లిగా పిలిచాడు చరణ్.

(గతసంచిక తరువాయి)

"ఊఁ" భారంగా పలికింది గొంతు. అతి ప్రయత్నం మీద తెరిచిన కళ్ళు మళ్లీ మూసుకున్నాయి. ఆ మూసుకున్న కళ్లు మూడురోజులదాకా తెరవలేకపోయింది పల్లవి.

విపరీతంగా జ్వరం వచ్చేసింది. ఆ మూ రోజులూ ఏమిటేమిటో కలవరించింది చరణ్‌ని అనాలనుకున్న మాటలూ, త కోపమూ అన్నీ జ్వరంలోనే, కలవరింతలలో బహిర్గతమైపోయాయి!

చరణ్ భయపడి పోయాడు. కాలు కాలి పిల్లిలాగా తిరిగాడు. ఏ క్షణంలోనైనా పల్ల కళ్ళు తెరుస్తుందేమోనని, ఆశగా చూస్తూ వున్నాడు! మంచి డాక్టరుకి చూపించాడ తీసుకువచ్చి ఆయన మందులు ఇస్తూ వున్నాడు!

చరణ్ ఆఫీసూ, అర్జంట్ పనులూ ఏమైపోయాయో! వాటి గురించే ఆలోచించ లేదసలు. రాత్రింబగళ్లూ పల్లవి ప్రక్కనే కూర్చున్నాడు. తిండీ, నీళ్లూ కూడా సరిగా తీసుకోలేదు.



రాగలహరి

శృతి బిక్కముఖంతో చూస్తూ కూచుంది పడుకునివున్న తల్లికేసీ, దీనంగా వున్న తండ్రికేసీ చూస్తూ!

చరణ్ శృతిని ఒళ్లో కూచోబెట్టుకుని 'లేదమ్మా! దిగులుపడకు. అమ్మకి తగ్గిపోతుందిగా!' అని చెబుతూ వున్నాడు అప్పుడప్పుడూ! తండ్రి ఏది చెబితే, అది చేస్తూ తలూపుతూ వుంది పాప.

మూడు రోజుల తరువాత కళ్ళు తెరిచింది పల్లవి. చాలా సంతోషించాడు చరణ్ ఆనందంతో దాదాపు ఏడిచేశాడు

వీక్‌గా వుండడం వల్ల, ఆహారం తీసుకోవడానికి స్పృహ సరిగ్గా లేకపోవడంవలనా గ్లూకోజు సాటురు కూడా ఎక్కించాల్సి వచ్చింది పల్లవికి. పల్లవి కళ్లు తెరవంగానే శృతి కూడా చాలా ఆనందించింది

రెండు రోజులు నార్మల్‌లోనే వున్నాక, అన్నం పెట్టమన్నారు డాక్టరుగారు.

ఆఫీసుకి ఒక వారం సెలవు పెట్టేసి, అన్ని సపర్యలూ చేస్తున్నాడు చరణ్ పల్లవికి.

శృతికి అన్నం పెట్టడం, కథలు చెప్పడం, నిద్రపుచ్చడం, అన్నీ తనే చేస్తున్నాడు. పల్లవికిది చూస్తుంటే చాలా ఆనందంగా వుంది కన్నుల పండువగా వుంది

తను వెనకటి రోజులు గుర్తుకు వచ్చాయి.

పల్లవికి గంట గంటకూ బత్తాయి రసం, గ్లూకోజు నీళ్లు, పాలు, హార్లిక్సూ కలిపి తెచ్చి తనే తాగిస్తున్నాడు

పల్లవి పథ్యం తిన్న రోజున తనే కలిపి నోట్లో పెట్టాడు అన్నం ఇన్ని పనులూ ఉషారుగా నవ్వుతూ చేస్తున్నాడు

"పాపా! నేను అమ్మకి అన్నం పెడతాను, నువ్వు మంచినీళ్లు తీసుకురా అమ్మా!" అన్నాడు శృతితో

రివ్వున పరిగెత్తింది శృతి నాన్న ఇట్లా ఇరవైనాలుగ్గంటలూ ఇంట్లోనే వుండడం పుట్టి బుద్ధెరిగాక చూడలేదు శృతి అమ్మా, నాన్నా ఇట్లా కలిసి నవ్వుతూ మాట్లాడుకోవడం ఎంతో బావుంది ఆ పసి మనసుకి. ఎంతో సంతోషంగా వుంది, అందుకే!

"ఇన్నాళ్లూ మీ ఆఫీసూ, శృతి బడీ..." ఇంకా ఏదో అనబోయింది పల్లవి

"అవన్నీ నీ కనవసరం అన్నానా? ఈ కాస్త తినేసి పడుకో! నిద్ర పోగూడదు

జరిగినకథ — 3 : ఆదర్శ దాంపత్య జీవితం సాగిస్తున్న చరణ్, పల్లవిలకు సంవత్సరాలు గడుస్తున్నా పిల్లలు కలగక పోవటంతో, బంధువుల దృష్టంతా వాళ్ళ మీదే వుండేది. కొంత కాలానికి పల్లవికి 'గొడ్రాలు' అన్న పేరు స్థిరపడి పోయింది. ఓ శుభ ముహూర్తాన ఆమె కడుపు తోందన్న వార్త ఆ దంపతులను ఆనంద పరచినా, బిడ్డనెత్తుకునే వరకూ నమ్మకం లేదేమో! అన్న అనుమానం వాళ్ళని విచార సాగరంలో ముంచెత్తుతూ వుంటుంది. చరణ్ పల్లవిలకు పుట్టిన పాపకు 'శృతి' అని పేరు పెట్టుకొంటారు. చరణ్‌కి ప్రమోషన్ రావటంతో చాలా బిజీ అయి పోతాడు డ్రామాలో బాగా యాక్టింగ్ చేసిందని శృతిని అందరూ మెచ్చు కుంటుంటే, ఆమె కన్నతండ్రి చరణ్ రాక పోవడం తీరని వ్యథకు గురి చేస్తుంది పల్లవిని

సుమా !''

''ఆహా! అట్లాగా ?'' అంటూ లేచి కంచం తీయబోయింది.

''ఏయ్! ఎక్కడికి? ఆ కంచం అక్కడ వదులు'' ఆప్యాయంగా మందలిస్తుంటే, కళ్ళనీళ్ళు తిరిగాయి పల్లవికి.

''నే నెంత అదృష్టవంతురాల్ని'' అంది అప్రయత్నంగా.

''నిజంగానా ?'' హాస్యంగా అన్నాడు చరణ్.

ఆ తరువాత పాప, తనూ గూడా భోజనం చేశారు.

మంచం మీది నించి లేచి, కుర్చీలో కూర్చుంటూ అంది పల్లవి ''ఏమండీ! ఎప్పుడూ నాకిట్లాగే జ్వరం వస్తే ఎంత బావుంటుంది ? మీచేత సేవలు చేయించుకో వడంలో ఎంత హాయి వుంది.''

''పల్లూ! ప్లీజ్ ! ఆ మాట అనవద్దు. ఆ మూడు రోజులూ నే నెంత తల్లడిల్లి పోయానో నీకు తెలుసా ? ఆ భగవంతుడు దయామయుడు.''

''మీ రెప్పుడూ నాదగ్గరే వుంటే, నాకింకేం అక్కరలేదు. డబ్బూ, ధనరాసులూ, ఉద్యోగమూ, హోదా, దర్పమూ, ఆడంబ రాలూ ఇవన్నీ మన మధ్య దూరాన్ని సృష్టి స్తాయి. ఇవ్వేవీ మనకొద్దండీ.''

ఆ మాత్రం మాట్లాడేటప్పటికే అలసట వచ్చింది పల్లవికి.

''వద్దులే పల్లూ! ఏవీ వద్దు. నువ్వు విశ్రాంతి తీసుకో. ఎక్కువ మాట్లాడద్దు. నువ్వు ఆరోగ్యంగా వుండాలి పల్లూ! అదే నాక్కావాలి. దానికోసం ఏదైనా చేస్తాను! నీకేదైనా వస్తే నే నుండలేను పల్లూ! ఇల్లే బోసిపోయినట్లు వుంటుంది'' కళ్ళనీళ్ళు తిరిగాయి చరణ్‌కి.

''ఊరుకోండి. అదిగో పాప చూస్తోంది'' అంది పల్లవి నీరసంగా నవ్వుతూ.

''నేను చూసేశాను... నేను చూసే శాను...'' చప్పట్లు కొట్టింది శృతి!

''ఏం చూశావే... !?''

''నాన్న ఏడుస్తున్నారు. ఎక్కడన్నా నాన్నలు ఏడుస్తారేంటి? అమ్మాయిలు ఏడు స్తారుగాని.'' ఆరిందాలాగా అన్నది శృతి.

ఇద్దరూ ఒకేసారి ముద్దుపెట్టుకున్నారు, పాపని గట్టిగా.

పల్లవి కళ్ళు అంత నీరసంలోనూ కాంతి వంతంగా మెరుస్తున్నాయి!

చరణ్ కళ్ళు ఉత్సాహంగా వున్నాయి!

శృతి కళ్ళు చిలిపిగా నవ్వుతున్నాయి!





రాగలహరి

9

జ్వరం తగ్గి దాదాపు మూడు నెలలు అవుతున్నా పల్లవి నీరసంగానే వుంది. పూర్వపు బలం తిరిగి రాలేదు. ఇది ఆందోళన కలిగిస్తోంది చరణ్ కి. బోర్నవిటా, హార్లిక్స్లాంటివి బలవంతంగా తాగిస్తున్నాడు ఆమెచేత.

పల్లవి తేలిగ్గా నవ్వేస్తోంది, అన్నిటికీ.

"ఒకరోజున డాక్టరు దగ్గిరికి వెళ్లి కన్సల్టు చేద్దాం, ఎందుకీ వీక్‌నెస్ తగ్గడం లేదో మరి! అన్ని చెకప్సు చేయించుకుంటే మంచిది" అన్నాడు చరణ్ పడుకోబోతూ.

"ఏ చెకప్సు అక్కరలేదండీ!" నవ్వింది పల్లవి.

"నువ్వెప్పుడూ అలాగే అంటావు. నీ గురించి నీ కసలు అక్కరలేదు. అదే నాకుగానీ, శ్రుతికి గానీ వస్తే నువ్వూరుకుంటావా ?"

"అంతంతమాట లొద్దండీ! ఇప్పుడెవ్వరికీ ఏదీ రావద్దు కూడా" నవ్వింది పల్లవి.

"అంత తేలిగ్గా తీసెయ్యొద్దు పల్లూ! నా మాట విను" చేతుల్లోకి తీసుకున్నాడామెని.

"అబ్బా! ఆ టానిక్కులూ, టాబ్లెట్లూ నేను తీసుకోలేనండీ! తల్చుకుంటేనే డోకొస్తోంది" మొహం చిట్లించింది.

ఆప్యాయంగా నవ్వాడు చరణ్.

"ఏంలేదండీ, కంగారు పడడానికి. నేనో సంగతి చెప్పనా ? నాకు అనుమానంగా వుంది.." అంది కాసేపటికి పల్లవి.

"ఏమిటి?" తాపీగా అడిగాడు, ఆమెజుట్టు నిమురుతూ.

"మన శ్రుతికి చెల్లెలో, తమ్ముడో...!"

"ఏమిటీ" అదిరిపడి లేచి కూర్చున్నాడు చరణ్

సిగ్గుతో మొహం ఎఱ్ఱబడిన పల్లవి, తదేకంగా అతణ్ణి చూస్తోంది.

*   *   *

"వీల్లేదు... వీల్లేదు..." పదే పదే అనుకున్నాడు చరణ్.

పల్లవి పక్కనే నిర్మలంగా నిద్రపోతోంది.

"ఇంక కానుపు రాగూడదు. మీ ఆవిడకి ప్రమాదం. ఇంక ఇప్పుడామెకు స్టెరిలైజ్ చెయ్యడానికి వీలులేదు. చాలా వీక్‌గా వుంది. మీరు జాగ్రత్తగా వుండాలి. లేదా మీరే ఆపరేషన్ చేయించుకోవాలి" శ్రుతి పుట్టినప్పటి డాక్టర్ హెచ్చరిక తాలూకు మాటలు చెవిలో ప్రతిధ్వనించసాగాయి చరణ్ కి

తనామెకీ విషయం చెప్పనేలేదు అయినా ఎందుకు తాను నిర్లక్ష్యం చేశాడు? అప్పుడే తను ఆపరేషన్ చేయించుకుంటే ఎంత బావుండేదీ? అయినా శ్రుతికి అయిదేళ్లు నిండి ఆరో ఏడు కూడా నడుస్తోంది ఇంక...ఇంక ఏమీ లేనట్టే అనుకున్నాడు. పల్లవికీ సంగతి చెప్పి, బాధ పెట్టడం ఎందుకులే అనుకున్నాడు. చెప్పాల్సిన అవసరమూ రాలేదు.

కానీ, ఇప్పుడీ వైపరీత్యం ఏమిటి? పల్లవి కేమవుతుందో?!

గుండె దడదడ లాడింది. అమ్మో! తన పల్లు తనకు దూరమైతే తను బతకగలడా? శ్రుతి గతేమవుతుంది?

ఛీ.. ఛీ... ఏమిటీ అపభ్రంశపు ఆలోచనలు?

పల్లవికేం కాదు కాకూడదు, కానివ్వడు తను

దీనికి ఏదో ఒకటి చేస్తాడు, చేసి తీరుతాడు తను.

అయినా అనుమానమే అందిగా? ఇప్పుడే ఏదైనా చేస్తే మంచిది.

ఆలస్యం అమృతం విషం...

రాత్రంతా దొర్లుతూనే వున్నాడు, నిద్ర లేదు.

*   *   *

రోజులు గడుస్తున్నాయి చరణ్ అశాంతిగా వున్నాడు. పల్లవికి అతడి ధోరణి అర్థం కావటం లేదు.

ఒక రోజున అన్నాడు– "పల్లూ! ఇంకో పాప పుడితే, మనం శ్రుతిని బాగా పెంచగలమా?"

పల్లవి ఆశ్చర్యంగా చూసింది.

"అదేం ప్రశ్నండీ ? ఎందుకు చూడలేమూ ?"

"అహ! అదికాదు. ఇప్పుడు చూడు, మన అటెన్షన్ అంతా దానికే ఇస్తున్నాము. ఇంకోళ్లు పుడితే, కొంత దానికిచ్చే అటెన్షన్ తగ్గుతుంది. అవునా! కాదా ?"

"......"

"అన్ని విషయాల్లోనూ ఇప్పుడున్నట్లుగా వుండలేం. వున్నదాంట్లో భాగం చెయ్యాలి. అన్నింటికీ ఆలోచించాలి."

(43 వ పేజీ చూడండి)

మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి






క్రిస్ మస్! క్రిస్ మస్!!

క్రిస్మస్ ట్రీ

స్ట్రాస్‌బర్గ్‌లో కొన్ని వ్రతాలనుబట్టి 1539లో క్రిస్మస్ ట్రీ గూర్చిన ప్రస్తావనవుంది అయితే మరికొన్ని ఆధారాలవలన 1605లో క్రిస్మస్ ట్రీ గూర్చిన సమాచారం తెలుస్తుంది శ్రీమతి యల్ వైజర్ — ఆల్ (ఆస్లో నివాసి)ను బట్టి ఈ మాట జర్మన్ ఉనికిగా తెలుస్తుంది. తాను వ్రాసిన వ్రతాలలో 16వ శతాబ్దంలో జర్మన్ సమాజంలో మే – ట్రీతో అలంకరించేవారని ఉంది. ప్రముఖ ఉత్తరాల రచయిత్రి లిస్లొట్టె — వోండన్ — ఫ్లాటీ తన చిన్నతనంలో క్రిస్మస్ ట్రీని చూచినట్లు పేర్కొంది మొదట్లో క్రిస్మస్ దినాన గదులన్నింటిని ఆకుపచ్చటి కొమ్మలతో అలంకరించేవారు చనిపోయిన వారంతా ఆ దినం వచ్చి ఆ పచ్చటి వాతావరణంలో హాయిగా కాలం గడుపుతారని సనాతన ఆచారం ఆ విధమైన అలంకరణ శుభ సూచక చిహ్నంగా ఆనాటి చర్చి నియమాలు తెలియజేస్తున్నాయి రానురాను ఈ కొమ్మలు తువ్వలచేత, మొక్కచేత ప్రతిక్షేపితమైంది. యూ, జనిపర్ మొక్కలను మొదట్లో క్రిస్మస్ ట్రీగా వాడేవారు. 1570 నుంచి చెట్లు అలంకరణ ఆరంభమైనట్లు తెలుస్తుంది. 1660లో హేవ్ విలియన్ కోర్టులో క్రిస్మస్ ట్రీని వాడినట్లు ఫ్లాటీ రచనలను బట్టి



క్రైస్తవులకి ముఖ్యమైన పండుగగా ప్రపంచమంతటిలో ఎంతో పేరుంది క్రిస్‌మస్‌కు. క్రీస్తు జననం గురించి అందరికీ ఆమోదకరమైన సరైన సమాచారం లేదు. వివిధ దినాలలో ఈ పండుగను ఆయా ప్రాంతాలలో జరుపుతారు

గ్రెగేరియన్ కేలండరు ననుసరించి చేసే ఈ పండుగ మన జూలియన్ కేలండర్‌లో జనవరి 7వ తేదీన పడింది. 354లో జస్టీనియన్ మహారాజు జూలియస్ కేలండరునే ప్రమాణంగా యెంచి దానినే ఆమోదించి శాసించాడు.

క్రిస్‌మస్ పండుగ ప్రపంచమంతటిలోను యితని శాసనాన్నిబట్టే డిశంబర్ 25న జరిపారని ఎక్కువమంది అభిప్రాయం.

అయితే ఇప్పటికి సనాతన క్రైస్తవులు జనవరి 7వ తేదీని క్రీస్తు జన్మించాడని ఆరోజే క్రిస్‌మస్ దినమని ఆ రోజునే పాటిస్తున్నారు.

డిశంబర్ 25వ తేదీకి ఎంతో ప్రాముఖ్యత, విలువ వుంది. రోమనులు ఈ దినాన్ని తిరుగులేని రాజాధిరాజైన సూర్యుని జన్మదినంగా భావించారు. ఇంగ్లండు ప్రజలు డిశంబర్ 25వ తేదీ సూర్యుని జన్మదినం కావటంవలన పవిత్ర దినమని భావించి ఆ రోజే క్రీస్తు పుట్టిన దినంగా నమ్మి క్రిస్‌మస్ వేడుక జరుపుకొంటున్నారు.

క్రీస్తు పుట్టిన తరువాత 3 శతాబ్దాల వరకు ఈ పండుగ జరుపుకున్నట్లు ఆధారాలు లేవు.

సముద్రయానంలో అనుభవజ్ఞులైన నావికులు, శాస్త్రవేత్తలు 'క్రిస్‌మస్' పదాన్ని వాళ్ళు కొత్తగా కనిపెట్టిన ప్రాంతాలకు నామకరణం చెయ్యటం జరిగింది. ఆ ప్రాంతాలను వారు క్రిస్‌మస్ రోజులలో కనుక్కోవటమే ఆ విధంగా పేరు పెట్టటానికి

గొప్పపాటి పేరు "క్రిస్‌మస్"

కారణం కావచ్చు, కాకపోవచ్చు. 1497లో వాస్కోడిగామా ఆఫ్రికాఖండపు ఆగ్నేయ దిక్కు దగ్గరలో విస్తరించి వున్న స్థలాన్ని కనుగొని పోర్టునేటల్ అని పేరు పెట్టాడు. (ఇది నేటల్ తాలుకా రాజధాని అయిన డర్బన్) పోర్చుగీసు భాషలో నేటల్ అంటే క్రిస్‌మస్ అని అర్థం. 1643లో 'క్రిస్‌మస్ దీవి'ని కనుగొన్నారు. ఇది హిందూ మహాసముద్రంలో 'జావా'కు దక్షిణ దిశలో వున్న అగ్నిపర్వత దీవి. దీని విస్తీర్ణము 60 చదరపు మైళ్ళు. రెండులో ఎక్కువ భాస్వరపు నిక్షేపాలున్నాయి. 1958 మంచి ఆస్ట్రేలియనుల పాలనలో వుంది.

1777లో కెప్టెన్ 'కుక్' క్రిస్‌మస్ దినాన కొత్తగా కనుగొన్న 'సౌత్ సీ ఐలెండ్'ని 'క్రిస్‌మస్ దీవి' అని పేరు పెట్టాడు. 1902లో బ్రిటిష్ పరిశోధకుడైన కెప్టెన్ "రోబర్ట్ ఫాల్కన్ స్కాట్" అట్లాంటిక్ తీరంలోనున్న సౌత్ విక్టోరియాలోనున్న 6500 అడుగుల ఎత్తున్న కొండను కనుగొని 'మౌంట్ క్రిస్‌మస్' అని నామకరణం చేసాడు. ప్రపంచమంతటిలోను క్రిస్‌మస్ పేరుతోనున్న కొండ ఇదొక్కటే. ఉత్తర అమెరికాలో క్రిస్‌మస్ అనే పట్టణముంది. ఇక్కడ రాగి, వెండి ముడి ఖనిజాలు ఎక్కువ. ఆరిగాన్ రాష్ట్రంలో ఉత్తర దిశవైపు 'క్రిస్‌మస్ సరోవర'ముంది.

క్రిస్‌మస్‌నాడు పుడితే...

ఫ్రాన్స్ దేశంలో గ్రామస్తులు క్రిస్‌మస్ రోజున పుట్టినవారు మంచి జ్యోతిష్కులవుతారని, భవిష్యత్తుని చెప్పగల దిట్టలవుతారని, తెలివైనవారు, సుశీలత గలవారుగా వుంటారని ఇప్పటికీ నమ్ముతారు. ఇక స్కాంట్లండులో క్రిస్‌మస్‌నాడు జన్మించినవారు ఆత్మలను చూడగలరని, ఆత్మలను అదుపులో పెట్టగల శక్తి వారికుంటుందని ఎంతో నమ్మకముంది.

కాని మధ్య ఐరోపాలో క్రిస్‌మస్‌నాడు పుట్టిన ఆ శిశువు ఎవరికో ఒకరికి ప్రాణగండ ముంటుందని నమ్ముతారు. వాల్టర్ స్కాట్ రచననుబట్టి స్పెయిన్ దేశపు ప్రభువైన రెండవ ఫిలిప్‌ను నేరుగా చూడటానికి ప్రజలు ఎంతో భయపడేవారట. దీనికి కారణం అతను తీక్షణంగా ఎవరివైపన్నా చూస్తే వారికి చెరుపు కలుగుతుందనీ, దీని అంతటికి కారణం అతడు క్రిస్‌మస్‌నాడు పుట్టడమేనని భావించటమేనట!

క్రిస్‌మస్ తాత

పిల్లలందరికి క్రిస్‌మస్ తాత (శాంటాక్లాజ్) వచ్చి కావలసిన బహుమానాలిస్తాడని ఇంటి ... వేలాడదీయటం ఇప్పటికీ ఆచారం. ... క్రిస్‌మస్ తాత అని పిలుస్తే, ఫ్రాన్స్‌లో 'పేరీనోల్' అని, స్వీడన్‌లో 'జూలిటోమ్టి' అని, స్లావ్ దేశాలలో 'పాప్పాస్టా' అని పిలుస్తారు. ప్రస్తుతం టర్కీలోనున్న లైసాలోని మైరా పట్టణంలో నికోలస్ పుట్టాడు. చిన్న వయసులోనే క్రైస్తవ ప్రచారకుడై బిషప్ పదవిని అలంకరించాడు. ఆ పట్టణ ప్రజలందరకు అతనంటే అమిత ప్రేమ, భక్తి. నికోలస్‌కు ఒక అలవాటుండేది. ఆ పూరి ప్రజలకు తెలియకుండా మంచి మంచి బహుమానాలను రాత్రి సమయంలో చిమ్నీ (పొగ గొట్టాల) ల ద్వారా వారి ఇళ్ళలోకి పడవేసేవాడు. అతని నిస్వార్థ సేవకు మతాధికారులు మెచ్చుకొని 'సెయింట్'గా గుర్తించారు. ఇతని ఇంకో పేరే శాంటాక్లాజ్. డచ్ భాషలో నికోలస్‌ను సింటర్‌క్లాస్‌గా పిలుస్తారు. ఆ పేరు కాలక్రమేణా మారి చివరకు శాంటాక్లాజ్ అయి ప్రపంచ వ్యాపితమైంది.

తెలుస్తుంది. క్రిస్‌మస్ పేరా బహుమతులు నివ్వటం, పుచ్చుకోవటం అనే ఆచారం 16వ శతాబ్దంలోనే ప్రారంభమైంది. దీంతో క్రిస్‌మస్ సెలవు, క్రిస్‌మస్ బోనస్ పదాలు సృష్టింపబడ్డాయి. 17, 18 శతాబ్దాలలో ఈ ఆచారం అంతటా వ్యాపించింది. 1822లో జర్మన్ వ్యాపారులు నార్వే ఇంగ్లండులలో క్రిస్‌మస్ ట్రీని పరిచయం చేసారు. 1841లో విండ్సర్‌లో ప్రిన్స్ ఆల్బర్ట్ క్రిస్‌మస్ ట్రీ ఎంతో ప్రాముఖ్యత పొందింది. అనేక పత్రికలు, పుస్తకాలు క్రిస్‌మస్ ట్రీపై అనేక ప్రత్యేక ప్రస్తావన లివ్వటంతో అంతటా, అందరిచేత ఆకర్షింపబడింది ఆచారం.

క్రిస్‌మస్ పేరుతోనున్న చెట్లు

ఫర్ లేక పైన్ చెట్లు మాత్రమే క్రిస్‌మస్‌కో సంబంధమున్నచెట్లు. 1818లో క్రిస్‌మస్ రోజులలో విరియ పూచే ఎపిపిల్లమ్‌ని 'క్రిస్‌మస్ కాక్టస్' అని, స్పర్జ్ మెక్సికన్ స్పీసీస్‌ని క్రిస్‌మస్ స్టార్ (జీనస్ యుఫోర్బియా) అని పిలుస్తారు.


వాతావరణ శాస్త్రంలో కూడా క్రిస్‌మస్ చోటు చేసుకొంది. క్రిస్‌మస్ – నూతన సంవత్సర మధ్యలో వచ్చిన జల్లును 'క్రిస్‌మస్ స్నో' అంటారు. మధ్య యూరపులో ఈ పదాన్ని ఎక్కువగా వాడతారు. ఈ కాలంలోనే ఏడిన వర్షాలను హార్జ్ కొండలపై నివసించేవారు 'క్రిస్‌మస్ ఫ్లడ్' అంటారు.


చాలా తక్కువ మందికి తెలిసిన విషయం 1813లో ఫ్రాన్స్‌లో మత సంబంధమైన ఆర్డరు వకటుంది. బీదవారి పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యం వీ 'క్రిస్‌మస్ సిస్టర్స్' అంటారు. ఇంగ్లీషులోను, జర్మన్ భాషలోను 'స్టైయిల్' అనే దానికి అర్థంగా కేలండర్‌ని వాడతారు. అయితే మధ్య యుగంలో ముఖ్యంగా జర్మనీలో 'క్రిస్‌మస్ స్టైయిల్' సర్వసాధారణంగా వాడబడింది. ఎంత దూరంలోనున్న వారినైనా క్రిస్‌మస్ పండుగనాడు ప్రత్యక్షంగా వారితో మాట్లాడుతున్న అనుభూతిని పొందగలిగించగల శక్తి వున్నందువలననే క్రిస్‌మస్ గ్రీటింగ్ కార్డులు ప్రపంచ వ్యాప్తంగా వాడుకలోనికొచ్చాయి.

డాక్టర్ బి. జి. వి. నరసింహారావు

(గత సంచిక తరువాయి)


పదిరోజుల తర్వాత సంజయుడు తిరిగి రాగా
ఏమిటి సంజయా! ఏమి జరిగినది?
ఏమని చెప్పుదును మహారాజా..?.. కౌరవ బలంబుల కాధారమైన మీ తండ్రి భీష్ముడు పదిరోజులు పాండవ బలంబులతో చెండాడి చివరకు శిఖండి కారణంగా నేలకొరిగెను
భీష్ముని పాటు వినడంతో ధృతరాష్ట్రునకు స్పృహ తప్పింది... శైత్యోపచారముల వలన మెల్లగా తేరుకొని......
హా! శిఖండి కారణంగా మా పెదతండ్రి నేలకొరుగుటయా. ఇంత జరిగితే అంత సైన్యం ఏమయింది? అడవి గాలిసిందా.. కురువృద్ధూ నిర్మలచిత్తుడు అయిన తాతను పడద్రోసి పట్టం కట్టుకోవడానికే సిద్ధపడ్డారా పాండవులు?.. ఆహా! రాజ్యకాంక్ష ఎంతటిది? సంపద కోసం సాగే ఈ దుర్నియం చూస్తే, కులంబులన్నిటి రాజకులంబు కడు భయంకరమైనది ఈ కులంబున పుట్టుసగునే?......
4-118 676
సంజయా! ఈ పదిరోజుల యుద్ధం ఎక్కడ ఎలా సాగింది? ఉభయ బలంబులు ఎలా మోహరించాయో వివరంగా వివరించు?......
అలాగే మహారాజా... ఆరోజు రాత్రి వ్యాస మహర్షులు దయ చేసిన దివ్యప్రభావమున శక్తిగతిని పయనించి మనదండు విడిసిన చోటుకు పోయి మనవారి మన్నన లందితిని.
అంత ప్రాభాత సమయంబున శంఖ దుందుభి త్రప్తముఖ మంగళ తూర్య నాదంబులు సెలంగుటతో సకల కురుబలంబులు యుద్ధ సన్నద్ధం బైనవి......
4-119 677
మహావీరులారా! సంగర సమయమున స్వర్గద్వారములు తెరచియుండును. యుద్ధభూమిలో అడుగు పెట్టిన తరువాత 'విజయమో వీరస్వర్గమో', రెండే రెండు దారులు. ఒంట్లో ఊపిరి యున్నంత వరకు పోరాడుదాం......
సర్వసైన్యాధిపతి భీష్ముడు నిజయోధుల నెల్ల సమావేశపరచి రణోత్సాహము వెల్లువిరిసేలా తెగువ కలిగేలా ఉపన్యసించి సకల సైన్యమును సమాయత్తము గావించెను......
4-120 678
ఇంకా ఉంది


నమ్మకమైనది రోజు తర్వాత రోజు తర్వాత రోజు...
WESTCLOX
VINTAGE
2-సంవత్సరాల గ్యారంటీ
మిమ్మల్ని మేలుకొలపటానికి, మీకు సకాలాన్ని తెలుపటానికి,
ప్రతి వెస్ట్‌క్లాక్స్ ఎలక్ట్రానికల్‌గా టెస్ట్ చేయబడింది.
పటిష్టమైన బ్రాస్ మూమెంట్ మరియు రంగురంగుల శ్రేణి.
టి.టి. క్రిష్ణమాచారి అండ్ కంపెనీ
మద్రాసు, బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ.
వెస్ట్‌క్లాక్స్
WESTCLOX
సకాల సూచనకు, ఎల్లప్పుడూ.
CAS TA 4/80 TEL A



జ్యోతి

పి. పద్మావతి

పెళ్ళివారి ఇల్లు కళకళలాడుతున్నది. ఇంటిచుట్టూ షామియానా పందిరి వేస్తున్నారు. ఒక ప్రక్క కళ్యాణవేదిక సిద్ధపరుస్తున్నారు చుట్టూ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. మరి కాసేపట్లో దేదీప్యమానంగా "కళ్యాణవేదిక" తయారయింది రాత్రి పదకొండు గంటలకు ముహూర్తం

లోపల పెళ్ళికూతురు జ్యోతికి ముస్తాబు చేస్తున్నారు, ముత్తయిదువులు.

"వాసంతిగారూ ! త్వరగా తీసుకురావాలి" గట్టిగా అరిచింది కమల.

పెళ్ళికూతురి కళ్యాణ తిలకం సరిదిద్దుతూ, ఇంకో అమ్మాయి బుగ్గన దిద్దిన చుక్కను సరిజేస్తూ రాగం అందుకున్నది –

"చక్కని చెక్కిళ్ళ చుక్కెందుకె. ." అని. మల్లెపూల బుట్టను పట్టించుకొన్నున్న జ్యోతి వదినగారు వాసంతి అందుకొన్నది –

"చందమామలో నలుపున్నందుకు,
చినదానికి ఆ సిగ్గందులకె,
మనసులోని మరులున్నందులకె" అంటూ

అందరూ గలగలా నవ్వుతూంటె,

ఎవరో పెద్ద ముత్తయిదువు అక్కడికి వస్తూ "ఇంకా అవలేదర్రా! ఏం మనుషులర్రా, ఇంతసేపా పెళ్ళికూతుర్ని వేయడం" అంటూ బుగ్గలు నొక్కుకొన్నది.

ఇంతలో తలా ఒకరూ వచ్చి, 'నిజమేనర్రా' అంటూ వంతపాడారు.

"మామ్మలూ!కాసేపాగండి.మా జ్యోతి అందం అప్పుడు చూడండి" అంది కమల, మల్లెల మాల జడలో ఏ విధంగా అమర్చాలో చూసుకుంటూ

'నిజమే'అని పెళ్ళికూతుర్నిచూచి నవ్వుకుంటూ వెళ్ళిపోయారు వాళ్ళు

"ఏవమ్మా!మరదలా, మాట్లాడవు అమ్మాయి గారి ధ్యాసంతా మా తమ్ముడుగారిమీదనే" వాసంతి జ్యోతి మబకం పట్టుకొని హాస్యమాడుతుంటే – అందులో ఒకమ్మాయి "వాసక్కా ! జ్యోతి ఆలోచనలన్నీ'రేపటిరేయి' కోసమే" అంది కొంటెగా

అందరూ పకపకా నవ్వుతుంటే, జ్యోతికి మాత్రం తన పెళ్ళికి తండ్రి, అన్నగారు, తల్లి, వదిన పడిన శ్రమ తలుచుకొంటుంటే ఇంత సంబరంలోనూ, మనస్సు కలుక్కుమంటూనే వుంది. తనవాళ్ళ శక్తి, యుక్తులు పణంగా పెట్టి తమ వద్దని ఖండిస్తే తనని బ్రతిమలాడి ఈ పెళ్ళికి సమ్మతించేవరకు తనను విడిచిపెట్టలేదు. తనని చిన్నప్పటినుంచి మేనరికం అనంత్‌కి, తనకి పెళ్ళి జరగాలని ఇరుప్రక్కల పెద్దవాళ్ళు అనుకునేవారు. అలాగే తమ ఇరువురి మనసులు కూడా కలిసి తీయని అనుభూతులు తమతోపాటు అవీ పెరిగి పెద్దవి అయినాయి. తీరా లగ్నాలు పెట్టుకొని మాట్లాడుకుందామని అనేసరికి, తనకి ఇస్తామన్న రెండు ఎకరాలు అమ్మి క్యాష్ అప్పటికప్పుడు మొత్తం చేతిలో పెడితేనేకాని ఈ పెళ్ళి జరగదు అన్నారు.

తల్లి కుమిలిపోతుంటే, తండ్రి నిస్సహాయంగా బాధపడుతుంటే, అన్న సుధాకర్ రోషాభిమానాలు ఒకప్రక్క ఇంకోప్రక్క జ్యోతి బంగారు భవిష్యత్తుల మధ్య సంఘర్షణలకి మనసు లోనవుతుంటే ఆఖరికి బాంధవ్యానికి బందీ అయి అందర్నీ ఎన్నో విధాల కూడగట్టి ఆఖరికి ఈ పెళ్ళి స్థిరపరిచాడు జ్యోతిని అనునయించే అనంత్ చూపులలో తనపట్ల ఆ ఆరాధనా భావం చూడగానే అన్నీ మరిచి అతని చూపుకు వివశురాలైంది జ్యోతి మనసు అందరి పలకరింపులుకి ఒకప్రక్క, ఒకప్రక్క పెళ్ళి నిశ్చయానికి తనవాళ్ళు పడ్డ వేదనకి బాధ పడుతూ, అంతలోనే అనంత్ రూపు గుర్తుకు రాగానే, మనస్సును జోకొట్టి పెదవుల మీదకు చిరునవ్వు తెచ్చుకుంది జ్యోతి.

'వాసూ!' అని ఎంతో హడావుడిగా పిలుస్తూ ఏదో పనిమీద అక్కడికి వచ్చిన సుధాకర్, 'గౌరి పూజకు ముహూర్తం వేళయింది' అని ప్రవేశించిన తల్లి సుభద్రమ్మగారు, మరికొంత మంది వచ్చి జ్యోతిని చూచి తృప్తిగా నవ్వుకున్నారు.


మల్లెలు జడ పొడవునా అమర్చి ఆఖరిలో అందంగా ముడిపెడుతూ ఒక పొడవునా ఒకసారి స్పృశించి వదిలేసింది. నొసటికి పట్టిన చెమట తుడుచుకుంటూ జ్యోతిని చూచింది తృప్తిగా కమల.

నొసట కళ్యాణ తిలకం, పిరుదుల దాటుతున్న మల్లెల జడ, ఆ మల్లెలపైన వింతైన దేదీప్య మానంగా రకరకాల శిరోజా ఆభరణాలు, కొనదేలిన నాసిక, నాసికను అంటిపెట్టుకొని వున్న ముక్కెర, దానిని అంటుకొని సన్నటి చైను చెవి దగ్గరకు వెళ్ళింది. చక్కటి నల్లని చుక్క, ఎఱ్ఱటి బెనారస్ పట్టుచీర, పసిమి వన్నెలో అలరారుతున్న ఆ శరీరానికి రకరకాల అందమైన ఆభరణాలు

ఇంకా ఎక్కువ ఇంధనము పొదుపు చేయండి !


నిమిషాలలో వంటంతా చెయ్యండి





అన్నం, పప్పు, కూరలు—ఒక్కసారే!

ప్రెస్టీజ్ వాడడం వల్ల దాని లోపలి గిన్నెలలో అన్నం, పప్పు, కూరలు మీరు ఒకే సమయంలో వండుకోవచ్చును. సాధారణంగా ప్రెషర్ కుకర్‌లో వంటకు పట్టే సమయం 15-20 నిమిషాలకన్న మించదు. ఆపైన తాలింపులకు మరో కొద్ది నిమిషాలు, అంతే మీ వంటంతా సిద్ధమయినట్లె.



ఎక్కువ వండే చోటు కోసం మరింత పెద్ద గిన్నెలు!

కాని, గిన్నెలు వాడడం వల్ల వంటకు కావల్సిన చోటు మరి బాగా తగ్గిపోదా? ప్రెస్టీజ్ వల్ల అలా జరగదు! కుకర్ ఎంత విశాలంగా ఉందో, ఇంచుమించుగా అంత విశాలంలోనూ, గిన్నెలు పట్టేలా ప్రెస్టీజ్ డిజైన్ చేయబడింది. అందుకే అదే సైజుగల ఇతర డిజైన్ల కుకర్‌ల కన్న ప్రెస్టీజ్, గిన్నెల కోసం మరింత చోటు సమకూరుస్తుంది. మీ అంతట మీరే చూసి తెలుసుకోండి.



ఎలక్ట్రిసిటి, గ్యాస్, కిరసనాయిల్, బొగ్గులు—పొదుపు చేయండి!

కిరసనాయిల్ లేక బొగ్గులు, ఎలక్ట్రిసిటి లేక గ్యాస్ పైనగాని ప్రెస్టీజ్‌తో అంతే నేర్పుగ వండవచ్చును. ఇది వంటకు పట్టే సమయాన్ని బాగా తగ్గిస్తుంది కనుక ఇంధనము ఖర్చులో పొదుపు. అటు డబ్బు, ఇటు సమయం కూడా పొదుపు చేయును.

గిన్నెల కోసం ఎంత ఎక్కువ చోటు?

ప్రెస్టీజ్ కుకర్‌ని మీ అంతట మీరే చూసి తెలుసుకోండి. అదే సైజులు గల ఇతర డిజైన్ల ప్రెషర్ కుకర్‌లతో పోల్చి చూసుకోండి. ప్రెస్టీజ్ "ప్రీత్ 6.5" మోడల్‌లో గిన్నెల కోసం 51% ఎక్కువ చోటు దొరుకును ప్రెస్టీజ్ "ఎలిగెంట్"లో అయితే 101% ఎక్కువ చోటు గిన్నెల కోసం ఒకే సమయంలో పూర్తి వంటంతా చేసుకొనేందుకు ప్రెస్టీజ్‌ని మించిన ప్రెషర్ కుకర్ లేదు.

ఉచితం! "నిమిషాలలో వంటంతా చెయ్యండి" వివరాల పుస్తకము.

ఈ పుస్తకము కోసం, కన్స్యూమర్ సర్వీస్ మేనేజర్, ప్రెస్టీజ్ నేషనల్ సర్వీస్ సెంటర్, టిటి. (ప్రైవేట్) లిమిటెడ్, దూరవాణి నగర్, బెంగుళూరు 560 016 ఈ చిరునామాకు వ్రాయండి.

Prestige

MCA-TT-55-Tel

పురూప లావణ్యంతో, సౌందర్యంతో, జ్యోతి ప్పుడే పాలకడలిలో ఉద్భవిస్తున్న శ్రీలక్ష్మిలా వుంది

ఇంతలో ఎవరో మగవాళ్ళ హడావుడిగా చ్చి 'సుభద్రమ్మగారూ! అంకురార్పణకు అవుతున్నదట త్వరగా రావాలి పురోహితులుగారు గొందర చేస్తున్నారు' అంటూ వచ్చారు

అందరూ కంగారుగా పందిట్లోకి నడిచారు

సుధాకర్ జ్యోతిని సమీపించాడు చుట్టూ న్నవాళ్ళు దూరంగా తొలగిపోయారు అనురాగాన్ని కనులలో వర్షింపజేస్తూ.

"జ్యోతి! నీవు అదృష్టవంతురాలివమ్మా" న్నాడు సుధాకర్

మెల్లిగా కళ్ళు పైకెత్తింది జ్యోతి

'అన్నయ్యా! నాకు అందబోతున్న అదృష్టం వెనక నీ శ్రమ, తపన నేను మరవలేను' జ్యోతి కంఠం కించిత్ వేదనగా ధ్వనించింది

"ఛ, ఛ పిచ్చిపిల్లా! నా బంగారు తల్లికి అన్నీ సందేహాలే ఇదిగో యిలా చూడు యిన్ని పాట్లు దేనికోసమనుకున్నావు రేపు వదినకు ఆడపిల్ల పుట్టిందనుకో, అదీ వదిన పోలికతో పుడితే ఇక నా పని గోవిందా! అందుకే నీకు కొడుకు పుట్టాలి వాన్ని వాడికి అంటగట్టాలి అదీ సంగతి అసలు ప్లాను" మెల్లిగా రహస్యంగా చెల్లెలి చెవిలో హాస్యంగా అంటున్న అతని తీరుకి అందరూ గొల్లుమంటూ నవ్వసాగారు

చమత్కారంగా, ఛలోక్తి విసురుతున్న అన్నగారి వైనానికి, అతని విశాల హృదయానికి కరిగిపోతూనే నవ్వొచ్చింది జ్యోతికి

జ్యోతి

కాసేపట్లో పెళ్ళికూతుర్ని గౌరి పూజకు తీసుకురమ్మంటూ కబురు

అంతా కోలాహలంగా నిండిపోయింది మగ పెళ్ళివారిని ఎంతో అట్టహాసంగా పందిట్లోకి తీసుకొస్తున్నారు బాణాసంచా ఒక్కమారుగా కళ్ళు మిరుమిట్లుగొలుపుతూ ప్రేలసాగేయి పెళ్ళికూతుర్ని గౌరి పూజ దగ్గరకు తీసుకువచ్చారు

బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణలతో గౌరి పూజ జరుగుతున్నది

ఇంతలో చిన్నగా గుసగుసలు ప్రారంభమయినవి మరి కాసేపట్లో పెద్దగా కలకలం తల వంచుకొని దీక్షగా చేస్తున్న పూజలో ఏకాగ్రత నిల్పిన జ్యోతి చెవులకు సోకింది ధ్వని

'బావగారూ! గొడవ పడకండి అనుకున్న టైముకు బేరగాళ్ళు వస్తామన్నారు, రాలేదు అందుకని ఆ పొలం అలాగేవుంది అది ఎలాగైనా మీ కోడలకు చెందినదే దానిపేరనే వుంది అది మీరే అమ్ముకుని డబ్బు చేసుకోండి కాదంటే తరువాత నేను చూస్తాను ఎలాగైనా అన్న ప్రకారం అనుకొన్న డబ్బు మీ చేతికి ఇస్తాను కాదనకండి ఇంతమందిలో పెళ్ళిపీటలమీద గొడవ దేనికి' ఆడపిల్లను కన్న నేరానికి ఆ పిల్ల పెళ్ళి కోసం తన ప్రతి రక్తబిందువును చమటగామార్చిన అభాగ్యజీవి, విజయరామయ్యగారి దీనాతిదీనమైన వేడికోల అది

'ఊహూ! వీల్లేదయ్యా!' మాట ప్రకారం అన్నీ జరిగిపోవాల్సిందే లేకుంటే నాకు మా పెద్ద విరాకు ఇప్పటికి అయినా మించిపోయింది లేదు ఈ క్షణాన పెళ్ళి ఆపుచేయిద్దాం మీకు డబ్బు ఎప్పుడు సర్దుబాటు అయితే, అప్పుడే ఈ పెళ్ళి' కొడుకును కన్న ఆ తండ్రి విజయగర్వంతో చిద్విలాసంగా చూస్తూ అన్నాడు

పందిరి అంతా సందడితో నిండిపోయింది అంతా రకరకాల వ్యాఖ్యానాలతో, కొంతమంది మగపెళ్ళివారిని, కొంతమంది ఆడపెళ్ళివారిని విమర్శించసాగారు

సుధాకర్ 'మావయ్యా!' అంటూ జాలి గొలిపే విధంగా ఏదో చెప్పసాగాడు

పెళ్ళికొడుకు అనంత్ స్థాణువై నుంచుని పోయాడు, ఏమాలోచించాలో అర్థంకాని వాడిలా

చేస్తున్న పూజను ఆపి విభ్రాంతిగా చూస్తున్న జ్యోతి కనులలో ఒక్కసారిగా రోషాగ్ని జ్వాల ఎగసింది ఆడవాళ్ళ సహితం ఈ వినోదాన్ని సిగ్గును, భయాన్ని విడిచి చూడసాగేరు

పెద్దమనుషులు ఎవరో శతవిధాః పెళ్ళికొడుకు తండ్రిని ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నారు

స్వర్ణ ప్రతిమలా కూర్చున్న జ్యోతి చివాలున లేచింది ముందుకు పడిన జడను వెనక్కి విసిరేస్తూ సిగ్గును, అవమానాన్ని వెనక్కి నెట్టివేస్తూ చరచరా వాళ్ళ దగ్గరకు వచ్చింది

'నాన్నా! అన్నయ్యా! అందరూ ఆగండి. ఇహ ఈ పెళ్ళి జరిగేది కల్ల' వీణలాంటి స్వరం ఒక్కసారి కఠినంగా ధ్వనించింది

అసలే పెళ్ళికొడుకు తండ్రిని బ్రతిమాలి పెళ్ళి కానివ్వాలని చూస్తున్న పెద్దమనుషులంతా నిర్ఘాంతపోయారు, జ్యోతి హెచ్చరింపుకు కొంతమందికి మతిపోయినట్లుగ వుంది

తండ్రి కనుబెదిరిస్తున్నా, అన్నగారు అనునయించాలని ప్రయత్నిస్తున్నా పట్టించుకోకుండ, రోషాభిమానాలు కంఠంలో చిందులేస్తుంటే –

'ఇప్పటివరకు నా పెళ్ళికోసం మీరు పడుతున్న అగచాట్లు నాకు తెలుసు తెలిసే మీ అందరి ఆనందం కోసం నోరు మూసుకొని సిద్ధపడ్డాను ఇందులో నా స్వార్థం కూడా జత కలిపాను. ఇప్పుడు ఈ పరిస్థితిలో మీరందరూ వాళ్ళను ఒప్పించి, ఇంకా మీ ఆస్తినంతా ధారపోసి నాకు పెళ్ళి చేస్తే నాకు ఆనందాన్ని ఇవ్వదు అప్పుడు నేను అనుభవించేది అనురాగాల వాలమైన వైవాహిక జీవితం కాదు, కేవలం కోరికల వత్తిడికి లొంగి పశుత్వానికి ఆలవాలమైన జీవితం అవుతుంది అటువంటి సుఖం నా కొద్దు

పెళ్ళి అంటే ఇరువురి అనురాగాల సుధ పంట అంతేకాని ఒకరని యాచించి తీసుకొ దానం కాదు అటువంటి భిక్ష నా కొద్దు. స్థిరంగా, నిర్మలంగా పలుకుతున్న జ్యోతి పలుకు అందర్ని ఆశ్చర్యచకితుల్ని చేయసాగేయి

జ్యోతి చూపులు ఒక్కసారిగా అనంత్ వై తిరిగినాయి ఆ చూపులో అసహ్యం కొట్టవచ్చినట కనిపిస్తోంది

'అనంత్. "ఈనాటి స్త్రీ ప్రగతిపథం" పాటి "స్త్రీ" విలువలు పెంచడానికి చూస్తున్న "వరకట్న" దురాశను గురించి దిగంతాలు వ్యాపి

నరకు ప్రశ్నిస్తోంది దానికి ఈ వ్యవస్థ ఇచ్చే సమాధానం ఎక్కడ? ఇవ్వాదు మన విషయం మాట్లాడుకుందాం. మీరు ఎమ్. ఎ. చదువుకున్నారు. మీతోపాటు నేనూ ఎమ్. ఎ. అయ్యాను. మీరు లెక్చరర్ జాబ్ చేస్తున్నారు. నేను చేస్తున్నా. మీ ఆస్తి కంటే ఎక్కువగానే మావాళ్ళు నాకిస్తామన్నారు. మరి దేనిలో మీరు నాకంటే ఆధిక్యత. స్త్రీ కంటే మగవారు బలిష్ఠులు. కాని ఈనాటి ఆడదానికి ఆత్మవిశ్వాసం మెండు. దాని దృఢత్వం ముందు మీరు దుర్బలురు.

'అనంత్!' జ్యోతి కంఠం క్షణంపాటు చలించింది. మిమ్మల్ని ప్రేమించిన నేరానికి కొద్దికాలంపాటు నాలో గాయం రేగుతూనే ఉంటుంది. ఇదుగో...'

నుదుటిని బాసికం తీసి, అతనివైపు విసిరేస్తూ నడిగా వెనుతిరిగింది, వెళ్ళడానికి —

ఇంతలో సుభద్రమ్మగారు ఫిట్ వచ్చి పడిపోయారని వార్త. అందరూ కంగారుగా అటు పరుగులెత్తారు.

సుభద్రమ్మగారికి స్పృహ తెలిసిన తరువాత శోకం కట్టలు తెంచుకొన్నది. మౌనిలా గాంభీర్యంతో, ఆలోచనలతో అనంత్ జ్యోతివంక చూపు నిలిపాడు.

"జ్యోతి !"

అతని పిలుపుకు తిరస్కారంగా అతనివంక చూస్తూ అంది జ్యోతి —

'ఇహ ఈ జ్యోతితో నీకేం పని? చూశావుగా వెళ్ళు జ్యోతి ఎప్పుడూ వెలుగుతూనే వుంటుంది. దానికి నీ, నా అనే భేదం లేదు' విస, విసా అక్కడి నుంచి కదలబోయింది

'జ్యోతి! దీపానికి ప్రమిద అవసరం ఎంతైనా వుంటుంది నేను ప్రమిదను. కాదనకు. నాన్నగారు చేసిన పనికి చాలా సిగ్గు పడుతున్నాను. నిన్ను నేను విడవగలనా?

ఈ హఠాత్తు ధోరణికి అంతుచిక్కక, ఎలా చెప్పాలో తెలియక ఆగిపోయాను అంతే.'

అనంత్ గొంతు మృదుమధురంగా పలకసాగింది.

'మావయ్యా! క్షమించండి. బావా! ఏర్పాట్లన్నీ చూడండి'

అనంత్ చూపు తండ్రిని తాకింది. ఆ చూపులో పీడని పట్టుదల, నిశ్చయం కనిపిస్తుంటే కుమారుడి మనసు తెలిసిన ఆ తండ్రి మిన్నకుండిపోయాడు మరలా పందిట్లో ఆనందోత్సాహం నిండుకున్నది

జ్యోతి మౌనానికి భయపడుతూ తల్లి, తండ్రి, అన్నగారు, వదినగారు చేరి అర్థింపుగా అడుగుతుంటే సమాధానం చెప్పలేని దానిలా నిలుచుండిపోయింది

అనంత్ జ్యోతిని సమీపించాడు 'జ్యోతి! జరిగిన దానికి ఎన్నిసార్లయినా క్షమార్పణ కోరుకుంటాను ఊఁ! సమ్మతమేనా?'

అతని మాటల్లోని లాలనకు కరిగిపోతూ, కనులలో మధురోహలు సిగ్గుచోటు చేసుకుంటుంటే తల దించుకున్నది జ్యోతి

వృక్షోపరిభాగానికంటూ ఎగసి అల్లుకున్న పూలత, ఈ వహిశా జ్యోతిని చూసి కిలకిలా నవ్వింది వెన్నెల ధారలలో, కళ్యాణ సందడిలో ★



సినిమా విశేషాలు — జి.వి.జి.

సెన్సార్ చేయబడిన చిత్రాలు

ఈ సంవత్సరం జనవరి నుంచి నవంబర్ 17 వరకు 131 తెలుగు, 124 తమిళం, 81 మలయాళం, 59 కన్నడ చిత్రాలు సెన్సార్ చేయబడ్డాయి

చరిత చిత్రవారి చిత్రాలు

"రెండు చిత్రాలు ప్లాన్ చేశాం,' అన్నారు నిర్మాత తమ్మారెడ్డి వి కె ఈ రెండు చిత్రాలకూ కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సత్యానంద్, వేటూరి, జె వి రాఘవులు, పి చెంగయ్య, ఆదుర్తి హరనాథ్ వారి వారి శాఖలు నిర్వహిస్తారు ఫిబ్రవరిలో మొదలయ్యే చిత్రంలో మురళీమోహన్, చిరంజీవి నాయకులు జూన్—జూలై మాసాల్లో సెట్స్‌కు వెళ్ళే "మాయగాడు"లో చిరంజీవి సరసన నలుగురు నాయికలు ఎన్నుకోబడతారని తమ్మారెడ్డి భరద్వాజ విశదీకరించారు

ఆదిపరాశక్తి ఫిలిమ్స్

"డిసెంబర్‌లోనే పాటలు రికార్డు చేసి, షూటింగ్ కూడా ప్రారంభించాలనుకుంటున్నాం," అన్నారు నందినీ ఫిలిమ్స్ జి వి రామసుబ్బయ్య. ఆర్ జి గోప్ కథ, స్క్రీన్‌ప్లే, కూర్పు, దర్శకత్వంలో ఓ బాబూరావు, ఓ వి లక్ష్మమ్మ ఈ చిత్ర నిర్మాతలు నూతన నటీనటులను పరిచయం చేస్తున్నట్లు రామసుబ్బయ్య తెలిపారు

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో గోపికృష్ణా మూవీస్ కొత్త చిత్రం

హీరో కృష్ణంరాజు సమర్పించే చిత్రం నూతన వత్సరారంభంలో మొదలెట్టబడుతుందని ఆయన సోదరుడు, నిర్మాత యు. సూర్యనారాయణరాజు చెప్పారు.



'పులిబిడ్డ'లో ఒక దృశ్యం

సినిమా

చిత్రసాహితి కొత్తనీరు

"కొత్తనీరు చిత్రం షూటింగ్ పూర్తయింది నవంబర్ 29న రీరికార్డింగ్ కూడా మొదలెట్టాం డిసెంబర్‌లో విడుదల చేయబోతున్నాం," అన్నారు దర్శక నిర్మాత కె ఎస్ ప్రకాశరావు ఆయన ఇంకా ఇలా అన్నారు "ఒక చిన్న మార్పుకు సంఘర్షణ తప్పదనే విషయాన్ని ప్రస్ఫుటం చేసే కథావస్తువే 'కొత్తనీరు' మార్పు — రెండువైపులా పదునున్న కత్తి మార్పు తెచ్చేవాళ్ళూ మార్పుకు గురయ్యేవాళ్ళూ తాత్కాలికంగ గాయపడక తప్పదు; కొందరు బలికాక మానరు మార్పు 'కొత్తనీరు'లా వాగై, వరదై వస్తుంది ఆ దూకుడులో చెత్తా చెదారం, చెట్టూ చేమతోపాటు అమాయక జీవాలు కూడా కొట్టుకుపోతాయి ఎక్కడో పల్లెసీమలో నాగరికత కుడి కాలు పెట్టినా, ఎడం కాలు పెట్టినా తేడా రాదు అలజడీ, సంచలనం చెరగని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి అలాంటి సంఘర్షణల ప్రతిరూపమే 'కొత్తనీరు' ఆనాడు దుష్ట సాంప్రదాయం, అమానుషాచారం అయిన సతీ సహగమనాన్ని అంతమొందించడానికి రాజారామ్మోహన్‌రాయ్ అనేక కష్టాలను ఎదుర్కొన్నారు వితంతు పునర్వివాహాల ప్రచారం చేసి ప్రోత్సహించినందుకు కందుకూరి వీరేశలింగం పంతులు ప్రాణ గండానికి చేరువగా వెళ్ళి, కాస్తలో తప్పించుకున్నారు. నిన్నటి మార్పు నేటి ఆచారం. ఇదే చరిత్ర మార్పుకు ప్రతీక 'కొత్తనీరు'. ఈ చిత్రంలో పాత్రలన్నీ ప్రత్యేకమైన అలవాట్లు, సంఘర్షణలకు లోనవుతాయి. అలాంటి పాత్రల చిత్రీకరణ చేస్తున్నప్పుడు డైరెక్టర్‌గా నేనెంతో ఆనందాన్ని పొందాను ఈ కథకు మూలం ప్రఖ్యాత కన్నడ రచయిత శ్రీకృష్ణ ఆలనహళ్ళి నవల కన్నడ చిత్రం కర్ణాటకలో విజయ విహారం చేసింది 'రోజాపూ రవిక్కైక్కారి'గా తమిళంలోనూ తయారై, విజయోత్సవాలు జరుపుకుంది. సంఘర్షణల ప్రతిరూపమైన 'కొత్తనీరు' చిత్ర కథకు అనువుగా ఉన్న చిత్తూరు జిల్లాలోని ఉప్పిరెడ్డిపాలెంలో చిత్రీకరణ జరిపాం" ఈ చిత్రంలో తెరముందు — చంద్రమోహన్, దీప, మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, కాకరాల, ముక్కామల, సత్తిబాబు, తిరుపతి మాధవయ్య, జయవాణి, స్వర్ణ, ఫణి, మీనాదేవి, భవాని తెర వెనుక — ఆరుద్ర, హరి, రమేష్ నాయుడు, నవకాంత్, కోటగిరి గోపాలరావు, మోహన్ కృషి చేశారు



'సంసారం — సంతానం'లో జయసుధ



పులిబిడ్డలో ప్రేమకు పర్యవసానం!

పుస్తకాల కొట్టు క్యాష్ కౌంటర్ దగ్గర కుమార్ (కృష్ణంరాజు) కూర్చొని ఉన్నాడు — చేతిలో కొన్ని పుస్తకాలతో మాల (శ్రీదేవి) వస్తూ, "ఏమండీ!" అంది

తల వంచుకుని ఏదో రాసుకుంటూన్న కుమార్ ఉలక లేదు, పలకలేదు మాల వయ్యారంగా "చంటిబాబూ!" అని పిలిచింది

కుమార్ చివాలున తల ఎత్తాడు "ఏయ్! మీకింకా ఆ పొగరు తగ్గలేదు ఊఁ మీకేం కావాలి?"

"ఈపుస్తకాలకి బిల్లు నేనే ఓడిపోయాను," అని మాల అనేసరికి కుమార్ ముఖం వికసించింది. ఆశగా "ఆఁ!" అన్నాడు

"పుస్తకం పేరండీ," అంటూ మాల 'నేనే ఓడిపోయాను' అనే నవలను చూపించింది.

"ఇక ఆలస్యం ఎందుకు?"

"అయితే, ఏం చేద్దాం? ఓహో! పుస్తకం పేరా?"

"ముద్దుకి ముహూర్తం"

"అనవసరం"

మాల 'ముద్దుకి ముహూర్తం' అనే పుస్తకాన్ని తీసి చూపించింది

"ఓహో!" అంటూ కుమార్ ఖిన్నవదనంతో బిల్లు రాయసాగాడు.

"ప్రేమకు పర్యవసానం."

కుమార్ తలెత్తి చూశాడు. మాల ఆ



'గురు శిష్యులు'లో ఏ ఎన్ ఆర్., కృష్ణ

పుస్తకాన్నీ చూపించింది కుమార్ నాలుగాకులు ఎక్కువే చదివాడు అంచేత బీరువాలోంచి "పెళ్ళి" అనే పుస్తకం తీసి చూపించాడు ఇద్దరు నవ్వుకున్నారు. ఊహాలోకాల్లో తేలిపోసాగారు చివరికి ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకుంటూండగా నవలల కోసం వచ్చిన కొందరు అమ్మాయిలు చుట్టూ చేరారు, కిలకిలా నవ్వారు. అప్పటికి గాని మాల, కుమార్‌లు ఈ లోకంలోనికి వచ్చి పడలేదు

తేరుకున్న కుమార్ తడబడుతూ, "ఓహో! మీరంతా పుస్తకాల కోసం వచ్చారా? ఏం లేదు. పాపం — ఈ అమ్మాయి కంట్లో ఏదో నలుసు పడిందట అందుకని. మీకేం కావాలి?" అన్నాడు

"ఆ అమ్మాయికి ఇచ్చిందే," అందో యువతి కొంటెగా చూస్తూ

"ఆఁ!" అదిరిపడ్డాడు కుమార్

"బిల్లండీ," అందా అమ్మాయి చిలిపిగా నవ్వుతూ

"ఓహో! బిల్లా!" అని కుమార్ అనేసరికి ఆ యువతులందరూ నవ్వారు

చిత్రీకరణ జరిగాక "మధ్యలో నాయకా నాయకులిద్దరూ ఊహాలోకాల్లో తేలిపోయే డ్రీమ్ సాంగ్‌ను ఇదివరకే షూట్ చేశాం," అన్నారు డైరెక్టర్ వి మధుసూదనరావు

నాదు శేషగిరిరావు నిర్మించిన హేరంబ చిత్ర మందిర్ వారి "పులిబిడ్డ"లో సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, జానకి, అంజలీదేవి, అర్జాజనార్దన రావు తక్కిన పాత్రధారులు డి వి నరసరాజు సంభాషణలు, చక్రవర్తి సంగీతం, ఆత్రేయ—వేటూరి గీతాలు, వి ఎస్ ఆర్ స్వామి ఛాయ తతిమ్మా ఆకర్షణలు

'పండంటి జీవితం'లో శోభన్‌బాబు, సుజాత




అద్వితీయ


ఒక్క విమల్ మాత్రమే ప్రతి ఏడాది మీకు
అసామాన్య సూటింగ్స్‌ను సమర్పిస్తుంది.
అదే వరుసలో ఈ ఏడు కూడా ఎన్నో కొత్త రకాలు.
విమల్‌వారి విశిష్ట ఉత్పాదన
ఎస్‌క్లూజివ్ సూట్‌లెంగ్త్స్
మరపురాని మధుర క్షణాలకోసం
ప్రత్యేకంగా తయారుచేయబడెనువి.
సూటింగ్స్‌లో ఎన్నో ఉన్నత
ప్రమాణాలు నెలకొల్పిన విమల్
సూటింగ్స్‌వారి అసామాన్య సృష్టి.
సూటింగ్స్
భారత దేశంలోని అత్యంత ఆధునికమైన టెక్స్‌టైల్
మిల్లు వారి ఉత్పాదన.



'సంగీత'లో చాట్ల శ్రీరాములు, ఈశ్వరరావు, నారాయణమూర్తి, అత్తిలి లక్ష్మి

ఆశాజ్యోతికి నిరాశే గతి!

జ్యోతి (సుజాత) ఇంటికి భుజంగం (రావు గోపాలరావు), నారాయణ(పి.ఎల్. నారాయణ), బుట్టలతో నలుగురు పనివాళ్ళు వచ్చారు. రాము (శ్రీధర్) "ఏమిటివన్నీ?" అన్నాడు.

నారాయణ గొంతు సవరించుకొని, "ధర్మ ప్రభువులైన భుజంగంబాబుగారు మీకే ఊళ్ళో ఉన్న పలుకుబడిని గమనించి, మీ చెల్లిని తనకిచ్చి పెళ్ళి చెయ్యమని అడిగి, ప్రధానం జరిపించడానికి పంపేశారు, బాబూ!" అన్నాడు.

రాముకి కోపం ఆగింది కాదు. "మా చెల్లిని ఈయనకిచ్చి పెళ్ళి చెయ్యాలా? ఆ మాట అడగటానికి నీకూ, నీ ధర్మప్రభువుకీ సిగ్గులా లేదయ్యా?...ఏమయ్యా, పెళ్ళికొడుకువా నువ్వు?"

"వామ్మో, వాయ్యో! ఏంటే, నేను వయసు మళ్ళినోడినా? చూడు, భామ్మరిదీ! బావిలో కప్పలా పల్లెటూళ్ళో పడున్నోడివి — నీకు లోకం పోకడ తెలీదు, బామ్మర్దీ! అమెరికా అని ఓ ఊరుంది. అది ఎంతుంటదో తెల్సా? మన మద్రాసంతుంటది. ఆ ఊళ్ళో కుర్రాడికి పదో ఏట అన్నప్రాసన, అచ్చరాభ్యాసం సేస్తారు. నలబయ్యో ఏట పెళ్లి సేస్తారు తెల్సా? ఇదే గనక అమెరికా అయితే — సరిగ్గా నాకిప్పుడు పెళ్ళీడు. అసలు నా వయసెంతనుకుంటున్నావయ్యా? ఏదీ — సూపించు. ఒక్క ఎంట్రుక తెల్లబడిందా? ఒక్క పన్ను కదిలిందా?" ఆయాసపడుతూ చెప్పాడు భుజంగం.

"పొండిక్కణ్ణించి. ముసలోడికి పెళ్ళివాడ్ని కట్టుకునే ఖర్మ నా చెల్లికి పట్టలేదు ... ఇంకోసారి మా చెల్లిని చేసుకుంటానన్నావో — ఇట్నించి ఇంటికి చేరుకోవు. కాళ్ళూ చేతులూ విరిగి ఆస్పత్రికి చేరుకుంటావ్ — జాగ్రత్త! పొండి!" రాము గర్జించాడు.

బయటనించి ఈ మాటలు విన్న రంగయ్య (మిక్కిలినేని) లోపలికి వస్తూ, "బాబూ! మా వాడికి ఆవేశమే తప్ప ఆలోచనలేదు, బాబూ! ఇదివరకు అనుకున్న ప్రకారం మా జ్యోతి మీది. ఇది ఖాయం," అని భుజంగంతో విన్నవించుకున్నాడు.

రాము పాదాల కింద భూమి కంపించిపోయి నట్లయింది. తలుపు చాటున నిలబడి దిగాలుగా చూస్తున్న జ్యోతి దగ్గరికి వెళ్లి, "ఏమిటమ్మా చూస్తున్నావ్? డబ్బు ఆడించే ఇంత నాటకాన్ని చూస్తున్నావా? పచ్చనోట్లు వెదజల్లి, పచ్చటి నీ భవిష్యత్తుని నాశనం చేస్తున్న రాక్షసుడ్ని చూస్తున్నావా? అడుగమ్మా! రోజూ నువ్వు పూజలు చేసే నీ దేవుడ్ని అడుగు, హారతు లందుకునే హక్కేకాదు; అవసరంలో ఆదుకునే బాధ్యతా ఉందని చెప్పాయనకు," ఆవేశంతో అంటూ అక్కడ్నించి వెళ్లిపోయాడు.

టి. ఎల్. వి. ప్రసాద్ సమర్పించే అనిల్ ప్రొడక్షన్స్ "ఆశాజ్యోతి" చిత్రంలో మురళీమోహన్,

'లక్ష్మీనారాయణ వైభవం'లో లత, కుమారి



శరత్‌బాబు, జగ్గయ్య, బాలకృష్ణ, నిర్మల, టి. జి. కమల, మాస్టర్ తాతినేని, సత్యప్రకాష్ ఇతర పాత్రధారులు. జంధ్యాల, రమేష్‌నాయుడు, వేటూరి, సి. నారాయణరెడ్డి, విన్సెంట్, తోట, కణ్ణన్, ఐ. కృష్ణమూర్తి, కృష్ణాజీ, యు. ఎస్. వి. పాణి తెరవెనుక కృషి చేస్తున్నారు. దర్శక నిర్మాత : తాతినేని ప్రకాశరావు. వీరి మనుమడు చి॥ మురళి ఈ చిత్రంలో సుజాత కొడుకుగా అందర్నీ ఆశ్చర్యపరచేలా అత్యద్భుతంగా నటించాడు. "పెద్దయితే, గొప్ప ఆర్టిస్ట్ అవుతాడేమోన"ని అంటే — ప్రకాశరావుగారు "ఈ పిక్చర్‌కి మాత్రమే ఈ బాబు ఆక్టింగ్ పరిమితం. అసలీ అబ్బాయిచేత ఈ వేషం వేయించాలని మేం అనుకోలేదు. అంతకు ముందు ఎన్నుకున్న కుర్రవాడు భయ పడడంతో, ఈ బాబు తనే చేస్తానన్నాడు. చూద్దామనిపించింది. లోగడ ఎన్నో చిత్రాల్లో చేసిన అనుభవం ఉన్నవాడిలా నటించేసరికి బాబునే ఓ — కే చేశాం," అన్నారు.

డిసెంబర్ 26న
దేవుడు మావయ్య

"సెన్సార్ వారు క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చారు," అంది విజయలలిత. ఈమె కె. వాసు దర్శకత్వంలో సమర్పించే రాజా ఆర్ట్ ఎంటర్‌ప్రైసెస్ "దేవుడు మావయ్య" చిత్రంలో శోభన్‌బాబు, వాణిశ్రీ, శ్రీధర్, విజయలలిత, అల్లు రామలింగయ్య, పద్మనాభం, త్యాగరాజు, మాలి, మాడా, ఛాయాదేవి, ఇంద్రాణి, గెస్టులుగా జగ్గయ్య, సావిత్రి, హరిబాబు, రమణమూర్తి పాల్గొన్నారు. సత్యానంద్, చక్రవర్తి, కె.ఎస్. ప్రకాష్, కొండపనేని రామలింగేశ్వరరావు, రవి, అనిల్‌కుమార్, రాంబాబు ప్రభృత సాంకేతిక వర్గంతో జి. రాజేంద్రప్రసాద్ సారథ్యంలో తయారైంది. "దాసరి నారాయణరావుగారి సహకారంతో డిసెంబర్ 26న విడుదల చేయగలుగుతున్నాం," అని నిర్మాతలు డి. వెంకటామయ్య, త్రినాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



'శ్రీవారి ముచ్చట్లు'లో జయసుధ, అక్కినేని, జయప్రద

సినిమా

రిజిష్టర్ చేయబడిన చిత్రాల పేర్లు

ఆదిశక్తి చిత్ర "చూడ చక్కనోడు", శ్రీ వినాయకస్వామి ఆర్ట్ పిక్చర్స్ "రాధికా కిరణ్", శ్రీ బసవపూర్ణ పిక్చర్స్ వారి 1. "సమాజం మారుతోంది". 2. "కను విప్పు". 3. "జయమాలిని". 4. "నివురు గప్పిన నిప్పులు". 5. "రాణి జరధం", శ్రీ కళామందిర్ వారి 1. "చిట్టిగాడు" 2. "మగాడికి మొగుడు", ప్రభుచిత్ర "అమృతరాగం", విజయభారతి ఫిలిమ్స్ "జయప్రద" వాహినీ ఆర్ట్ క్రియేషన్స్ "భారత నారీ జోహార్", కవిరత్న మూవీస్ "రావోయి బంగారు మామ", భానోదయ ఫిలిమ్స్ "దేవుని రూపాలు", చిన్నికృష్ణ మూవీస్ "జగ్గు", ప్రభు చిత్ర ఇంటర్నేషనల్ "రాగరంజని", సత్యం కంబైన్స్ "చిరంజీవి", చంద్ర ఫిలిం ప్రొడక్షన్స్ "మేనరికం", శ్రీ రమణ చిత్ర "పానకాలు — పర్వతాలు", గురుదాస్ ఆర్ట్స్ "భవాని", సత్య మాత సినీ క్రియేషన్స్ "ప్రేమాలయం".






'తాళికోడి కూసింది'లో మాధవి



కావేరీ నదీ తీరంలో త్యాగయ్య!

భక్తి సందేశపూరితంగా ఎస్. కృష్ణంరాజు అంతర్జాతీయ స్థాయిలో నిర్మించే నవత సినీ ఆర్ట్స్ "త్యాగయ్య" చిత్రానికి డిసెంబర్ 10న తంజావూరు జిల్లాలోని తిరువాయూరులో శ్రీ డి. వి. ఎస్. రాజు, శ్రీ ఎం. ఎస్. రెడ్డి ప్రభృత ప్రముఖుల ఆశీస్సులతో శాస్త్రోక్తంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ గ్రామం తంజావూరుకు 34 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడి 'త్యాగరాజస్వామి ఆలయం' ఆలనాటి శిల్ప చాతుర్యానికి నిదర్శనం. 13 నుంచి 18 వరకు అక్కడికి 15 కి. మీ. దూరంలో ఉన్న త్యాగయ్య సమాధివద్ద, పవిత్ర పంచనదీశ్వరుల ఆలయంలో ఆ యుగకర్త జీవితంలోని రసవత్తరమైన ఘట్టాలను డైరెక్టర్ బాపు చిత్రీకరించారు. కుంబేటా అనేచోట కావేరి రెండు పాయలుగా చీలుతుంది. ఒకదాని పేరు 'పై ఆనకట్టు'. మరొదానిపేరు 'దిగువ ఆనకట్టు'. మధ్య ద్వీపంగా ఉన్నచోట దాదాపు లక్ష రూపాయల వ్యయంతో శిల్ప దర్శకుడు భాస్కరరాజు ఎంతో కళావిలసితంగా త్యాగరాజస్వామి గృహం సెట్‌ను రూపొందించారు. ఇక్కడ 19 నుంచి 30 వరకు చిత్రీకరణ జరుగుతుందని నిర్వహణ బాధ్యతలు చూసే టి. ఎం. సంతానం చెప్పారు. తంజావూరులోని బృహదీశ్వరాలయం శిఖరం ఎత్తు 260 అడుగులు. దానిమీద 13 అడుగుల కలశం. ఆ కలశంమీద 14 అడుగుల ఎత్తులో ఓ దీపస్తంభం ఉంది. లేపాక్షిలోని నంది, కర్నాటకంలోని నంది తర్వాత మూడవ స్థానం తంజావూరు ఆలయంలోని నందిది. ఈ ఊళ్ళో ఏ భవనం కూడా ఆ ఆలయానికి మించిన ఎత్తులో నిర్మిస్తే వినాశకరమని ఈ ప్రాంతీయుల విశ్వాసం. తొలి షెడ్యూల్‌లోనే ఈ వాగ్గేయకారుని కీర్తనలు నలభైకి పైగా చిత్రీకరించబడతాయని రచయిత ముళ్ళపూడి వెంకటరమణ తెలియజేశారు. మహాదేవన్ సంగీతంలో బాలు పాడిన కమ్మని కీర్తనలు కొన్నింటిని నిర్మాత పుత్రుడు ఎస్. అచ్యుతరామరాజు పాత్రికేయులకు వినిపించారు. జె. వి. సోమయాజులు, కె. ఆర్. విజయ, సంగీత, రావుగోపాలరావు, శ్రీధర్, రాంబాబు ప్రభృతులు పాల్గొనే ఈ చిత్రానికి బాబా ఆజ్మీ ఛాయ, మందపాటి రామచంద్రయ్య కూర్పు, కె. వి. రావు సహకార దర్శకత్వం ఇతర హంగులు.

[42వ పేజీ చూడండి]



22

లారీ అడుగు భాగం నించి బయటపడ్డాడు.

ముఖానికీ బట్టలకీ ఆయిల్ మరకలు అంటుకున్నాయి చేతిలోనున్న రెంచీని పక్కకు విసిరి, డ్రయివింగ్ సీట్లో కూర్చొని ఇంజన్ స్టార్ట్ చేసేడు — ఇంజను ఒకటి రెండుసార్లు గుర్రు గుర్రుమని తరవాత అందుకుంది ఇంజను రెయిజ్ చేసేద్దు రేసింగ్ చేసేడు తగ్గించేడు — డ్రయివర్ సీట్లోంచి దిగేడు —

ఓ మూలని ఎంబేసిడర్ కారు ఇంజన్‌తో ఇద్దరు కుర్రాళ్లు కుస్తీ పడుతున్నారు — అక్కడికి వెళ్లి వారి పని గమనించి, "అలా కాదురా కంటూ! ముందా ఫ్యూయల్ పంపివ్వు! అది చెక్ చెయ్యి ముందు!" అన్నాడు

"ఏటో గురూ! ఇయాళ రేవూ అన్నీ నాసిరకం బళ్లు తప్ప" అంటూ బోనట్‌లోకి తల దూర్చేడు పొడుగు కుర్రాడు

ఇంకో మూల రెండు మోటార్ సైకిళ్లకి రిపేర్ జరుగుతోంది అక్కడికి వెళ్లి, ఆ పని ఎంతవరకూ వచ్చిందో గమనించేడు —

ఆ పనులన్నీ అయ్యాక కాని ఈ లోకంలో పడి చుట్టూ ఉన్న పరిసరాలని గమనించలేదు — గమనించాక గతుక్కుమన్నాడు! గుండె ఆగినంత పనయింది! రక్తం నరాల్లో విద్యుత్తులా ప్రవహించింది

ఎదురుగా చిరునవ్వుతో చిద్విలాసంగా అతన్ని గమనిస్తూ!

(గత సంచిక తరువాయి)

"చంపా! ఎంతసేపయింది వచ్చి? పనిలో పడి నిన్ను చూణ్ణేలేదు!" తన ముఖానికున్న ఆయిల్ మరకలని కాటన్‌వేస్ట్‌తో తుడుచుకుంటూ అన్నాడు

"ఓసారి అద్దం చూసుకో! సరిగ్గా కొండముచ్చులా ఉన్నావు!" నవ్వుని ఆపుకోలేక పోయింది

"నీలా పొడరూ, స్నో రాసుకుంటే నా పని అయినట్టే! కాలేజొదిలిపెట్టేరా యింత వేగం?"

"ఆఖరి రెండు పీరియడ్లూ సెలవయి పోయింది హిస్టరీ లెక్చరర్‌కి జ్వరం ఎకనమిక్స్ లెక్చరర్‌కి పళ్లనలుపు!"

"ఎవరన్నా దవడ పగలకొట్టేరా?" చంపాని అడగ్గా ఆమె పకపకా నవ్వింది. "పోనీ రెండు గంటలు సెలవు! వెరీగుడ్! ఒరి సులేమాన్! ఆ ముసలి బండిని ఒగ్గేసిలారా! రామో హొటల్‌కెళ్లి రేన్జెప్పినానని చెప్పి స్పెషల్ మసాలా బట్టర్‌తో రెండూ"

"నాకేం వద్దు! జస్ట్ ఎలాగున్నావో చూసి పోదామని వచ్చేను!" కదుపులో నకనకలాడుతున్నా మొహమాటపడిపోయింది

"అలా మొహమాట పడిపోకు! రావడంవరకే ని పూచీ వచ్చేక నీకు సకల మర్యాదలూ చేసి పంపడం నా పూచీ!" అన్నాడతడు

"ఇంకేటి తేవాల గురూ!" పదిహేనేళ్ల సులేమాన్ అడిగేడు

"రెండు స్వీట్లొట్టుకరా! రెండు బ్రూ కాపీ ఒట్టుకరా ముందు దోసెలకి టైమవుద్దికదా?"

"అట్టనే గురూ — ఏ స్వీటు తెవ్వాల?"

"నీకేదిష్టమయితే అదొట్టుకరా!"

"నాను తింటానేటి గురూ? అమ్మగోరికేదిష్టమో నాకెట్టా తెలుస్తది?"

"గులాబ్‌జామ్ తీసుకరా!"

సులేమాన్ మానెజిడ్డు నిక్కరుకి తన మసి చెయ్యి రాసి తుడుచుకొని, కళ్లలో పడుతున్న జుత్తుని తల ఎగరేసి వెనక్కిపోయేటట్లు చేసి, మరోసారి చంపకేసి సాదరపూర్వకంగా చూసి హోటల్‌కేసి నడిచేడు

సులేమాన్ వెళ్లేక ఒక పాత కుర్చీబిలు ముందు రెండు కుర్ర స్టూళ్లు వేసి అన్నాడు అప్పారావు — "కూర్చో చంపా! నువ్వు వర్క్‌షాపు కొచ్చి చాలా రోజులయిపోయింది! అప్పుడప్పుడు కనిపిస్తూ ఉండు!"

చంప నవ్వుని ఆపుకుంటూ అంది, "నువ్వు నాకు రోజూ కనిపిస్తూనే ఉన్నావ్!"

స్పందన

మంథా వెంకట రమణారావు

''ఎలా ?''

''ఏమిటి ఎలా ? అదుగో అదేకదా రోడ్డు? దానిమీంచేకదా నేను రోజూ కాలేజీకి వెళ్లడం, రావడం ? జీపు రిపేర్ చేస్తూనో, కారు రిపేర్ చేస్తూనో కనిపిస్తూ ఉంటావు ..''

అప్పారావు నవ్వేడు ''నీకు చలాకీతనం ఎక్కువయిపోయింది చంపా !''

''అంటే ఎన్నబద్దాలకోరు నంటావు ?''

''చలాకీ మనిషివన్నాను !''

''అవ్వ పేరే ముసలమ్మ !''

''కాదండీ ! అమ్మాయి పేరే చంపాకుమారి!'' అప్పారావు ఆమె జడ లాగుదామనుకొని తమాయించు కున్నాడు — అంత చొరవ ఎప్పుడూ చెయ్యలేదు — చంప ఏమీ అనుకోపోవచ్చు, కాని చూసినవాళ్ళు వెంటనే ఎన్ని కథలన్నా కల్పిస్తారు. ఆమె ఎక్కడా తనెక్కడా ? కులాలు వేరు తాహతు వేరు. తన ఒకప్పటి క్లాసుమేటన్న అభిమానం కొద్దీ అప్పుడప్పుడు వస్తుంది కాని

''పనివాళ్లని పెట్టుకోరాదూ ? ఎప్పుడూ కారు కిందో లారీ కిందో !''

''కాని ఈ వోనర్లే ఒప్పుకోరు నా చెయ్యి పడాలంటారు ఇంజన్‌మీద !''

''ఏం గొప్ప ! నీ వంటి మెకానిక్కు లేడంటావ్ ?''

''మన చెయ్యి పడ్డదంటే బండి ..! సరే ఆ మోటు సామెతలు నీ కాడెందుకులే !''

''కాళిదాసు మహాకవి వాడిన ఉపమానాలు సంస్కృతంలోంచి తెలుగులో తెలుగు మాష్టారు క్లాసులో బోధపరిచినప్పుడు మోటుగా అనిపించేవి కదూ ? చెప్పు వింటాను నీ మోటు కవిత్వం !''

''ముసలోడి పెంపల్ని పడుచుది తాగ్గానే ఆడి కెక్కడ్లేని ఉషారూ పుట్టుకొచ్చేసి ఒయసున్నోడయి పోయినట్టు !''

చంప పకపకా నవ్వింది ''నువ్వు షేక్స్పియర్‌వి !''

''ఎవడాడు ?''

జరిగిన కథ-ర · చంప నాన్న కాశీపతి చాలీ చాలని జీతంతో ఆ ఇంటని అలానే నెట్టుకొస్తున్నాడు మధ్య తరగతి కుటుంబంలోఉండే చికాకులు, సమస్యలు ఆ ఇంట్లోనూ వున్నాయి చంప నాన్నమ్మకి వోపిక ఉన్నంత కాలమూ చాకిరీ చేయించుకొన్న కొడుకులూ, కూతుళ్ళూ ఆమెకు వోపిక తగ్గడంతో ఆమెను పోషించటానికి వంతులుపడ్డారు చంప మామ అవధానివల్ల నాన్నకి ఏర్పడ్డ చిలుముగొట్టం అలవాటుతో అమ్మా, నాన్నల మధ్య వాదోపవాదాలు చెలరేగేవి చంప అన్న రామంని కాలెజీలో చేర్పడానికి అమ్మ గాజులు అమ్మక తప్పలేదు ఖర్చుల పెరగడంతో నాన్న సిగిరెట్లు మానివేయగా చంప బాధ పడుతుంది గతంలో తన కంపాస్ బాక్స్ దొంగిలించిన అప్పారావ్‌ని తన పుట్టినరోజు అని చెప్పి తన ఇంటికి నాన్న చెప్పగా ఆహ్వానిస్తుంది చంప అతను వెళ్ళింతర్వాత అలా దొంగిలించడం అతని తప్పు కాదని ఆ విషయంమీద ఓ లెక్చర్ ఇచ్చాడు నాన్న గీతత్త అంటే రామానికి ఓ ప్రత్యేకమైన అభిమానం ఆమెకు అన్నీ వున్నా పిల్లలులేరు నాన్న చెయ్యి చూసి నీకు ఇద్దరు పిల్లలున్నారని చెప్పగా, ఆమె ముఖం వికసించేది శ్రీనుమీద ప్రేమ కురిపించే చిన్నాన్న పార్వతీపురంలో ఉన్న ఇల్లు అమ్మేసి తన భాగం డబ్బు తనకు పంపమని ఉత్తరం వ్రాస్తాడు నాన్నకు అమ్మ ఆలోచించి ఆ ఇల్లుఅమ్మటానికే నిశ్చయించుకొంటుంది నాన్నతో సంప్రదించినమీదట అనుకోకుండా అనేకమైన ఖర్చులు నెత్తినపడడంతో ఇల్లుఅమ్మగా వచ్చిన తనవాటా మొత్తం ఖర్చయిపోతుంది. ఈలోగ చంపాపెద్దమనిషయికూర్చుంటుంది రామంని వైజాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పిస్తాడు నాన్న, బంధువుల స్నేహితుల సలహా ప్రకారం చంపా కాలేజీలో చేరుతుంది తాము చేసుకున్న పెళ్లి ఒప్పందం ప్రకారం లాయర్ ప్రకాశరావు శ్రీనుని మెడికల్ కాలేజీలో చేరేట్లు చేస్తాడు రామం, లిల్లీలు ప్రేమించుకొంటుంటారు.

''ఓ ఇంగ్లీషు కవిలే !''

ఇంతలో సులేమాన్ కాఫీ తీసుకవచ్చేడు — దోసెల కోసం వెళ్లేడు కాఫీ టేబుల్‌మీద ఉంచి

''కాఫీ తాగు !''

''థాంక్స్ !''

''ఇదుగో ! ఈ థాంక్సూ, గీంక్సూ యిందగ్గిరింకనమోక ! అప్పారావ్ ! నాకది కావాల. యిది కావాల అని డయినుండు రాణీలా అడిగి పుచ్చుకునే యిది నీకుంది !'' కాఫీని సిప్‌చేస్తూ ఆమె కళ్లలోకి స్నేహపూర్వకంగా చూస్తూ అన్నాడు

ఆ మాటలకి చంపా ఎంతో ఆనందించింది — ''మరోసారి థాంక్స్ అప్పారావ్ ! సరేగాని నీ సంగతి చెప్పు !''


''చెప్పడానికేముంది ? చూస్తూనే ఉన్నావ్‌గా? కారులూ, ట్రక్కులూ మరామత్తు. యింజన్ ఓవరాలింగు మోటర్‌సైకిళ్లు రిపేరు ఏదో గడిచిపోతంది ! సంసారం బరువు యెక్కువయింది గదా ?''

అప్పారావు తండ్రికి పక్షవాతం వచ్చింది రెండేళ్ల క్రితం కుడి పేవంతా చేతనం లేకుండా అయి పోయింది. డాక్టర్ల కింద చాలా ఖర్చయింది కొంచెం నయం అయింది కాని సరి ఏ పని చెయ్యడానికి పనికి రాకండా అయిపోయేడు

ఒకరి కింద పని చెయ్యడం మాని తన స్వంత వర్క్‌షాపూ, గేరేజీ చిన్నది పెట్టుకున్నాడు అప్పారావు మూడేళ్ల క్రితం, తండ్రి వద్దంటున్నా తండ్రినీ పని మానేసి తనకి సాయంగా ఉండమన్నాడు, తండ్రికి పక్షవాతం రాకముందు — తండ్రి సరే నన్నాడు కాళీ జాగా అద్దెకు తీసుకొని, దానిమీద రేకుల షెడ్డు వేయించి పని ప్రారంభించేడు అప్పారావు తండ్రి సలహాలిచ్చేవాడు దగ్గర కూర్చొని . తన పనితనంతో ఒక ఏడాదిలో మంచి పేరు సంపాదించేడు చెప్పిన కాలానికి పని చేసి పెట్టడం . చేసిన పని తున్నంగా చెయ్యడం . ఇవి అప్పారావు లక్షణాలు ఓజిలు బళ్లు ఎక్కువయ్యేయి — ఓజిలింజన్లు ఓవరాలింగ్ చెయ్యడంలో, ఇంజన్ రీబోరింగ్ చేసి పిస్టన్లూ, రింగులూ మార్చడంలో తిరుగులేని చెయ్యి అని పేరు సంపాదించుకున్నాడు కాని ఇంతలో తండ్రి పక్షవాతం గొడ్డలిపెట్టులా తగిలింది

తన తల్లీ, చెల్లీ, అమ్ముడూ కాక సవతి తల్లీ ఆమె ఇద్దరు కొడుకులూ కూడా తన బాధ్యతే అయింది గేరేజ్ స్థలానికి అద్దె, పనికుర్రాళ్ల జీతాలు, పనికి మదుపు పోగా మిగిలిన దాంట్లోంచి ఇంటి ఖర్చులకి పోను మిగిలింది దాచడం ప్రారంభించేడు—ఇంటి బాధ్యత తల్లికి అప్పగించేడు.

రెండేళ్లలోనూ పని బాగా అందుకుంది. రిపేర్లేకాక, సర్వీసింగ్ కూడా ప్రారంభించేడు. మొత్తం ఆదాయం అన్ని ఖర్చులూ పోగా నెలకి వెయ్యి వరకూ ఉంటోంది తండ్రికి కుడి భాగం కొద్దిగా బాగయింది. రోజా గేరేజ్ వరకూ





చేతిక్రిం పాయంతో మెల్లిగా నడిచి వచ్చి, కూర్చొని, పలహారిస్తూ ఉంటాడు

చంపా సానుభూతి చూపింది "మోసే వాడికే మరింత మోత అంటారు! బరువంతా నీ మీద పడింది — నీ తమ్ముడ్ని కూడా ఈ పనిలో పెడతావా ?''

"చదివిస్తాను! వాడు డాక్టరవాలి చెల్లింకా హైస్కూల్లోనే ఉంది కదా ? మా పిన్ని కొడుకులకి చదువు రావడంలేదు — మరో యేడాది పోయినాక ఆళ్లనీ గేరేజిలో పెడతాను! అన్నట్టు చంపా! చెప్పడం మరిచిపోనా! ఓ పాతలారి చవగ్గా నే కొన్నా! దాని యింజను రీకండీసన్ చేసి లైను మీదెడితే రోజుకెలాగ లేదన్నా కర్చులుపోను వొంద వరకూ మిగులుతుంది !''

"కంగ్రేచులేషన్స్! లారీ ఓనరు వయిపోయే వన్నమాట!''

"ఈ గేరేజొక్కటే ఎట్టుకుంటే ఎట్టాగవుద్ది చంపా ? నా ప్లాన్లన్నీ యెన్నో వున్నాయి! ఒకొక్క లారీయే కొని ట్రాన్స్‌పోర్టు వేపారం పెడదా మనుంది ''

"తప్పకుండా ఆ పనిచెయ్యి !''

ఇంతలో దోసెలు వచ్చేయి

"నువ్వేం చేస్తావ్ చంపా? డాక్టర్‌వౌతావా?''

"నా చేతిలో ఏముందప్పారావ్ ? నాన్న దగ్గర డబ్బేది ?''

అప్పారావు కొద్దిగా ఊరుకొని అడిగేడు 'మరోలాగనుకోక ఓ సంగతి జెప్పు ? రామం లక్ష్మిని పెళ్లాడతాడా ?''

"ఏమో తెలీదు! ఎంతరో ఎన్నో అనుకుంటారు — అన్నీ జరుగుతాయా ? ఎవర్నో ఒక ఆడదాన్ని పెళ్లాడాలి కదా మగాడు ?''

నువ్వు అంత సులభంగా అనేసినావు కాని మీ అయ్యా, అమ్మా బాధపడతారు గదా ? మీ యన్న ఆ క్రిస్టియన్ పిల్లని పెళ్లాడితే మరి నీ పెళ్లి?'' కొంటెగా చూస్తూ, అన్నాడు అప్పారావు

"నా పెళ్లికేమొచ్చింది తొందర ? నా అన్నలు ఎవరిని పెళ్లాడినా మానినా నా కొచ్చిన లాభం కాని, నష్టం కాని ఏముంది ?'' చంపా అడిగింది —

"మీ కులం వాళ్లు నిన్ను యింటి కోడలిగా చేసుకుందికి జంకరా ?''

"ఎందుకు జంకాలిట ?''

"అన్న కిరస్తానీ పిల్లని జేసుకుంటే ?''

"ఈ పట్టింపులూ ..చాదస్తాలూ. నాకైతే యిష్టం లేదు క్రిస్టియను ... హిందువు ముస్లిము ... ఇవన్నీ ఏమిటి నా కర్థం కావు ? మనిషి మనిషే! మనిషి ఇంకా బాల్యంలోనే ఉన్నాడు! విజ్ఞానం ఇంత పెరిగినా మనస్సు ఎదగలేదు !''

"ఇవేవీ మన జన్మలో పోయేవికావు చంపా! అందుకే మీ రామం చెయ్యబోయే పని గురించి ఆలోచించాలి మీరు !''

"ఎవరు ఆలోచించాలి ? అమ్మా, నాన్నా భయపడుతునే ఉన్నారు — నాన్నకీ చాదస్తాలు తక్కువేకాని అమ్మకి పట్టింపెక్కువ ! అన్నయ్యేకాని ఆ పిల్లని పెళ్లాడితే వాడికీ కుటుంబానికీ సంబంధం తెగిపోతుంది . అమ్మ ఆమెని ఇంటికి రానివ్వదు .

స్పందన

వారి ఇంటికి వెళ్లదు అది జరిగాక శ్రీను ప్రకాశరావుగారి కూతుర్ని పెళ్లాడ్డం మానకపోయినా, పెళ్లాడేక వాళ్ళ అల్లుడ్ని ఈ ఛాయలకి ఎంపరు! శ్రీను అప్పుడే ఇల్లరికం వెళ్లిపోయినట్టే! నేనూ, అమ్మా, నాన్నా మిగుల్తాం! ఇంతకీ నా పెళ్లి గురించి నాకే బెంగా లేదు! నా పెళ్లి కాకపోతే నష్టం ఏమీలేదు! బి ఇడి. పాసయి ఎక్కడున్నా టీచరు ఉద్యోగం సంపాదించుకోగలను! నా కాళ్ళమీద నేను నిలబడగలను !'' చంపా తాపీగా చెప్పింది

ఈ సమస్యలన్నీ ఆమె మనసులో ఎన్నోసార్లు తలెత్తేయి తీవ్ర ఆలోచనలకి గురిచేసేయి తను చెయ్యగలిగేదేముంది, ప్రవాహంతోపాటు కొట్టుకు పోవడం తప్ప ? కాని తన జీవితానికి సంబంధించి సంతమట్టుకు తనకి కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలున్నాయి

"నువ్వప్పుడే సన్యాసినిలా మాట్లాడుతున్నావ్ చంపా !''

వ్యత్యాసం

అజ్ఞానంలో వున్నవాడు
"అదుగోపులి'' యంటే
అదరిపోతాడు
కళ్ళుతెరిచినవాడు
"ఏదిరా పులి ?''
యని ఎదుర్కొంటాడు

వసుమ రి పద్మనాభవ్

"సన్యాసినినయితే తిండెవడు పెడతాడు చెప్పు ? ఈ దోసెలూ అవీ ఎలా దొరుకుతాయిట ?''

"సన్యాసినికి ఎన్నో దొరకుతాయి ? భక్తులనీ, భక్తురాళ్ళనీ పోగేసుకుంటే సరి!'' అప్పారావు చలోక్తి.

"వారిలో నువ్వూ చేరతావా ?''

"తప్పకుండా !'' ఇద్దరూ పకపక నవ్వు.

ఇంతలో సులేమాన్ వచ్చి .. "ఏటండీ! నాకూ సెప్పండా జోకు! నానూ నవ్వుతాను !'' అన్నాడు

"ఒరే! ఈ చంపాకుమారి సన్యసించేద్దిట !''

సులేమాన్ పకపకా నవ్వేడు.. సన్యాసయిపోతే చంప ఎలా అగపడుతుందో ఊహించుకొని —

2:

టెలిగ్రాం కోసం పదిసార్లు పోస్టాఫీసుకి పరుగు తీసేడు రామం! టెలిగ్రాఫ్ క్లర్కు సారధి — "నీకన్న నాకే ఎక్కువ ఆత్రంగా ఉందయ్యా! టెలిగ్రాం రాగానే వెంటనే పంపుతానుగా ?'' అన్నాడు చిరునవ్వుతో —

"పేపర్‌లో ఎల్లుండికి కాని రావు! పరీక్ష సెక్షన్‌లోని ఓ ఆయన తెల్సు! నా ఫ్రెండు ఆయన్ని కనుక్కొని టెలిగ్రాం ఇస్తానన్నాడు!''

"టెలిగ్రాం రాగానే నేనే స్వయంగా మీ ఇంటికి వచ్చి ఇస్తాను!''

"ఎందుకులెండి! నేనే ఓ గంట తరవాత వస్తాను!''

ఏ వార్తయినా తనే ముందు తెలుసుకోవాలి — ఎవరికో ముందు తెలిసాక, వారి ద్వారా తనకు తెలిస్తే అందులో ఆనందం లేదు తనకి ఫస్ట్ క్లాస్ రావడం ఖాయం! కాని యూనివర్సిటీ మొత్తంమ్మీద మొదటి రేంకు వస్తుందా రాదా అన్నది పాయింటు — మొదటి మూడు రేంకుల్లోనూ ఏ రేంక్ వచ్చినా ఫరవాలేదు

ఇంటికి వెళ్లడం ఇష్టంలేక రామం ఇటూ అటూ తిరిగి అరగంట తరవాత మరోసారి పోస్టాఫీసుకి వెళ్లేడు అతడు అంతదూరంగా ఉండగానే టెలిగ్రాం క్లర్కు సారధి పరుగున బయటకు వచ్చేడు, టెలిగ్రాం గాలిలో ఊపుతూ

"హార్టీ కంగ్రాచులేషన్స్! ఫస్ట్‌క్లాస్! ఫస్ట్ రేంక్!'' అంటూ రామాన్ని కౌగలించుకున్నాడు.

రామం ఆనందంతో ఉక్కిరి బిక్కిరయ్యేడు. తన కల ఫలించింది ఫస్ట్‌క్లాసే కాదు ఫస్ట్ రేంక్ కూడా సాధించేడు "థాంక్యూ సారధిగారూ !'' అంటూ ఆ టెలిగ్రాం అందుకొని ఒకటికి రెండుసార్లు చదువుకున్నాడు

"పార్టీ ఎప్పుడిస్తావయ్యా !'' సారధి ఆప్యాయంగా అడిగేడు

రామం తన పర్సులోంచి ఐదు రూపాయల నోటు తీసి, ఆయనకిచ్చి, "పార్టీ చేసుకోండి సార్ మీ సెక్షన్‌లో! నే ఇంకా మా ఫ్రెండ్స్‌కి చెప్పాలి !'' అంటూ లక్ష్మి ఇంటికేసి ఎరుగుతీసేడు.

* * *

లక్ష్మి బి.ఎస్సీ పాసయినట్టు నెల్రకితమే తెలిసింది. ఆమెకి ఫస్ట్‌క్లాస్ వచ్చింది. ఆనాడు ఆనందంతో పరవశమౌతూ రామం కోసం ఎదురు చూస్తూ కూర్చుంది. వెంటనే రామం ఇంటికి వెళ్లి చెప్తే ? నో! నో! అక్కడ రామం అమ్మా, నాన్నా, చంపా ఉంటారు ఈ ఆనందం రామంతో ఒంటరిగా పంచుకుందుకి అవకాశం ఉండదు.

ప్రేమికుల మధ్య ఒకరిని ఒకరు చూడాలను కున్నప్పుడు ఆ రెండో వారికీ బుద్ధి పుడుతుందిట . టెలిపతీలా! అదే సమయాన ఆ రోజున రామం వచ్చేడు!

"రామ్! నేను ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యేను !'' అతడి చెయ్యి అందుకుంది.

"హార్టీ కంగ్రేట్స్ !'' ఆమె చెయ్యి నొక్కి ఆమె కళ్లలోకి ఆనందంతో, తన్మయత్వంతో చూసేడు.

లోనికి వెళ్లేక కుర్చీలో కూర్చున్నాక, రామం అన్నాడు ...

"స్వీట్లు తినిపించు !'' తన పెదవులకేసి చూపుకొని కొంటెగా అన్నాడు.

అమ్మ లోన గదిలో ఉందని, చేతితో చూపింది లక్ష్మి... "అమ్మ ఇప్పుడే హాస్పిటల్ నించి వచ్చింది— స్నానం చేస్తోంది — ఏ స్వీటు నీకిష్టం ?''

రామం గొంతు తగ్గించి.. "అధరాల మధురిమ !'' అన్నాడు.

"అబ్బ! ఆశ !''


"ఆశ కాదు... నిజం !''

ఇంతలో శాంతమ్మ వచ్చింది.. పలకరిం

బ్రూక్ బాండ్
గ్రీన్ లేబిల్

మంచి రుచికి ఎల్లప్పుడూ నమ్మవచ్చును





గ్రీన్ లేబిల్ యొక్క రుచి మీరు దీనిని కొన్ని సంవత్సరంలుగా ఇష్టపడేలా చేసింది. సువాసన మరియు సంతృప్తి నిస్తుంది.

మీ కుటుంబ సాంప్రదాయకంగా వచ్చిన రుచి

OBM-6306A1 TEL R

ంింది... కబుర్లయ్యేక .. రామం అడిగేడు .. "తరవాత ఏం చేస్తారు ?"

శాంతమ్మ చిరునవ్వుతో అంది... "ఆ సంగతి మువ్వా అమ్మాయీ తేల్చుకోవాలి !" అసలు సంగతి బయటపెట్టింది.

రామం సిగ్గుపడ్డాడు.. లిల్లీ లోపలికి వెళ్లిపోయింది

"నాదేముందండీ ? లిల్లీకి ఎం ఎస్సీ చెయ్యాలని ఉంటే చేయించండి !" కళ్లు దించుకొని అన్నాడు.

"మరెందుకు చదువు ? దాని పెళ్లి అయిందనిపిస్తే, నా బాధ్యత తీరిపోతుంది "

రామం జవాబివ్వలేదు

"ఏమంటావు రామం ? నా అభిప్రాయం సరైనదేనా ?"

"ఇంత వేగం పెళ్లి, సంసారం ఎందుకండీ ? ఒకటి రెండేళ్లు ఊరుకుంటే ?"

"ఆడపిల్లకి సరైన వయసులో పెళ్లి చేసెయ్యాలి ! ఆలస్యం ఔతున్నకొద్దీ కష్టమౌతుంది "

ఇంతలో ప్లేట్లో స్వీట్లు పెట్టుకొని లిల్లీ వచ్చింది

"నిన్ను ఎంఎస్సీ చదవమంటున్నాడు రామం !"

"నేనింక ఏమీ చదవలేను బాబూ ! హాయిగా ఇంట్లో కూర్చుంటా ! అంతగా అయితే బి.యిడీ చదివి స్కూలు మాష్టరుద్యోగం చేస్తాను !"

"నీ ఇంజనీరింగ్ ఫలితాలు వచ్చేక ఏం చేస్తావ్ ?" శాంతమ్మ అడిగింది

"ఉద్యోగ ప్రయత్నం !"

"ఉద్యోగం దొరికాక ?" తనకి కావల్సిన జవాబు కోసం శాంతమ్మ ప్రయత్నం

"ఉద్యోగం చేస్తాను !"

శాంతమ్మ నవ్వి "గడుసువాడివే !" అంటూ ఆ రోజు ఆ టాపిక్ అలా వదిలేసింది

* * *

తన రిజల్టు వచ్చిన ఈ రోజున రామం చేరుకొనే సరికి శాంతమ్మ ఇంట్లోలేదు ఈ సమయంలో ఆమె హాస్పిటల్‌లో ఉంటుందని రామంకి తెలుసు

లిల్లీ వరండాలో బెత్తు కుర్చీలో కూర్చొని కీట్సు కవిత్వం చదువుకుంటోంది రామం హడావిడి, అతడి ముఖంలోని ఆనందం గమనించగానే ఆమె గ్రహించింది సంగతి ఆమె లేచి పలకరించబోయే లోపునే రామం "ఫస్ట్‌క్లాస్ ! ఫస్ట్ రాంక్ !" అంటూ కేక పెట్టేడు, చేతిలోని టెలిగ్రాం ఝళిపిస్తూ !

లిల్లీ ఆనందంతో పొంగిపోతూ "ఐ ఏమ్ సో హేపీ ! సో హేపీ !" అంది ఆమె కళ్లలో కోటి నక్షత్రాల తళుకులు ! ఇంక తన భావి నిర్ణయం అయిపోతుందన్న ఆనందంతో ... "ఇంక స్వీట్లు తినిపించు రామం !" అంటూ అతడి చెయి అందుకుంది

"అమ్మ ఉందా ?"

"లేదు !"

లోనికి నడుస్తూ రామం అన్నాడు. . "నిన్నివాళ స్వీట్సులో ముంచేస్తాను !"

"అంత తీపి నేను భరించలేను !"

"తీపీ కారం మిశ్రమం నీ కిష్టమేనా ?"


"నువ్వేమిచ్చినా నా కిష్టమే !"

గదిలోకి వెళ్లేక రామం లిల్లీ భుజాలమీద చేతులు వేసేడు లిల్లీ తప్పించుకోలేదు మగతగా అతడి కళ్లలోకి చూస్తూ ఉండిపోయింది ఆ తన్మయత్వంలో రామం ఆమెను బాహువుల్లోకి తీసుకుని గుండెల కదుముకుంటూ కళ్లూ, బుగ్గలూ, పెదవులూ ముద్దు పెట్టుకుంటూ . "లిల్లీ ! నిన్ను నేను వదల్లేను ! వదల్లేను ! ఐ ఏమ్ సో హేపీ టుడే !" అంటూ ఒళ్లు మరిచిపోయేడు


అతడి తన్మయత్వంలో కూడా లిల్లీ కరిగిపోయింది "నేను మాత్రం నిన్ను ఒక్క క్షణమన్నా వదలగలనా రామ్ ? నన్ను నీతో ఈ క్షణం తీసుకుపో, వచ్చేస్తాను !"

ఇద్దరూ ఒకరి బాహువుల్లో ఒకరు కాలాన్నే మరిచి . ఇప్పుడింక సందేహం లేదు ! ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరుండలేరు కులం. మతం జాతి ... ఇవేవీ అడ్డురావు !

(ఇంకా ఉంది)



సి ని మా



'కలియుగ రాముడు'లో రతి

తొలికోడి కూసిందిలో రాంపండు దొర కూతలు!

రాంపండు దొర ఆ ఊళ్ళో [illegible]. తన మాటే వేదవాక్కులా అమలు జరగాలనే [illegible] ఘటం తనకు అడ్డొచ్చేదేన్నయినా ఇట్టే తొలగించుకోవాలనే క్రూరుడు ఇతరులు పచ్చగా ఉంటే ఇతగాడికి కన్నెర్ర ఇలాంటి మొరటోడు ఎన్నికల్లో నిలబడ్డాడు ఒక గోడమీద అతని పోస్టర్‌పై పేడ ముద్దలు ఉండడం చూసి అగ్గి అయిపోయాడు. పక్కనున్న తన అనుచరుడొకడితో "నా పోస్టర్ మీద పేడముద్ద చూసేవా, నాన్నా ?" అని అడిగాడు. "సూడ్లేదండయ్యా !" అనే లోగానే వాడి చెంప చెళ్ళుమంది మరో గూండాకేసి రాంపండు తిరిగి, "నువ్వురా ?" గర్జించినంత పని చేశాడు వాడు "నే సూసేనండయ్యా!" అంటే తనకు లెంపకాయ తప్పుతుందనుకున్నాడు రాంపండు అంతటితో వదిలే రకమా ? "సూసే యేటిజేస్తున్నావురా, తింగర నా కొడకా ! సొతంత్రం వొచ్చి ముప్ఫై రెండేళ్ళయింది అప్పుడు మా నాన్న నన్ను పిలిచి, 'నాన్నా, యీవూరు నీది అధికారం నీది. యిక యిధేచ్ఛగా యేలుకో', అని చెప్పిన తర్వాత యింతవరకు యింతవమానం యెప్పుడూ జరగలేదురా, నాన్నా !" అన్నాడు.

మరో గూండా "మరేనండయ్యా ! పక్కనున్న యీరో బొమ్మ పోస్టరు మీద పేడ యెయ్యబోయి మీమీద పడింది !" అని సర్దిచెప్పబోయాడు.

అంతే ! రాంపండు తోక తొక్కిన త్రాచులా లేచాడు.

నిర్మాత కానూరి రంజిత్‌కుమార్ "రాంపండు దొరగా వేసిన కొత్త నటుడు – గుంటూరు వాసి జీవా ఎక్సలెంట్‌గా చేశాడు," అన్నారు కె బాలచందర్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో విడుదలకు సిద్ధంగా ఉన్న రంజిత్ ఆర్ట్స్ "తొలికోడికూసింది" చిత్రంలో సీమ, మాధవి, సరిత, శరత్ బాబు, ధూళిపాళ, జీవా, ప్రసన్న, కాంతారాం, హనుమంతు, సత్తిబాబు తెరముందు, గణేశ్‌పాత్రో, ఎం ఎస్. విశ్వనాధం, ఆత్రేయ, లోకనాథ్, కిట్టూ తెరవెనుక– తమ ప్రతిభా విశేషాలు చూపారు.

కట్టా సుబ్బారావుకు మరికొన్ని కొత్త చిత్రాలు

"మార్చి, ఏప్రిల్ నెలల్లో ప్రారంభిస్తున్నాం," అన్నారు రామకృష్ణా ఫిలిమ్స్ అధినేత రామకృష్ణారెడ్డి. వీరి చిత్రంలో శోభన్‌బాబు హీరో

"జనవరిలో పాటల రికార్డింగ్, మార్చి నుంచి షూటింగ్ ఉంటుంది," అన్నారు కళా దర్శకుడు కొండపనేని రామలింగేశ్వరరావు ఈయన సమర్పణలో బాబూరావు నిర్మించే చిత్రానికి ఎస్. ఆర్ వేజెళ్ళ కథకుడు పరుచూరి సంభాషణలకర్త పుష్పాల గోపీకృష్ణ ఛాయాగ్రాహకుడు. ★



'శ్రీవారి ముచ్చట్లు'లో జయప్రద

ఫోటో శ్రీధర్



daCunha-S-22 TL

2-1-1981 శుక్రవారం మొదలు
8-1-1981 గురువారం వరకు

వారఫలం

మేషం: చాకచక్యంతో, ప్రతిభతో చేసిన కార్యాలు ఫలవంతమయ్యే వారం. వ్యాపార విస్తరణకు, వ్యవహారంలో విజయ సాధనకు, చాలాకాలంగా నిలిచిన పనులు నెరవేరుటకు, ఈ వారం యోగప్రదం. ఉద్యోగంలో ఆశించిన ఫలితాలు కూడ అందుకోగలుగుతారు. స్త్రీలకు, సాహిత్య కళారంగాలలో ప్రగతి, ఆశలు ఫలించే సమయం కూడ.

వృషభం: భారమైన బాధ్యతలు నెత్తిన పెట్టుకొని సతమతమవుతారు. ఇతరుల వ్యవహారాలలో అంతగా జోక్యం కలుగజేసికొనుట ఏమంత మంచిది? భూముల విషయంలో ఏదో అనుకూలత మీకు ప్రాప్తింపనున్నది. సాహిత్య వ్యవహారాలలో మీకు ప్రముఖస్థానం లభింపనున్నది. స్త్రీలకు: ఉద్యోగంలో, అనుకూలత కళారంగాంలో ప్రశంసార్హత సంభవం.

మిథునం: ఉద్యోగంలో మీకు అభివృద్ధి కనిపింపనున్నది. కాయకష్టం చేసికొనే వారికి సర్వానుకూలమైన కాలం. కుటుంబంలో బంధువుల తాకిడి ఎక్కువగా ఉండగలదు. ఆరోగ్యం బాగుండదు. బట్టలు, నగలు కొనటంలో ఇబ్బందులు ఎదురు కాగలవు. శ్రమకరమైన వారంగా గ్రహించాలి. స్త్రీలకు: సాహిత్య కళారంగాలలో అవకాశాలే గాక అధికమైన ఆదాయం కూడా లభ్యం.

కర్కాటకం: బంధువులతో తాకిడి అధికమయ్యే వారం. నూతన వ్యాపారావకాశాలు చాలమంది విషయంలో చెప్పవచ్చు. కుటుంబంలో శుభకార్యాల విషయంగా తర్జనభర్జనలుంటాయి. ఒక వేళ అవి తీవ్రమైన విబేధాలకు కూడ దారితీయగలవు. స్త్రీలకు: ఉద్యోగ ప్రయత్న సాఫల్యత, ఆదాయం చెప్పదగిన వారం.

సింహం: గత కొన్ని వారాలకన్నా ఈ వారం బాగుంటుంది. అనేక విషయాలు, మీకు లాభదాయకములుగా తెలిసికోగలరు. చాలమందికి హోదా పెరిగే మార్గమున్నది. భూసంపద ఆలోచించిన విధముగా కలిసిరాదు. స్త్రీలకు : కుటుంబ సభ్యులతో ఘర్షణ, పంతాలు పట్టింపులతో కాలం గడువనున్నది. కొందరకు ప్రయాణంలో ప్రమాదం సంభవం.

కన్య: అనుకున్నదానికన్నా అధికాదాయమున్నది. అయినా ప్రయోజనంలేదు. ఎందుకంటే బంధువుల రాకపోక వలన అధిక వ్యయం కూడా చేయవలసి వస్తుంది. ఒకదాని వెంట ఒకటిగా సంతానానికి యిబ్బందులు రానున్నవి. స్త్రీలకు: చాల మందికి అనారోగ్యత, గర్భ దోషాలు, వృత్తిలో మాంద్యత చెప్పదగి ఉన్నది.

తుల: వృత్తి వ్యాపారాలలో అధికంగా అనుకూలత సంభవం. సాటివారిలో గౌరవం పెరుగుతుంది. అయినా కుటుంబ విషయాలలో, బంధువుల మూలాన అశాంతి చెలరేగే అవకాశముంటుంది. మోసకృత్యాలకు దించేవారు వెంటబడతారు. జాగ్రత్త! స్త్రీలకు : ధన విషయంలో యిబ్బందులు, ఉద్యోగ విషయంలో అనానుకూలత చెప్పదగిన వారం.

వృశ్చికం: శుభకార్య విషయంలో వారమంతా హడావుడిపడుతారు. చాల ఆత్మీయులవలె నటించేవారు మీకు చిక్కులు తెచ్చిపెట్టనున్నారు. ఇందులకుతోడు, ఇంటిలో పెద్దవారికి ఆరోగ్యం బాగుండకపోవచ్చును కూడ. రాకపోకలలో ఎంతో జాగ్రత్త వహించవలసిన వారం. స్త్రీలకు : వివిధ రంగాలలో అనుకూలత చెప్పవలసి ఉన్నది. ప్రశాంతత చిక్కదు ధనాదాయం అంతంత మాత్రమే.

ధనుస్సు: ఈ వారం మీకు చాలా విజయవంతంగా ఉంటుంది. చాలమందికి క్రీడారంగంలో విశేషావకాశాలు కొందరకు రాజకీయ రంగంలో విశేషావకాశాలు ఉండగలవు వ్యాపారంలో అనుకూలత ఉద్యోగంలో పై అంతస్తుకు పోయే మార్గమున్నది. క్రొత్త వ్యాపారాలు ప్రశంసార్హంగా సాగనున్నవి. స్త్రీలకు: విద్యా వైజ్ఞానిక రంగాలలో అనుకూలత, బంధు సమాగమం చెప్పదగిన విషయం.

మకరం: వ్యవహారపు చిక్కులు, అధిక వ్యయం, రాబడి తక్కువ, అందులకుతోడు అనారోగ్యత కనిపిస్తుంది. శుభకార్యాల విషయంలో ఆలోచనలుంటాయి గాని, సాగే మార్గం కనిపించదు. డబ్బు సర్దుబాటు చేయుటంలో యిబ్బందులు కూడ తటస్థించనున్నవి. స్త్రీలకు: మనశ్శాంతి లోపించటం, కుటుంబ వ్యవహారాలలో అనానుకూలత సంభవించటం, ఈ వారం చెప్పదగిన అంశాలు.

కుంభం: మీకు గౌరవం యిచ్చేవారు, మీకు సహాయం చేసేవారు ముఖ్యమయిన సందర్భాలలో మిమ్ములను నిరుత్సాహపరచనున్నారు. భారీ వ్యాపారంలో యిబ్బందులేర్పడవచ్చు. చిత్రరంగ వ్యాపారం మీకు సంబంధించినదయితే, చాల విధాల ఇబ్బందులుండగలవు. స్త్రీలకు: అన్ని రంగాలలో నిరుత్సాహకరమైన వారమే. అందుకుతోడు ఆరోగ్యం కూడా భంగం కావచ్చు.

మీనం: మీమీద అభిమానం చూపించే వారే మీకు అపకారం తలపెట్టనున్నారు. ముఖ్య కార్యక్రమంలో మీరు నిరుత్సాహపడనున్నారు. వ్యాపారంలో క్రొత్త భాగస్థులు చేరగల అవకాశాలున్నాయి స్థిరాస్తి విషయాలలో విభేధాలు పొడసూపనున్నవి. స్త్రీలకు : రచనా విధానంలో, విద్యా వైజ్ఞానిక రంగాలలో అనుకూలత ఏర్పడగల వారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

"……"

"ఇప్పుడయితే దానిక్కావలసినవన్నీ కొని పెడతాం, అది ఎంత ఖరీదైన దైనాసరే … మంచి స్కూల్లో చేర్పాం. ఇంకా పెద్ద చదువులు చెప్పిస్తాం, మంచి సంబంధం చూసి పెళ్ళి చేస్తాం. మనకున్నదంతా దానికే ఇస్తాం. చీకూ చింతా లేకుండా వుంటాం."

కన్నార్పకుండా చూస్తూనే వుంది పల్లవి.

"అందుకని మనకింక పిల్లలు వద్దు పల్లవీ! శృతి ఒక్కత్తే చాలు." మనసులో వున్నది చెప్పేశాడు చరణ్. తేలిగ్గా శ్వాస పీల్చాడు, ఆ తరువాత.

"మీకేమన్నా పిచ్చా! లేకపోతే మతి పోయిందా?" ఉండబట్టలేక అంది పల్లవి.

రాగలహరి

(18వ పేజీ తరువాయి)

"నువ్వేమన్నా అనుకో పల్లవీ! నా అభిప్రాయం మాత్రం ఇదే! అది మారదింక."

"మీరేమనుకున్నా సరే, మీరన్న దానితో మాత్రం నేను ఏకీభవించను."

పాపకి తల దువ్వే మిషతో లోపలికి వెళ్ళిపోయింది పల్లవి


ఈ మాటలతో చాలా బాధ పడింది, పల్లవి మనసు. కోపం గూడా వచ్చింది.

"ఏమిటీయన విపరీతపు బుద్ధులు? రోజు రోజుకీ మితిమీరి పోతున్నారు. ఏం మాట్లాడుతున్నారో, తనకే తెలీకుండా పోతున్నట్టుందే మరీ…" అనుకుంది కొంచెం గట్టిగానే.

లేడీ డాక్టర్ కన్‌ఫర్మ్ చేసింది, పల్లవి గర్భవతి అని! ఆవిడ మామూలుగానే పరీక్ష చేసి, మందులూ, టానిక్కులూ రాసింది. ఏం భయం లేదని చెప్పింది.

చరణ్ ఏదో అడగాలనుకుని అడగలేక పోయాడు. డాక్టర్ చెప్పిందిగా! ఏం భయం లేదేమోలే! అనుకున్నాడు. తనను తను సమాధాన పరుచుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. వీలున్నప్పుడల్లా పల్లవికి నచ్చ చెబుతూనే వున్నాడు.

"ప్లీజ్ పల్లూ! నా మాట వినవూ? మనకింక పిల్లలు వద్దు. నువ్వు బలహీనంగా



వున్నావ్. దీనికి నువ్వు తట్టుకోలేవు. డాక్టర్నడిగి..."

'ఇంక మాట్లాడకండి. ఇదెక్కడి విడ్డూరం? ఒక పిల్లని పెంచగలిగిన వాళ్ళం ఇంకో పిల్ల బరువా? ఏమైనా నాకు కొడుకుని కనాలని వుంది..."

"కొడుకే పుడతాడని నమ్మకం ఏమిటి?"

"లేకపోతే ఇంకో కూతురు అయితే మాత్రమేం? మా అమ్మమ్మ చెప్పేది—ఒక్క బిడ్డ బిడ్డే కాదని" వాదించేది పల్లవి

చరణ్ కి మనోవ్యాధి ఎక్కువవుతోంది. అసలు సంగతి చెప్పేద్దామా? అనే ఆవేశం వచ్చేది. ఒకవేళ చెప్పినా వింటుందా? తన ప్రాణం పోయినా బిడ్డే కావాలంటుందేమో! పైగా అది మనసులో పెట్టుకుంటే మరీ కష్టం! ఏం చెయ్యాలి తను?

తను ఒక డాక్టర్ ఫ్రెండ్‌ని కలుసుకుని, చర్చించాడు ఈ విషయాన్ని! అన్నీ వివరంగా చెప్పాడు.

ఆ డాక్టరు కూడా, మరీ అంతగా వర్రీ అవాల్సింది ఏమీలేదనీ, సవ్యంగా జరిగిపోతుందనీ చెప్పాడు. అయినా అబార్షన్ చేయించాలంటే ఈ నెలలోనే చేయించాలనీ, ఆ తరువాత అయితే ప్రమాదమనీ చెప్పాడు.

ఏదోవిధంగా ఈ సంగతిని పసిగట్టిన పల్లవి మొండికేసింది ఎదురుతిరిగింది.

చరణ్ నిస్సహాయుడై పోయాడు.

* * *

పల్లవిని పరీక్షిస్తున్న లేడీడాక్టరు దగ్గిర నర్సుని చూశాడు చరణ్.

సంగతి చూచాయగాచెప్పి, "గర్భంపోగొట్టు

రాగలహరి

కోడానికి ఏదన్నా మందు చెప్పగలవా? నిరపాయకరంగా వుండాలి సుమా?" కొంత ఆశ్చర్యపోయినా ఆ నర్సు, ఏగో మందు పేరు చెప్పింది

"దీనివల్ల ఏ ప్రమాదమూ లేదు కదా?"

"ఏం భయంలేదు బాబూ! ఇంకామూడో నెలేగా అన్నారు? భయంలేదు. అంతా సాఫీగానే అయిపోతుంది. అంతగా అయిలే ఆ మైముకి నేనొస్తాగా? ఈ చేతులతో ఎన్ని పురుళ్ళు పోశానో, ఎన్ని ఇట్లాంటివి చేశానో! మీకేం కంగారు అవసరం లేదు" అంది ఆ నర్సు అతడిచ్చిన వందనోటుని అందుకుంటూ!

ఆ మందేదో కొనుక్కువచ్చాడు చరణ్. అతడి ధోరణికి విసిగిన పల్లవి, ఏ మందులూ మాత్రలూ వేసుకోవడం మానేసింది ఈసారీ వేసుకోనని మొరాయించింది

"నీళ్లలో కలిపి ఇస్తాను" అన్నాడు చరణ్ ఏమనుకుందో ఏమిటో 'అక్కరలేదు, ఇటివ్వండి' అని తీసుకుంది అతడు నీళ్ళు తేవడానికి వెళ్ళగానే కిటికీలోంచి బయటికి విసిరేసింది!

* * *

అన్ని ప్రయత్నాలూ వ్యర్థమై గర్భం నిలిచింది పల్లవికి. నెలలు గడుస్తున్నకొద్దీ చరణ్ బాధ ఎక్కువై, మనశ్శాంతి లేకుండాపోయింది. ఆఫీసు పనికూడా శ్రద్ధగా చెయ్యలేక పోతున్నాడు.

పల్లవి మాత్రం నిశ్చింతగా వుంది. చలాకీగా పనులన్నీ చేసుకుపోతోంది.

కానీ చరణ్ పద్ధతే ఆమె కర్థంగాకుండా పోతోంది సరిగ్గా మాట్లాడడు. ముభావంగా వుంటాడు ఏదో పరధ్యానంగా వుంటాడు. ఎన్నోవిధాలుగా అనునయించి చెప్పింది. ఉత్సాహ పరిచింది నవ్వించింది. అయినా అతడి ధోరణి అతడిదే!

తన ఉత్సాహాన్ని పంచుకోవడానికి, శృతి దొరికింది పల్లవికి తీరికున్నప్పుడల్లా శృతితో మాట్లాడుతూ, కబుర్లుచెప్తూ కూచునేది పల్లవి.

శృతి చిన్నప్పటి బట్టలన్నీ చక్కగా మడతబెట్టి ఒకచోట పెట్టింది పల్లవి ఉయ్యాల మంచాన్ని సరిచేయించింది

"ఎందుకమ్మా ఇవన్నీ" అడిగింది శృతి.

"మనింటికో చిన్నపాప వస్తుంది. అందుకని." అంది పల్లవి.

"ఎప్పుడొస్తుంది?" అని అడిగింది శృతి

"కొన్నాళ్ళయినాక. అప్పుడు నువ్వేం చేస్తావు?"

"ఎత్తుకుంటాను ఆడిస్తుంటాను. అమ్మా! నాకెంతోఇష్టమమ్మా పాపలంటే! తొందరగా రమ్మనమ్మా"

నవ్వేది శృతి మాటలకి పల్లవి

"కృతి, సంగీత ఏ పేరు బావుందమ్మా శృతీ?"

"ఎందుకు? పాప కోసమా? కృతి బావుందమ్మా, నేను శృతి కదా! పాపకి కృతి అని వుంటే చక్కగా వుంటుంది"

"శృతి - కృతి, పల్లవి — చరణ్ తమ పేర్లన్నీ కలిశాయి తమ జీవితమే ఒకచక్కటి రాగం—మధుర సంగీతం" అనుకునేది తనలోనే పల్లవి

"కానీ, ఈయనేమిటి? మరీ ఇట్లా తయారవుతున్నారు?" రోజుకు నాలుగు సార్లన్నా ఈ విధంగా అనుకునేది పల్లవి.

10


నెలలు నిండుతున్నాయి పల్లవికి!


గుండె దడదడ లాడుతోంది చరణ్ కి!

ఇంకెన్నాళ్ళు పల్లవితో తన జీవితం?

తల్చుకున్నప్పుడల్లా గుండె బరువెక్కుతోంది. పీడ కలలు రాసాగాయి. పల్లవి నే సమయంలో చూసినా— ఆ ఆలోచనే వెంటాడేది చరణ్ ని.

తనకి అన్నం పెడుతుంటే, ఇంకొన్నాళ్ళకి పల్లవి తన కన్నం పెట్టడానికి వుంటుందా!





త్వరలో
ప్రారంభం కానున్న
సీరియల్స్

రాగబంధితులు

నర్సింగ్ హోమ్

రాగజ్వాల

రా గ ల హ రి

అనిపించేది. పాపని ముద్దాడుతుంటే, ఇం! శృతి తల్లిలేని పిల్లవుతుందేమో?

తల్లిలేని పిల్ల... తల్లిలేని పిల్ల...

దువ్వని జుట్టూ...

మాసిన గౌనూ...

చిక్కి శల్యమైన శరీరమూ...

దీనంగా చూస్తున్న కళ్లూ...

శృతినా విధంగా వూహిస్తుంటే, భయం వేసేది చరణ్‌కి. భరించలేక పోతున్నాడు. కానీ, ఇది జరగబోయే నిజం!

అవును—

పాప నందుకు ముందే సిద్ధం చేస్తే?

ఛీ...ఛీ... ఏం ఆలోచనలు?

పల్లవి లేకుండా తను బతకగలడా ? ఏం కాదు. పల్లవికేం కాదు అంత చలాకీగా, ఉత్సాహంగా వున్న పల్ల కి ఏ ్వుతుంది ?

శృతిని కడుపుతూ వు న్న ప్పు డు ఎంత నీరసంగా, ఎట్లా వుండేది! పురిట్లో ఎంత కష్టమయింది ? అయినా బతకలేదూ ?

ఈసారి ఎంతో ఆరోగ్యంగా వుంది. ఏ కంప్లెంట్లూ లేవు తప్పకుండా బతుకు తుంది ! ఇంకపలాసంగతి ఆలోచించ కూడదు. భగవంతుడిదే భారం, అంతా ! శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు — అనుకున్నాడు, పదే పదే !

(ఇంకా వుంది)



కె. జి. ఆర్. శ్రీకాకుళం

మీరు మా పెద్ద మామయ్య అంటూఉంటారు కదా! ఎవరండీ అతను? మీ కంటే మేధావా?

నేను మేధావినా? చంపేశారు. గట్టిగా అనకండి ఎవరేనా వింటే నవ్విపోగలరు!! మేధావికి లోకజ్ఞానం తక్కువ? పరధ్యాన్నం ఎక్కువ అంటారు. మా పెద మామయ్యని కొలబద్దతో కొలిస్తే మేధావి అనలేం. కాని వేషానికి మేధావి! అలా అని బొత్తిగా ఇప్పసారా, మిరపకాయబజ్జీ, మేధావి కాదు. పెళ్ళాం ముందు పిల్లి. కాని నాలాంటి అమాయకురాలి ముందు పులి. తెగ సూక్తులు వల్లిస్తాడు! ఆఁ వినే వెర్రిమొఖం ఉంటే నేను చెప్పగల్గుదును! అంటూ స్వగతం పల్కుతుంది మా అత్తయ్య. అంచేత నేను మా అత్తయ్య పోలిక తెలివికి!

చంద్రశేఖర్. రాజమండ్రి

కె. రా గారూ! వైఫ్ అంటే వర్రీస్ ఇన్వయిటెడ్ ఫర్ ఎవ్వర్. కామెంట్?

ఏదీ-'ఫరెవ్వర్' కాదు బ్రదర్. భార్యని చూపి అలా దడుసుకుంటే ఎలా? ఉన్నంత కాలమే కదా! ఫరవాలేదు అని ధైర్యంగా ఉండాలి.

లక్ష్మి-ప్రసాద్-శేషు. ముమ్మిడివరం

ఆడవారికీ మగవాడికీ సమాన హక్కులు ఇవ్వవచ్చును. కాని ఆ హక్కులకు హద్దు ఉండాలి. మీరేమంటారు?

ఎవరికి ఉండాలి-ఆ హద్దులు-ఆ ఉభయులకేనా? ఏ ఒక్కరికోనా? హక్కులు ఉండాలి. అందులో ఏ ఒకరివో అణగదొక్కేహద్దులకి హద్దులు ఉండాలి.

వి. ఎస్. ఎస్. మద్రాసు

నేనేమో నా పెళ్ళాన్ని ఏమేవ్ అని పిలుస్తాను. మరి శ్రీ ఆరుద్రగారు మిమ్మల్ని . . . ?

మీలాంటి కుసంస్కారులు కారు కనుక హాయిగా పేరెటి పిలుస్తారు. ఏమేవ్ అనకుండా నేను నా భార్యని పేరు పెట్టి పిలిస్తే అదేదో చాలా తిరుగుబాటు అనుకునే వారు-అని వోసారి తాతాజీఅన్నారు. మహానుభావులు ఉంటారు. డెబ్బయిఏళ్ల క్రిందటే ఆడదాన్ని భార్య అయినా-గౌరవ సూచకంగా మనిషిని పిలిచినట్టు పిలవాలని అనుకునే వాళ్ళు. అలాంటి వారి పరిచయ భాగ్యమేనా లేని దురదృష్టవంతులు మీ వంటి వాళ్ళు. అందుకే పిలుపులోని మాధుర్యం మీకు అర్థం కాదు. జడపదార్థాలన్నట్టు చూస్తారు పెళ్ళాలని!

టి. ఎస్. ఆర్; టి. ఎస్. పి. అండలూరు

కె. రామలక్ష్మిగారూ! దేశంలో మహిళలపై ఎన్నో విధాలుగా అత్యాచారాలు జరుగుతున్నాయి. కూర్చొని కబుర్లు చెప్పేకంటే వాటికి నిరసనగా ఏదైనా ఉద్యమం ప్రారంభించ కూడదూ? పోనీ కనీసం నిరాహారదీక్షనైనా ప్రారంభించరాదా?

నేనేం రాజకీయ వేత్తనా! రాజనారాయన్‌నా? పబ్లిసిటీ కోసం పనులు ప్రారంభించడానికి?!

వి. ఆర్. విజయవాడ

సాక్ష్యం లేనిదే కోర్టు ఒప్పుకోదు.సాక్ష్యం లేకుండా నేరం జరిగితే!

సాక్ష్యం సృష్టిస్తారు!

అసలు తెలియక అడుగుతానూ ఈ మానభంగాలు స్త్రీలకు కొవ్వెక్కా? పురుషులకు మదమెక్కా?

బుద్ధి వక్రించి అన్నది తోచనే లేదా మీకు?!

జి. ఎస్. విజయనగరం

భర్త భార్యను వదిలేస్తే కోర్టు అతనికి పనిష్‌మెంట్‌గా కొంత భరణం భార్యకిప్పిస్తుంది భార్యే భర్తను వదిలేస్తే?

ముందు విషయాలు సరిగ్గా గ్రహించండి. భార్య భర్తను విడిపోతే న్యాయస్థానం బెంగెట్టుకొని భరణం యిప్పించదు. విగిపోయి కోర్టుకెక్కితే, విడాకులు పుచ్చుకోవడం జరిగితే దిక్కూ మొక్కూలేని భార్యను పోషణ భారం కొంతైనా పంచుకునేలా చేస్తుంది కోర్టు. అదే భార్యే సంపాదనాపరురాలైతే భర్తకే యిప్పిస్తుంది భరణం!

ఆనారా. ఖర్గపూరు

పరివర్తన మనిషిని తయారు చేస్తుందా? మనిషి పరివర్తనను తయారు చేస్తున్నాడా?

ఏమో బాబూ, ఈ కొత్తరకం వంట ఏ పత్రికలోనూ నేను చదవలేదు. మా అమ్మమ్మ ఎప్పుడూ చేయనూ లేదు. అంచేత నాకు తెలిసే అవకాశంలేదు!!

జి. ఆర్. బి వినుకొండ

రచయితగా పేరు తెచ్చుకోవాలంటే పరపతి కావాలంటారా?

రచయితగా పేరు తెచ్చేవి రచనలు, కనుక రాయగల్గి ఉండాలి. పరపతి కావలసినది రచయితగా నిలబడడానికి.

రోషన్ — చినవాల్తేరు

వో కవి అన్నట్టు మీసమున్నా రోషమున్నా, పొగరూ, వగరు ఉన్నా ఆడది ఆడదే?

మీసం పౌరుష చిహ్న మనుకుంటే రొయ్యకి ఉన్నాయి, బారెడు మీసాలు! పౌరుషం కల ఆడదానికి మీసం అక్కర లేదు. శివాజీ తల్లి కేం మీసముంది? చాంద్ బీబీకి, రాణీ రుద్రమకి, మగువ మాంచాలకి, ఎక్కడా మీసమున్నట్టు లేదే! గాంధిని పెంచిన తల్లికి లేదు మీసం.

యువరాజుకి నటి ముద్దు!

మనదేశం వచ్చి, బొంబాయివచ్చి శాంతారామ్ స్టూడియోను చూడవచ్చిన ఇంగ్లండు యువరాజును హిందీనటి పద్మినీ కొల్హాపురే అనే ఆమె టక్కున కౌగిలించుకుని, ఎగిరి చప్పునో ముద్దు పెట్టుకుని, ఇది నా జీవితంలో మొదటి ముద్దు అన్నదట ఇంగ్లండు యువరాజు చార్లెస్‌గారు తన బుగ్గెక్కడ నలిగిపోయిందో అని చూసుకుంటాడు, య్యా.

మూగవారికి సంగీత చికిత్స!


పుట్టు మూగ గాక ఏదో ప్రమాదవశాత్తు మూగ అయిన వారికి సంగీతం ద్వారా మాట్లాడే శక్తి వస్తుందని, అమెరికా డాక్టర్లు కనిపెట్టారట సింగింగ్ థెరపీ అని యీ చికిత్సకు పేరట సంగీత తరంగాలన థెరపీ ద్వారా పేషంటు మెదడు కుడి భాగంలోకి, చిన్న చిన్న శబ్దతరంగాలు మెదడు ఎడమ భాగంలోకి ప్రవేశ పెడ్తారట. ఈ శబ్ద తరంగాలు మాట్లాడే మాటల స్థాయిలో వుంటాయిట. ఈ ప్రయోగం తొమ్మండుగురు మూగ వారి మీద చేస్తే వారిలో ఏడుగురికి తక్కువ కాలంలోనే మాట్లాడే శక్తి వచ్చేసిందట చిన్న చిన్న మాటలు మాట్లాడ నారంభించారట.

103 ఏళ్ళకి 6 పెళ్ళిళ్ళు!

కేరళకు చెందిన మార్జానె డాంజువన్ అనే ఆయన కిపుడు 140 ఏళ్లట. తన జీవితంలో తానేనాడూ జబ్బు చెందినదీ, వో మందు వేసుకున్నదీ లేదన్నాడట. ఇప్పటి కాతడు ఆరుసార్లు పెళ్ళి చేసుకున్నాడట. మొదటి భార్యను తన 36 వ ఏట పెళ్ళి చేసుకున్నాడట. ఆమె పది మందిని కని, తనువు చాలించిందట. రెండో భార్యకు ఏడుగురు పిల్లలట. ఆ తరువాత మరో నలుగుర్ని చేసుకున్నాడట ఆరో పెళ్ళి నాటికాతనికి నూట మూడేళ్ళట ఆ పిల్లకు 30 ఏళ్ళట. మగవాడు దృఢంగా వున్నంత కాలం ఎంత మంది నయినా పెళ్ళి చేసుకోవచ్చునంటూ అంటాడట అనడూ మరి!

ఇద్దరు చవాన్‌లకి చేరిన కబురు!

ప్రధాని ఇందిరాగాంధి ఎస్. బి. చవాన్ను కలుసుకోవాలని చెప్తే ఆమె సెక్రటరీలలో ఒకరు సరిగా వినిపించుకోక వై. బి. చవానుకు కబురెట్టారట. ఈ లోగా మరొక కబురు ఎస్.బి. చవానుకూ వెళ్ళిందట. వై. బి. చవానుగారు టంచనుగా రమ్మన్న టయిముకు వెళ్ళి ప్రధాని ఆఫీసులో కూర్చున్నారట. ఆనక ఆయనకూ యీ తప్పు తెలిసిందట. మొత్తానికి మహారాష్ట్ర ముఖ్య మంత్రులుగా ఒక నాడు పనిచేసినయిద్దరు చవానులూ ప్రధాని ఆఫీసులో కలుసుకుని విడిపోయారట. ఎనీ ఫ్రిక్షన్? డోన్ట్.



వానికి 294 మెట్లున్నాయట. ఏడాదికి టూరిస్టుల మూలంగా 50 లక్షలు సంపాదించేదట.

ఫాలాక్షుని డైరీ

భయపెట్టే భవనం !

ఇటలీకిచెందిన పిసా అనే నగరంలో 1173వ సంవత్సరంలో బొనానో పిసానో అనే శిల్పి ఒక అద్భుతమైన భవనాన్ని నిర్మింపదలచి నగరంలో మిరకిల్స్ స్క్వేర్‌లో ఆరంభించి తెల్ల పాలరాతితో మూడంతస్థుల భవనాన్ని నిర్మించేసరికి ఆ భవనం వో పక్కకు వాలి పోయిందట. దాంతో ఆవూరి వారతన్ని వూరు నుంచి బహిష్కరించారట. ఆ తరువాత వో వంద సంవత్సరాలకు గియోవన్ని సిమన్ అనే శిల్పి మరో నాలుగంతస్థులు కట్టి ఆ ఒంపుతగ్గుతుందేమోనని ప్రయత్నించి విఫలుడయ్యాడట. అనక వో ఎనభై సంవత్సరాలకు టొమసో పిసానో అనే ఆయన ఎనిమిదో అంతస్థు, టూంబు కట్టేశాడట. ఈ విధంగా యీభవనం కట్టడానికి రెండు శతాబ్దాలు పట్టిందట. ఇప్పుడీ భవనం సుమారు అయిదు మీటర్లు ఒరిగి ఉందట. 800 ఏళ్లకుపైగా ప్రజలను భయపెడుతూనే స్థిరంగా వున్న యీ భవనమిహ ఎన్నాల్లో ఉండదనీ మహా అయితే వో పదేళ్లనీ ఇంజనీర్లు లెక్కలు కట్తున్నారట. టూరిస్టులు 1964 వరకూ యీ భవనం ఎక్కడానికి అనుమతి వుండిందట. ఇప్పుడు చుట్టూ ముళ్ల తీగలుకట్టి, దరిదాపులకు ఎవరినీ వెళ్ళనివ్వకుండా కాపలా కాస్తున్నారట. ఆ ప్రాంతాలలో కారుల హారనులవంటి వాటిని కూడా నిషేధించారట. ఈ ఎనిమిది అంతస్థుల భవనానికి 294 మెట్లున్నాయట. ఏడాదికి టూరిస్టుల మూలంగా 50 లక్షలు సంపాదించేదట.

నగ్నసాధువు ఘాతుకం !

పూనై జిల్లాకు చెందిన భోర్‌గిరి గ్రామంలోని కోటేశ్వరుని ఆలయంలో 45 సంవత్సరాల మహాదేవగిరి గోదావరి నంగా బాబా అనే వో సన్యాసి రాజుగారు పూర్తి నగ్నంగా తిరుగాట్టం బాగులేదనీ, ఆ ఆలయానికి వచ్చే ఆడవారికి యిబ్బందిగా ఉందనీ ఆదివాసి సంఘానికి చెందిన శ్రీపతి బావువాజీ అనే ఆయన ఆ సాధుగారికి నచ్చచెప్పబోయారట. దానికా సన్యాసి రాజుగారా శ్రీపతిని తన ఆశ్రమంలోకి తీసుకువెళ్లి గొడ్డలితో నరికి వో గోనెసంచిలో ముక్కలు వేసికట్టి, దాన్నితగులబెట్టేశారట. ఇది పోయిన ఏప్రియల్ 14 వ తేదీన జరిగిందట. పోలీసులు తీగలాగి డొంక కదిలించి యీ సాధును పట్టి, చట్టానికి ఒప్పగిస్తే చట్టం ఆతనికి యావజ్జీవ శిక్ష వేసిందట.

ఖైదీల కళ్లుపొడిచిన పోలీసులు !

బీహారుకు చెందిన భాగల్పూరు జిల్లాలోని పోలీసులు దోపిడీదారులను, ఖంది పోట్లను పట్టుకుని జైల్లో పెట్టి వారికి గుణపాటం చెప్పాలంటూ వారి కళ్లలో యాసిడ్ పోసి, వారిని గుడ్డివారిని చేస్తున్నారట. యాసిడ్ సమయానికి దొరక్క చేతికందిన మేకు పెట్టో సూది పెట్టో కళ్లు పొడిచేస్తున్నారట. 28 ఏళ్ల ఉమేష్ యాదవ్ అనే అతన్ని పట్టుకుని ఫిబ్రవరి 16 వ తేదీన ముజాహిద్‌పూరు జైలుకు తీసుకు వెళ్ళి అతని కళ్లల్లో ద్రావకం పోసి, గుడ్డి వాడయ్యాడని నిర్ధారణ చేసుకున్నాక యింటికి పంపేశారట. ఫిబ్రవరి నుంచి అక్టోబరు వరకూ భాగల్పూరులో మొత్తం 25 మంది ఖయిదీలను పోలీసులు అంధులుగా మార్చేశారట.

ఇదీ జీవితం

[14 వ పేజీ తరువాయి]

ముంగిట్లోనే వాలాయేమోనన్న భ్రాంతి కలుగుతూంది చూపరులకు.

"హలో శబరీ!" అంటూ పొడిగా ఆహ్వానించాడు కృష్ణ. అర్ధరాత్రి దాకా జరిగిన ఆ పార్టీలో, అయిదు నిమిషాలయినా ఏకాంతంగా మాట్లాడే అవకాశం దొరకలేదు.

"అవన్నీ ఇప్పుడెందుకు శబరీ! వచ్చింది ఈ రోజేగా, తర్వాత తీరిగ్గా మాట్లాడు కుందాం!" చివరకు ఎలాగో వీలు చూసుకుని విషయాన్ని కదిపిన శబరితో విసుగ్గా అంటూ గుంపులో కలసిపోయాడు శ్రీకృష్ణ.

ఆ మాటలకు ఆమె నవనాడులూ కృంగిపోయినాయి. ఆ తర్వాత కూడా అక్కడ వుండాలనిపించక వెంటనే బయట పడింది.

"బేబీ, ఒక్కమాట అడగనా" ఇంకా సంధ్య చీకట్లు విచ్చుకోని ఆ నాటి ప్రభాత వేళ, టాంక్ బండ్‌పై నెమ్మదిగా నడుస్తున్నప్పుడు అడిగాడు రాజశేఖరం.

ఏదో ఆలోచిస్తూ, అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తున్న శబరి ఆ మాటలకు వులిక్కిపడింది.

ఆ తత్తరపాటును గమనించి రాజశేఖరం ఆప్యాయంగా ఆమె అరచేతిని నొక్కాడు, "నాతో చెప్పకూడదా బేబీ" అంటూ. ముల్లోకాల్లోని అనురాగమంతా ఆ పలుకుల్లో కలబోసుకుని ఒలికింది.

"కాసేపు కూర్చుందాం డాడీ!" సమాధానం చెప్పకుండా, నీటికి అభిముఖంగా వున్న చెక్క బెంచీపై కూర్చుంటూ అంది శబరి.

అప్పుడప్పుడే చీకటి తెరలు విచ్చుకుంటున్నాయి. సూర్యభగవానుని ఆగమానానికి చిహ్నంగా ఆకాశమంతా ఎరుపెక్కింది. అరుణిమ దాల్చిన ఆ వాతావరణంలో వింతగా మెరిసిపోతున్న కూతురి ముఖాన్ని పరీక్షగా గమనించాడు రాజశేఖరం.

"నా జీవితంలో బాధ్యతాయుతమైన పదవులు చాలా చేపట్టానమ్మా! ఆ కాలంలో ఎంతోమంది నా ముందుకు వచ్చారు, ఎన్నో

ఇదీ జీవితం

సమస్యలు చెప్పుకున్నారు. మరెంతోమంది వారి జీవితాలను నా ముందు పరచి న్యాయం చెప్పమన్నారు. సాధ్యమైనంత వరకూ అందరినీ తృప్తిపరచాను బేబీ నా లైఫ్‌లో ఎన్నో చిక్కు ప్రశ్నలకు జవాబులు చెప్పాను. కాని... కాని ఈనాడు నా కూతురే జీవితంలో ఓడిపోతుంటే అదంతా వ్యర్థమనిపిస్తూంది. అవును బేబీ! జరిగిందేమిటో చెప్పమ్మా! అడిగేందుకు, తండ్రిగా నాకా మాత్రం బాధ్యత లేదంటావా?'' ఆవేదనగా అన్నాడు.

''మీతో కాక ఇంకెవరితో చెప్పుకోను. ఫిలాసఫీలో డాక్టరేట్ తీసుకున్నా, ప్రాక్టికల్‌గా మాత్రం మనుష్యుల మనస్తత్వాలు అర్థం చేసుకోవడంలో ఓడిపోయాను డాడీ! శ్రీకృష్ణను మనసారా ప్రేమించాను. అతడితో నా జీవితాన్ని వూహించుకున్నాను అభిమానాన్ని, అంతరంగాన్ని చంపుకుని, అతడి భవిష్యత్తు కోసం మీ ముందొకనాడు మోకరిల్లాను చివరకు అతడీనాడు యింతటి వాడవడానికి కారణమయ్యాను అయినా డాడీ నేను ఏ డబ్బుకోసమయితే అతడిని విదేశాలకు పంపానో, ఆ డబ్బే అతడిని కొనేసింది. కొత్తగా ప్రారంభించబోయే ఫ్యాక్టరీ పార్ట్‌నర్‌కొక చెల్లెలుందట. ఆమెను పెళ్లి చేసుకుంటానని ఎప్పుడో వాగ్దానం చేశాడట. ఆ వాగ్దానమే తన వున్నతికి మెట్లు వేసిందట. ఇప్పుడు కాదంటే తన బిజినెస్, అందులోని డబ్బూ, తద్వారా భవిష్యత్తూ అన్నీ నాశనమయి పోతాయట ఆ మాటలు విన్నాక మరోమాట మాట్లాడలేక పోయాను డాడీ! అలాంటి మనిషికి గతాన్ని గుర్తుచేస్తే నన్ను నేనే కించపరచుకున్నట్లవుతుందనిపించింది.'' తళ తళ మెరిసే తటాకంలోంచి అగ్నిగోళంలా పైకి లేస్తూన్న బాలభానుణ్ణి తదేకంగా చూస్తూ నిర్లిప్తంగా చెప్పుకుపోయింది.

భుజాలచుట్టూ చేతులు వేసి కూతురును దగ్గరగా తీసుకున్నాడు రాజశేఖరం. ''అవునమ్మా! నీవన్నదీ నిజమే. నీకు జ్ఞాపకముందో లేదో కాని, నేనొకనాడు చెప్పాను బేబీ! అతడి వ్యక్తిత్వంలో ఏదో అపశ్రుతి వుందని, మరేదో లోపముందని. కొందరంతే. జీవితంలోని ప్రతివిషయాన్నీ లాభనష్టాలతో బేరీజు వేస్తారు. సరే బేబీ! జరిగిందేదో జరిగి

సమత

ఈ దేశంలో కులాలు—
రాజకీయ నాయకుల
పొలాలు—
పండిస్తారు వాటిల్లో
పదవులు
కుట్టేస్తారు నిజాయితీ
పెదవులు—
కులం వాళ్ళకి కూడు
పెడుతుంది—
దాని బలం
వాళ్ళకి కూడ
పెడుతుంది—
ఈ వర్ణాలు తీసేస్తే
పండిస్తాం సువర్ణాలు—
అంటారు
మామూలు జనం
కులమత సామరస్య
సమత కోరుతుంది
మానవత!

చివుకుల రామేశ్వర్

పోయింది చేదు గతాన్నెప్పుడూ మందు గుళికలా మింగడం నేర్చుకోవాలి అప్పుడే భవిష్యత్తు ఆరోగ్యంగా, అందంగావుంటుంది'' అంటూ లేవదీశాడు.

అది జరిగిన రెండు నెలల్లోనే శబరికి ఢిల్లీ ట్రాన్స్‌ఫరయ్యింది. కారణాలు అడగాలనుకుని కూడా అడగలేక పోయాడు రాజశేఖరం, అర్థం చేసుకున్నాడిలా.

ఢిల్లీకి వెళ్లినాక, ఆ సంవత్సరం జరిగిన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో దేశమంతటికీ ప్రథమస్థానంలో వుత్తీర్ణురాలయి ఐ. ఏ. యస్. కి వెళ్లింది.

ట్రయినింగ్ అయిపోయి, ప్రొబేషను పూర్తిచేసుకొన్నాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని ఒక పబ్లిక్ రంగ సంస్థకు మానేజింగ్ డైరక్టరుగా నియమితురాలయింది. చార్జి తీసుకున్నరోజు— అన్నేళ్ల కృషికి ఫలితం కనిపించిన ఆ క్షణం సజల నేత్రాలతో పాదాలను స్పృశిస్తున్న కూతుర్ను లేవనెత్తి గుండెలకు హత్తుకున్నాడు రాజశేఖరం.

పది రోజుల తర్వాత ఒక ఆదివారం సాయంత్రం బంగళా ముందున్న లాన్‌లో కూర్చుని తాపీగా కాఫీలు చప్పరిస్తూ పిచ్చాపాటీ చెప్పుకుంటున్నారు రాజశేఖరం, శబరీ.

వారి ఏకాంతాన్ని భంగపరుస్తూ వచ్చాడు జవాను, "ఎవరో ఒకావిడ మిమ్మల్ని చూడాలంటుంది మేడమ్" అంటూ.

ఛార్జి తీసుకున్న మరుక్షణం నుండే ఎందరో పెద్ద మనుష్యుల కొత్త మేనేజింగ్ డైరెక్టరు ప్రాపకం కోసం రాకపోకలు సాగించే ప్రయత్నాలు చేశారు. ఒక విధమైన క్రమశిక్షణలో వ్యక్తిత్వాన్ని మలచుకున్న శబరికి ఆ పద్ధతులంటే, అలాంటి మనుష్యులంటే విపరీతమైన అసహ్యం. చివరకు ఇక భరించలేక, ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇంటివద్ద ఎవరినీ చూడకూడదని నిర్ణయించుకుంది. ఇప్పుడెవరీమె! తనతో ఏంపని! ఆలోచిస్తూండిపోయింది.

"పంపించు!" రాజశేఖరమే కల్పించుకుని చెప్పాడు.

దాదాపు పాతికేళ్ళుంటాయేమో! మాసిన పైటను బుజాలనిండుగా కప్పుకుని బెదురుతూ వచ్చిందావిడ. ఆమెను గుర్తు చేసుకోవాలని విఫల ప్రయత్నం చేసి విఫలురాలయింది శబరి.

"మిమ్మల్నెప్పుడూ చూసిన గుర్తు లేదు." పరీక్షగా చూస్తూ అంది.

"నిజమే! మీరు నన్నెప్పుడూ చూడలేదు. నేను శ్రీకృష్ణగారి భార్యను." నేలచూపులు చూస్తూ చెప్పింది.

ఆ పేరు వింటూనే తృళ్ళి పడింది శబరి. ఈవిడ శ్రీకృష్ణ భార్యా! మరి ఈ దీనావస్థ ఏమిటి? అంత ఆస్తి ఏమయినట్టు! తనను చూడాలనుకుంటే అతడే రావచ్చుకదా! అప్రయత్నంగానే చూపులు ఆవిడ ముఖంపైకి పారాడాయి. మబ్బుల్లోని చంద్రునిలా గుడ్డిగా మెరుస్తూంది నుదుటిపైన తిలకం. ఈవిడకు తనతో ఏంపని?

చెలరేగుతున్న ఆ సంఘర్షణను విన్నట్టుగా తనే చెప్పింది ఆవిడ– "అమ్మగారూ! విలువయిన మీ కాలాన్ని వృధా చేయకుండా నేను వచ్చిన పని విన్నవించుకుంటాను. విన్నతర్వాత మీరే నిర్ణయం తీసుకోండి. మూడేళ్ళ క్రితం మేం పెళ్ళి చేసుకున్న కొద్ది రోజుల్లోనే వారికి కేన్సరని చెప్పారు. ప్రారంభ దశలో వుందని, అమెరికా వెళ్ళి ఆపరేషను చేయించుకుంటే బ్రతికే అవకాశముందని డాక్టర్లు సలహా యిచ్చారు. వున్న యిల్లును అమ్మేసి, దానికి తోడుగా దాచుకున్న డబ్బునూ తీసుకుని అమెరికా వెళ్ళాము. రెండు లక్షలకు పైగా ఖర్చయిందప్పుడు. ఆ సంవత్సరం మేమిక్కడ లేనందువల్ల ఫ్యాక్టరీలో విపరీతమైన నష్టం వచ్చిందన్నారు. అది భర్తీచేసేందుకు పెట్టుబడి లేక మా వాటా అమ్ముకోవలసి వచ్చింది..." క్షణంసేపు చెప్పడం ఆపి– పైట చెంగును నోటి కడ్డంగా నొక్కి పట్టిందావిడ, వచ్చే దుఃఖాన్నాపుకుంటూ.

కొయ్యబొమ్మలా, కనురెప్పకూడా కొట్టకుండా వింటున్న శబరిలోని నరాలన్నీ జివ్వుమన్నాయి 'ఓహ్... కృష్ణా... కృష్ణా' అనిర్వచనీయమైన ఆవేదన ఏదో గుండెలను పిండివేసింది.

కాసేపయినాక మళ్ళీ ఆవిడే చెప్పడం ప్రారంభించింది– "మీ వద్ద యిలా సిగ్గు విడిచి చెప్పుకుంటున్నందుకు, నేను చచ్చిపోతే బాగుండు ననిపిస్తూందమ్మగారూ! మీ ముందుకు వచ్చి మీతో ముఖాముఖిగా మాట్లాడే ధైర్యం వారికి లేదు. కాని.. కాని ...నన్ను చూడండమ్మా! నేను వారి భార్యను. వారి బిడ్డకు తల్లిని. వారికోసం – అభిమానం, సిగ్గేమిటి? ప్రాణాలయినా సరే విడిచిపెట్టడానికి వెనుకాడను. అందుకే నమ్మగారూ! మా పరిస్థితినంతా మీతో విన్నవించుకొనేందుకు ఇలా వచ్చాను."

"అదేంలేదు. చెప్పండి." అప్రయత్నంగా ఆ మాటలు పెదాలు దాటి వచ్చినాయి.


"ఆపరేషను చేయించుకుని తిరిగివచ్చిన తర్వాత సంవత్సరం దాకా వున్న వస్తువులు అమ్ముకుని బ్రతికాము. ఆ కాలంలో ఆయనే పనీ చేయలేకపోయారు. కాని ... కాని అమ్మగారూ, ఏడాది నుండి మా పరిస్థితి మరీ హీనంగా వుంది. ఆయనకు మందులు కొనడానికి కూడా వీలు కావడంలేదు." కన్నీటిపొర ఒకటి కంఠానికి అడ్డురావడంతో మళ్ళీ ఆగిపోయిందావిడ.

శబరి కళ్ళు కూడా చెమ్మగిల్లినాయి. "మరి...మరి...నేనేంచేయగలను...ఏం చేయగలనో చెప్పండి!" బలవంతంగా అంది.

"మీ కార్పొరేషనుకు ఎంప్లాయిమెంట్ నుండి ఎల్డీసీ వుద్యోగాలకోసం లిస్టు పంపారు. కానీ సీనియార్టీ లేదని– వాళ్ళు నా పేరును రికమండ్ చేయలేదు. అయినా ... అయినా ...అయినా మీరు తలచుకుంటే..." ఆ వాక్యాన్ని పూర్తిచేయలేక మధ్యలోనే బొటనవేలితో వచ్చికపై గీతలు గీస్తూ నిలబడింది.

గాఢంగా నిట్టూర్చింది శబరి. కళ్ళు మూసుకుని అప్పటిదాకా విన్నదంతా నరనరాల్లో జీర్ణంచేసుకుంటూ వుండిపోయింది. అప్పటిదాకా కేవలం శ్రోతగానే మిగిలిపోయిన రాజశేఖరం కూడా ఆ క్షణం కూతురు నుండి వచ్చే సమాధానం కోసం నిరీక్షించాడు.

"నన్ను క్షమించమ్మా! రూల్సుకు విరుద్ధంగా మా కార్పొరేషనులో మీకు వుద్యోగం యివ్వలేము. కాని, కాని, మీ వారికీ నాకూ గతంలో వున్న పరిచయాన్ని పురస్క



ఇది జీవితం

రించుకుని, మీరు అంగీకరిస్తే మాత్రం ఆర్థికంగా సహాయం చేయగలను అంతకన్న ఎక్కువగా నేను మాత్రం ఏం చేయగలను? ఏం చేయగలనో మీరే చెప్పండి !'' ఎంతో ఆలోచించిన మీదట ఒక్కొక్క అక్షరాన్ని అతి జాగ్రత్తగా తూచి చూచి చెప్పింది. చెప్పాక గుండెలపై నుండి ఏదో బరువు దించుకున్నట్లుగా తేలిగ్గా శ్వాస తీసుకుంది.

నిల్చునే వున్న ఆవిడ మాత్రం తలెత్తి తేరిపార చూసింది శబరివేపు. క్రమక్రమంగా పాలిపోయిన పెదాలు బలహీనంగా విచ్చుకున్నాయి– ''మీ వుదార స్వభావానికీ, స్నేహానికీ, మీరిచ్చే విలువకు కృతజ్ఞతలమ్మగారూ ! మీ నాన్నగారి గురించి, మీ గురించి వారంతా చెప్పారు. మీరిప్పుడు చెప్పిన ప్రతి అక్షరాన్నీ వారి నోటివెంట మొదటే విన్నాను. అయినా మా పరిస్థితులు... గుండెల్లో ఓ మూల మినుక్కు మినుక్కుమనే ఏదో ఆశా... అవే నన్నిక్కడికి నడిపించినయి సరేనమ్మగారూ ! అవకాశమొస్తే మళ్ళీ కలుసుకుంటాను. ఇప్పటికి సెలవిప్పించండి'' అనేసి అడుగులో అడుగు వేసుకుంటూ అతి నెమ్మదిగా, నీడలా కదలిపోయిందామె.

ఆమె వెళ్ళిన ఆ బాటవేపే చూస్తూ చిత్తరువులా కూర్చుండిపోయిన శబరి, ''ఏమ్మా! బాధ పడ్తున్నావా?'' అన్న తండ్రి వేపు బేలగా చూసింది. ఆ కళ్ళనిండా మెరిసే కన్నీరు. ఆ వలయాల్లో చిక్కుకుని వూగిసలాడే ఎన్నో ప్రశ్నలు...మరెన్నో సందేహాలు... ఏవేవో తెలియని భయాలు...

అవన్నీ చదివినట్లుగా మందహాసం చేశాడు రాజశేఖరం– ''జననమనే ఆదికీ...మరణమనే అంతానికి మధ్యన గజిబిజిగా ప్రయాణం సాగించే యీ జీవితంలో మనం వూహించని ఎన్నో విషయాలు అతి మామూలుగా జరిగిపోతాయమ్మా! ప్రకృతినే శాసించగలననుకునే మనిషిని భుజంతట్టి ''ఇదీ జీవితమంటే!'' అంటూ ఎప్పటి కప్పుడు హెచ్చరిస్తూనే వుంటుంది జీవితం. అవునమ్మా...! ఇదే జీవితమంటే!'' ఆ జీవితాన్నంతా రంగరించి పోసుకున్న యోగిలా చెప్పుకుపోయే తండ్రి వేపు మరింత బేలగా చూస్తున్న శబరిలో, అప్పటిదాకా మెలికలు తిరిగిపోతున్న వ్యథంతా కన్నీటి చుక్కలయి క్రిందికి రాలింది.

హిమాలయ పర్వతాలు లేవంటే...

ఏమంటావ్? లేవన్నవాళ్లకు బుద్ధి శూన్యం అంటాం. "హిమాలయ పర్వతాలు అనేవి అసలు లేనేలేవు, ఆ పర్వతాలు మనుష్యుల ఊహాచిత్రాలు మాత్రమే. వాటిని నేను ఎన్నడూ చూడలేదు. కనుక అవి ఉన్నాయి అంటే నేను మాత్రం నమ్మను" అని ఎవరైనా చెబితే మనం ఏమంటావ్? వాళ్ళు బుద్ధిహీనులు అనేస్తాం నిష్కర్షగా.

ఎంచేతనంటే, హిమాలయ పర్వతాల్ని మనం చూడనంత మాత్రాన అవి లేకపోలేదు. మనం చూచినా చూడకపోయినా, మనకు తెలిసినా తెలియకపోయినా హిమాలయ పర్వతాలు అనేవి ఉన్నాయి. వాటిని చూచినవాళ్ళు చెబితే వింటున్నాం. విశ్వసిస్తున్నాం. వాటినిగూర్చి పుస్తకాల్లో రాస్తే చదువుతున్నాం. నమ్ముతున్నాం కానీ విషయం ఏమిటంటే, మనం ఎవరు నమ్మినా నమ్మకపోయినా హిమాలయ పర్వతాలు అనేవి ఉన్నవి. మన నమ్మకం అపనమ్మకం అనేవి సత్యాన్ని ఏమాత్రం మార్చలేదు.

అలాగే మనం నమ్మినా, నమ్మకపోయినా, మనం చూచినచూడకపోయినా దేవుడనేవాడు నిస్సందేహంగా ఉన్నాడు. మనం చూడనంతమాత్రాన, మనకు తెలియనంత మాత్రాన దేవుడు లేకపోడు. దేవుడు ఉన్నాడు. ఆయన అనాదిగా ఉన్నాడు. అంటూ అన్ని మతగ్రంథాలు ఉద్ఘాటిస్తున్నాయి "ఉన్నవాడను" అనేది దేవుడి నామాల్లో ఒకటిఅని బైబిలు పవిత్ర గ్రంథం చెబుతోంది. పైగాదేవుడులేడు అన్చెప్పేవాళ్ళు బుద్ధిహీనుల అని కూడ బైబిల పవిత్ర గ్రంథం ప్రబోధిస్తోంది. ఇంకోమాటలో చెప్పాలంటే దేవుడు ఉన్నాడని తెలిసికొన్నవాళ్ళు, ఒప్పుకొన్నవాళ బుద్ధిమంతులనేగా అర్థం. కాకపోతే దేవుడున్నాడని తెలిసి, ఆ దేవుడికి విరోధంగా జీవిస్తుంటారు కొందరు ప్రబుద్ధులు.

దేవుడు ఆది సంభూతుడు, ఆశ్చర్యకరుడు, అదృశ్యస్వరూపుడు, సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞాని, సర్వాంతర్యామి, సకల సృష్టికర్త పావనమూర్తి అపద్బాంధవుడు, ప్రేమస్వరూపుడు, సత్యమూర్తి, అదేవుడ యేసుక్రీస్తు ప్రభువుగా మరియమ్మ అనే వో కన్య గర్భాన ఈ లోకంలో ఒకప్పుడు జన్మించాడని బైబిలు వేదగ్రంథం నిరూపిస్తుంది. సుమారు 1980 సంవత్సరాల క్రితం ఈలోకంలో యేసుప్రభువు అవతరించినట్టు చారిత్రాత్మక ఆధారాలు కూడ అనేకం ఉన్నాయి. ఆయన జన్మతేదీ ఫలానా అని యిదమిద్ధంగా తెలియకపోయినా, ఆయన జన్మించాడనే పరమ సత్యాన్ని మరోసారి మానవజాతి జ్ఞాపకం చేసుకొనేందుకే ఈదినాల్లో క్రీస్తుజయంతి (క్రిస్మసు) పండుగ ప్రపంచ వ్యాప్తంగా, కన్నులపండువగా, మహావేడుకగా ఆదరించబడుతోంది. అదిగో, ఆ దేవదేవుడు యేసు స్వామిని గూర్చి మనం తెల్సికోవడ మన ఆధ్యాత్మిక జీవనప్రగతిలో మరోమెట్టు ఎక్కడం కాదంటారా ?

అలాఅయితే ఆ దేవుడ్ని గూర్చి మరింత విపులంగా తెలియజేసే 300 పేజీలు గల ఓ చక్కని పుస్తకం కోసం నేడే ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి!

—బి. ఎ. ప్రతాప్ కుమార్.

ఉచితం! **ఉచితం!!**

దేవుని శాశ్వత - ప్రేమను తెలిసికొని నిత్యజీవనను పొందకోరేవారు నేడే మాకు వ్రాయండి. మీకు ఉచితంగా 300 పేజీలుగల చక్కని పుస్తకమును మా తపాలా ఖర్చులతో పంపగలము.

ఎ. యం. జి.

పోస్టు బాక్స్ నెం. 1820, హైదరాబాదు–500020 (ఆం.ప్ర.)

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

పి. జి కోర్సులు :

రాజాబహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల రజితోత్సవం ముగింపు సమావేశంలో డిసెంబర్ 6 వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ జి. రాంరెడ్డి ప్రసంగిస్తూ, మహిళా కళాశాలలోను, నగరంలోని మరి కొన్ని చోట్ల పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ఏర్పాటు చేయడం ఆలోచనలో వుందన్నారు. రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడికుప్పుస్వామి తమ ప్రసంగంలో మహిళలు విద్యారంగములో ముందుకు రావడాన్ని ప్రశంసిస్తూ, కొద్ది రోజులలో పురుషులకు రిజర్వేషన్ కల్పించవలసిన పరిస్థితి ఏర్పడుతుందేమోనని చమత్కరించారు భారత దేశంలో సహస్రాబ్దాల క్రితమే స్త్రీలకు వోటు హక్కు వుందన్నారు. ఒరిస్సా మాజీ గవర్నర్ మీర్ అక్బర్ అలీఖాన్ తమ ప్రసంగంలో రాజాబహదూర్ వెంకటరామారెడ్డి తమకు గల సన్నిహితత్వాన్ని తెలిపారు.

ఊరికొక పరిశ్రమ :

గ్రామానికొక బస్సు — అన్నారు మునుపటి ముఖ్యమంత్రి. ప్రస్తుత ముఖ్యమంత్రి గ్రామానికొక చిన్న పరిశ్రమ అనే నినాదమిస్తున్నారు. ప్రజాసేవలో 50 రోజులు- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య సారథ్యంలో అనే చిన్న పుస్తకంలో పైన పేర్కొన్న నినాదం వంటి ఆదర్శాలు చాల ఉన్నాయి. ఈపుస్తకం న్యూఢిల్లీలో జరిగిన ఇందిరాకాంగ్రెస్ ఏ. ఐ. సి. కి అందజేశారు. ఈ పుస్తకంలో ప్రధానాంశాలివి: ఏనిమిదిజిల్లాలలో పారిశ్రామిక కేంద్రాలుఏర్పాటు చేస్తారు. లక్షా 30 వేలయకరాల మిగులు భూమిని పేదలకు పంచుతారు. ఈ ఏడు బలహీనవర్గాల కోసం నాలుగు లక్షల ఇళ్లు నిర్మిస్తారు. విజయనగరం జిల్లా సాలూరులో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తారు ప్రతిపక్ష నాయకుడు శ్రీ వెంకయ్య నాయుడు అన్నట్టు, ఈ ప్రభుత్వం కేవలం టాకింగ్ ప్రభుత్వం కాక పైవన్నీ అమలు అయితే నిత్యకల్యాణం పచ్చతోరణమే.

రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి :

కొన్ని నెలలుగా తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉంటున్న శ్రీ అల్లాడి కుప్పుస్వామిని నవంబరు 23వ తేదీ నుంచి ఖాయపు ప్రధానన్యాయమూర్తి అయ్యారు ఆ నాడు ఆయనతో గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ కుప్పుస్వామి ప్రముఖ న్యాయవాది, ఉమ్మడి మద్రాసు అడ్వకేట్ జనరల్, భారత రాజ్యాంగ సభ్యులుఆయిన శ్రీ అల్లాడి కృష్ణస్వామి కుమారులు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు గుంటూరు హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌కు వచ్చారు. పెక్కు సాంఘిక, సాంస్కృతిక సంస్థలతో ఆయనకు సంబంధం వుంది సుర భారత సమితి అధ్యక్షులు. ప్రముఖ జడ్జి, క్రీడాకారులు. న్యాయనిష్ఠగలవారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ రజతోత్సవాలు :


నవంబర్ 1వ తేదీ నుంచి 25వ తేదీ వరకు, ఆంధ్రప్రదేశ్ అవతరణ రజతోత్సవాలను ప్రభుత్వం నిర్వహించింది తదంగంగా కళాప్రదర్శనలు ప్రదర్శనా శకటాల వూరేగింపులు: సమావేశాలు, కవి సమ్మేళనాలు జరిగాయి. ఈ కరువుకాలంలో ధరల పెరుగుదలతో సతమతమయిన జనంలో ఉత్సాహం ఏదీ ? ఉత్సవాల జనంలో ఆసక్తిలేనందున వెలవెలబోయాయనే చెప్పవచ్చు సమైక్య భావాన్ని కలిగించకపోగా జనతాపార్టీ నాయకుడు శ్రీ వెంకయ్యనాయుడు అన్నట్టు 25సంవత్సరాలు కాకముందే ఈ ఆర్భాటం ఎందుకనే విమర్శనాడా జనంలో బయలుదేరింది.

విద్యార్థి నాయకులకు సన్మానం :

ఇటీవల నగరంలోని వివిధ కళాశాలలో జరిగిన విద్యార్థి సంఘాల ఎన్నికలలో గెలుపొందిన వారిని యువజన కాంగ్రెసు (ఐ) రాష్ట్ర కమిటీ నవంబర్ 12వ తేదీన సన్మానించింది. విద్యార్థి నాయకులను యువజన కాంగ్రెసు (ఐ) సన్మానించడం ఇదే తొలిసారి. వివిధ కళాశాలలకు చెందిన 65 మంది నాయకులు ఈసన్మానసభకు హాజరయ్యారు. ఈ సభకు యువజన కాంగ్రెసు రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ, విద్యార్థి నాయకులు తమప్రయోజనాలకోసం మంత్రులచుట్టూ, అధికారుల చుట్టూ తిరగడం మానేసి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని సలహా ఇచ్చారు. రాష్ట్ర కాంగ్రెసు(ఐ)అధ్యక్షుడు శ్రీ అజీజ ప్రసంగిస్తూ, సమస్యల కోసం జరిగే పోరాటంలో విద్యార్థులు, యువకులు సంఘటితం కావాలన్నారు.

ఉపశ్రుతి :

"మన ముఖ్య మంత్రికి 9వ సంఖ్యఅదృష్ట సంఖ్య అని 'ఇండియా టు డే' వ్రాసింది. దాని ప్రకారం మరి ఇద్దరుమంత్రులను నియమిస్తే 6 + 3=9 అవుతుంది, అన్నారొకరు నాతో. ప్రక్కనే ఉన్న శ్రీ చామకూర్తి శేషగిరిరావు అన్నారు గదా "అప్పుడు సరిపోతుంది. పూర్వం జైనుల కృత్రిషష్టి శలాకాపురుషులున్నారు. తమిళులకు అరువత్తు మూవర్ నాయనార్లు ఉన్నారు. మనకూ ఆ సంఖ్య కలిసొస్తుంది" అని.



చిలకలూరిపేట కళాసదస్సు కార్యక్రమములో పాల్గొన్న నవలా రచయిత్రి శ్రీమతి పవని నిర్మల ప్రభావతికి షీల్డు బహూకరిస్తున్న డాక్టర్ కందిమళ్ల జయమ్మ.

అవీ...ఇవీ...అన్నీ

కాగితం పడవ

శ్రీ వీరాజీ రాసిన పదహారు కథలున్న కాగితం పడవ సంపుటంలో 'ప్లాట్ ఫాం', వాయు, లక్ష్మి, సావిత్రి గ్రహించిన సత్యం, కరివేపాకు, లాంటి ప్రాచుర్యం పొందిన కథలున్నాయి ముఖ చిత్ర రచన శ్రీ శంకు పుటలు 208 వెల పది రూపాయిలు, ప్రతులకు. మారుతి పబ్లికేషన్స్, ఏలూరురోడ్, విజయవాడ—2కి వ్రాయాలి

మానవాళికి మహత్తర సందేశం

20+5 సూత్రాల మీద శ్రీ ముదునూరి ఆంజనేయరాజు రచన, పుటలు 65, వెల తెలియదు. ప్రతులకు రచయిత పేర శింగవరం, కొవ్వూరు తాలూకా, ప. గో. జిల్లాకి వ్రాయాలి.

బాలల ఆరోగ్య పరిరక్షణ

డా. దమ్మలపాటి బ్రహ్మసింహం వ్రాసిన ఆరోగ్య సూచనల గ్రంథం వెల 3రూపాయలు. ప్రతులకు రచయిత పేర పోలి క్లినిక్, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లాకి వ్రాయాలి పుటలు సుమారు 64.

కవితా మంజూష

సహజ కవితా మాస నిమ్మకాయల సుబ్బారావు కవితాసంపుటం: వెల రు. 1—70, పుటలు 46. ప్రతులకు రచయిత పేర, తిలక్ వీధి, కాకినాడకు వ్రాయాలి.

సామాన్యుని సణుగుడు

1975మార్చి నుండి వీక్లీలో వెలువడ్డ వీరాజీ, సామాన్యుని సణుగుడులో కొన్ని ఎన్నికైన వాటిని 225 పుటల సంపుటం మేరకు వెలువరించే ఈ సంపుటానికి డా దాశరథి పీఠిక వ్రాశారు. ముఖ చిత్ర రచన రాజేంద్ర. వెల 10 రూపాయలు, ప్రతులకు : మారుతీ పబ్లికేషన్స్, ఏలూరు రోడ్డు విజయవాడ—2కి వ్రాయాలి

మనవి

ఉత్తరాలు రాసేవారు

* పూర్తిగా తెలుగు లిపిలోనే రాయాలనీ,
* వారి పేరు, పూర్తి చిరునామా కూడా రాయాలనీ,
* మనవి చేసుకుంటున్నాము.

— సంపాదకుడు

ఉ త్త రా లు

(7వ పేజీ తరువాయి)

ఈ వారం స్పందన చదివేసరికి హృదయాలు ద్రవయ్యాయి. నానమ్మ చనిపోవడంతో నిజంగా బాధతో అదోలా ఫీలయ్యాం. సీరియల్ వాస్తవత సంతరించుకొని ఉంది. పాపం! చంపా అందరూ ఉన్నా ఒంటరిదే, నానమ్మ లేకపోవటం తీరని లోటు గదా!

ప్రేమిస్తే ఏమవుతుంది? చదువుతుంటే చివరకు ఏమవుతుంది? అన్న ఉత్కంఠ పెరిగి పోతూంది

మటికాన ప్రకాష్ [విజయనగరం]

కథలు

28 10 80 వారపత్రికలో ప్రచురించిన పొగమంచు కథ చాల బాగుంది. రచయిత్రి భాగవతుల గాయత్రిగారు ఒక దృక్కోణం నుండే అంతర్రాష్ట్ర వివాహాలవల్ల వచ్చే సమస్యలను వివరించారు రెండో దృక్కోణంలో సర్దుబాటు దొరణి ఉన్న సందర్భాలు, ఎంతో అన్యోన్యంగా జీవితాలు గడుపుతున్నవారు అనేకులను చూడవచ్చు ఏమైనా మంచి థీమ్‌ను ఎత్తుకున్న గాయత్రిగారికి అభినందనలు అందజేయగలరు.

వాణినాథరావు [బొంబాయి]

*　　*　　*

12 12 80నాటి ఆంధ్రపత్రిక నటుడు కృష్ణంరాజు ముఖచిత్రంతో చాల అందంగా ఉంది. రాగలహరి సీరియల్ మొదట్లోనే ఆకట్టుకుంది. ప్రేమిస్తే ఏమవుతుంది? కథ చదువుతున్నంతసేపు ఎంతో ఉత్సాహంగా ఉంటూంది. చివరకు ఏ విధంగా ముగుస్తుందో వూహించలేని విధంగా ఈ కథను తీర్చిదిద్దారు.

డి. లక్ష్మి అన్నపూర్ణ, జి. కుమారి, డి. దాక్షాయణి [తెనాలి]

డాక్టర్ సలహాలు

— డా॥ కె. వెంకటేశ్వరరావు

వి. ఆర్. వి. — రామపురం

నా వయస్సు 30 సం. లు. నాకు నెలరోజుల క్రితం పిచ్చి కుక్క కరచినది. డాక్టరు సలహాపై ఎ. ఆర్. వి. ఇంజక్షన్‌లు పది తీసుకున్నాను. వరుసగా 3 ఇంజక్షన్‌లు తీసుకున్న తర్వాత 4 వ ఇంజక్షను మందు 1 సి.సి. మటుకు శరీరంలోనికి ఎక్కి 2 సి.సి.లు క్రింద పోయినది. ఆ తరువాత 6 ఇంజక్షనులు సక్రమముగా చేయించుకున్నాను. 2 సి.సి. ల మందు పోయినందు వల్ల ఏమైనా ప్రమాదమా? నాకు యిప్పటి వరకూ ఏమీ తేడా కనిపించలేదు. మీ సలహా ఏమిటి?

ఈ ఇంజక్షన్లు తీసుకుని ఇన్ని రోజులవటం దృష్ట్యాను, మీకు ఇంతవరకు ఏ రోగ లక్షణం కనబడక పోవటం దృష్ట్యాను ఈ విషయాన్ని గురించి మీరు బాధ పడనవసరం లేదు. మన శరీరంలోనికి కావలసినది "యాంటి బాడీస్" ఈ యాంటీ బాడీస్ ఉత్పత్తి ఇంజక్షన్లు ఇవ్వటం ద్వారా జరుగుతుంది. రోగ నిరోధకంగా ఇంజక్షన్లు వాడటం వల్ల యాంటీ బాడీస్‌ఉత్పత్తి సరిగా ఉంటే ఏ ప్రమాదమూ రాదు. మందు కొంచెం నష్టమయినందు వల్ల ఎక్కువ నష్టం ఉండదు.

వి. వి. — చాగల్లు

ఈ రోజుల్లో స్త్రీలకు ఎక్కువగా గర్భసంచికి పుండు అని, చీము పట్టినదని గర్భ సంచి తీసి వేస్తున్నారు కదా. ఇది తీసివేసినందువల్ల దాంపత్య సుఖంలో స్త్రీకిగాని పురుషునికిగాని అసంతృప్తి ఉంటుందా?

గర్భసంచి తీసివేయటం వల్ల ఇరువురికీ అసంతృప్తి ఉండే అవకాశం ఉండదు. పోతే ఆపరేషన్ జరిగిందనే దాని దృష్ట్యా వారి వారి దృక్పథాలలో వచ్చే మార్పువల్ల అసంతృప్తిగా ఉందనేటట్లు ఉంటుంది. అంతే!

ఎమ్. వి. కె. ఎస్. ఆర్. ఏస్. — సాలూరు

నా వయస్సు 23 సం.లు. నా కళ్ల నుండి విపరీతంగా నీళ్లు కారుతాయి. కళ్లు మంటలుగా ఉంటాయి. అలాగే ముక్కు నుండి కూడా జలుబు వచ్చినట్లుగా ఎప్పుడూ నీళ్లు కారుతాయి. వీటన్నింటికీ కారణమేమిటి?

నరాల ప్రేరేపణ వల్ల కొందరికి కన్నీటి ఉత్పత్తి అధికంగా ఉంటుంది. ఇలా అధికంగా కన్నీరు ఉత్పత్తి — అవటం వల్ల ఆ కన్నీరు కను రెప్పలలోని నాళాల గుండా ముక్కుకి చేరవేయబడుతుంది. అందువల్ల ఎప్పుడూ జలుబు చేసినట్లుగా ఉంటుంది.

నేత్ర వైద్యుల సలహా ప్రకారం మందులు వాడిచూడండి.

కె. వి. — వైజాగ్

సుఖవ్యాధి ఎలా వస్తుందో తెలిసింది గాని లక్షణములు, స్త్రీలలో, పురుషులలో ఉంటుందో తెలుప ప్రార్థన. ఈవ్యాధికి నివారణోపాయము ఏమిటి? ఈ వ్యాధి లక్షణములు వె ఎలా ఉంటాయి? ముదిరాక ఎలా ఉంటాయి సోకిన ఎన్ని రోజులకు ఎక్కువగా తయారవుతుంది? సుఖవ్యాధి ఉన్న స్త్రీలు గర్భం ధరిస్తే ఆ శిశువుకి ఏమయినా అవలక్షణాలు ఏర్పడతాయా? ఆ శిశువు ఏమైనా బాధలకు గురి అవుతుందా?

సుఖవ్యాధులలో చాలారకాలు ఉన్నాయి. సిఫిలిస్, గొనోరియా, షాంక్రాయిడ్, లింఫో గ్రానులోమా వెనీరియం, గాన్యులోమా ఇన్‌గ్వయినా అనేవి ముఖ్యమైనవి. రోగాన్ని బట్టి లక్షణాలు మారతాయి.

జననేంద్రియాలలో పుండు, చీము కారటం, గజ్జలలో బిళ్ల కట్టడం, చర్మంలో పొడలు పొడలుగా రావటం, మూత్రబంధం, దృష్టి మాంద్యం, నరాల బలహీనత, మెదడు చెడిపోవటం మొదలైనవన్నీ సుఖరోగాలు ఉన్నవారికి వేర్వేరు దశలలో కనపడే లక్షణాలు.

ఈ సుఖ రోగాలు ఉన్న స్త్రీలు గర్భం ధరిస్తే ఈ రోగం పిల్లలకి వచ్చే అవకాశం ఉన్నది.

కె. ఎస్. — తిరుపతి

పురుషులకన్నా స్త్రీలకు కామము ఎక్కువ అంటారే. బహిష్టు నిలిచిన తరువాత కూడా వారి కామవాంఛ ఉంటుందా ? బహిష్టు నిలిచిన మళ్లీ గర్భము ధరించే అవకాశము ఉం

బహిష్టు నిలిచిన తర్వాత స్త్రీలకి కా ఎక్కువగా ఉండదు. బహిష్టు నిలిచిన గర్భం రాగల అవకాశం ఉండదు. ఎ వారికి బీజోత్పత్తి (హోవమ్) జరగదు సుక.


వి. జె. — మాడుగుల

స్త్రీ బహిష్టు అయిన 14వ రోజు ముం 3 రోజులు తరువాత 3 రోజులు సంభోగవ మానివేస్తే గర్భ నిరోధం అవుతుందని చదివాన. ఈ పద్ధతి ఎంతవరకూ సఫలం అవుతుంది ఏ పరిస్థితులలోనూ గర్భధారణ అవుటకు అ కాశమున్నదా?

దీనిని "సేఫ్ పీరియడ్" అని అంటారు. కా ఈ "సేఫ్ పీరియడ్" బుతుక్రమం సక్రమంగా న లంలో జరిగేవారికి మాత్రమే వర్తిస్తుంది. బుతు క్రమంలో అవకతవకలు ఉన్నవారికి ఈ "సే పీరియడ్" 14వ రోజుకి ఒక వారం ముందూ, ఒ వారం వెనుకా మినహా రోజులకి మాత్రం పరిమి చేయాలి.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

1906 నుండి 1960 వరకు 20 లక్షల మంది సింగర్* సొంతదార్లుగా గర్వించారు...



సింగర్ వారు 125 ఏళ్ళ క్రితం ప్రపంచంలో మొట్టమొదటి కుట్టు మెషీన్‌ని పరిచయంచేసారు. ఈ నాటికి ఒక కోటి మెషీన్లకుపైగా ప్రపంచమంతటా అమ్మారు. భారతదేశంలో పురాతనమైన కుట్టు మెషీన్లు ఏవంటే సింగర్ మెషీన్ మరి. వాటిలో కొన్ని ఈ నాటికి బాగా పనిచేస్తున్నాయి.


నేడు మెరిట్* ఆ కుట్టు మెషీన్ యొక్క ఘనమైన సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. ఎన్నుకునేందుకు విస్తృత శ్రేణి. ప్రతి అవసరానికి ప్రతి వారి బడ్జెట్‌కి అనువైన మోడల్ దొరుకుతుంది.

అందుబాటులో ఉండే వాయిదాల పద్ధతి పథకాలున్నాయిగనక మెరిట్ కొనడం ఎంతో సులభం. నెలల వారీగా చెల్లిస్తూ వాయిదాలలో మెరిట్* కొనండి. కుట్టడం ప్రారంభించి దాంతో పాటే పొదుపు చేయడం కూడా మొదలెట్టండి.

దేశమంతటా వ్యాప్తిచెందిన డీలర్ల సముదాయం వలన మీరెప్పుడు కావాలన్నా, మీరెక్కడున్నాసరే సమర్థవంతమైన సేవాసౌకర్యం లభించి తీరుతుంది. అందువలన మెరిట్* సూయింగ్ మెషీన్ ఎప్పుడూ మంచి పనితనంతో పనిచేస్తుంది. జీవితకాలమంతా మీకు సేవనిస్తుంది.

మెరిట్*

సింగర్ వారి ఆనాటి నుండి 14 లక్షల మంది ఇళ్ళలో ఘనమైన కుట్టు మెషీన్ యొక్క సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే ఉంది.



*సింగర్ కంపెనీ ట్రేడ్‌మార్కు

CHAITRA-SM-422 TL